నవతెలంగాణ
1
హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
శనివారం 01 ఏప్రిల్ 2023





పురుగుల మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని సూరంపేట గ్రామానికి చెందిన వృద్ధుడు అల్లెపు సాంబరెడ్డి (58) అన్నవాహిక సమస్యతో బాధపడుతూ మనస్తాపం చెంది పురుగుల మందు తాగగా చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన శుక్రవారం చేసుకుంది. ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు తెలిపిన కథనం ప్రకారం... సాంబరెడ్డి అన్నవాహిక సమస్యతో కేవలం ద్రవపదార్థాలు మాత్రమే తీసుకుంటూ జీవితంపై విరక్తి చెంది గురువారం ఇంట్లో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడి కుమారుడు నాగేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీరభద్రరావు తెలిపారు.

కులవివక్ష పై అవగాహన సదస్సు

నవతెలంగాణ - నడికూడ




పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ జి మహేందర్ ఆదేశాల మేరకు చౌటుపర్తి గ్రామంలో శుక్రవారం కుల వివక్ష పై మండల గిర్దవార్ యల్ హేమనాయక్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సీ ఎస్టీల కు స్వేచ్ఛ సమానత్వం, సోదర భావం, అంటరాని తనం ఉందా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి వివక్షలు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది అంబి వనిత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ డీసీసీ అధ్యక్ష పదవి రేసులో పోటాపోటీ..

- అధిష్టానం కసరత్తు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ డిసిసి అధ్యక్ష పదవి రేసులో వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గ నేతలు పోటీ పడుతున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి 'కొండా' దంపతుల అనుచరుడు నల్గొండ రమేష్ వుండగా, వర్ధన్నపేట నియోజకవర్గం నుండి కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్న నమిండ్ల శ్రీనివాస్‌తోపాటు పిసిసి సభ్యురాలు ఎర్రబెల్లి స్వర్ణ కూడా రంగంలో వున్నారు. త్వరలోనే వరంగల్ డిసిసి అధ్యక్ష పదవిని భర్తీ చేసే అవకాశమున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో ఈ పదవి కోసం 'కొండా' దంపతులు, నర్సంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొంతి మాధవరెడ్డి వర్గాల మధ్య పోటీ వుండగా, తాజాగా వర్ధన్నపేట నియోజకవర్గ నేతలు రంగంలోకి దిగడం ఆసక్తికరంగా మారింది. 'కొండా', 'దొంతి'ల మధ్య ఉన్న రాజకీయ వైరం తెలిసిందే. ఈ క్రమంలో ఈ రెండు వర్గాలను పక్కనపెట్టి, వర్ధన్నపేట నియోజకవర్గ నేతలకు ఈ పదవినిస్తే బాగుంటుందన్న కసరత్తు జరుగుతుంది. ఈ క్రమంలోనే 'నమిండ్ల', ఎర్రబెల్లి స్వర్ణల పేర్లు తెరపైకి వచ్చాయి. ఏదేమైనా త్వరలోనే



వరంగల్ డిసిసి అధ్యక్ష పదవిని భర్తీ చేసే అవకాశముంది. ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడానికి ఈ మేరకు టిపిసిసి కసరత్తు చేస్తుంది.

వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్ష పదవికి కొత్త పేర్లు తెరపైకి వచ్చాయి. గతంలో మాజీ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావుల ముఖ్య అనుచరుడు నల్గొండ రమేష్ కోసం ఈ దంపతులు తీవ్రంగా పట్టుపట్టారు. ఇదే క్రమంలో నర్సంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొంతి మాధవరెడ్డి సైతం తన వర్గానికి ఈ పదవి దక్కడానికి తీవ్రంగా ప్రయత్నించారు. పరకాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇనుగాల వెంకట్రాంరెడ్డి కోసం 'దొంతి' ప్రయత్నాలు చేసినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. 'కొండా', 'దొంతి'ల మధ్య రాజకీయ వైరమున్న నేపథ్యంలో వీరిద్దరిని పక్కనపెట్టి మధ్యేమార్గంగా వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన ఇద్దరు నేతల పేర్లు తెరపైకి తీసుకువచ్చినట్లు ప్రచారం జరుగుతుంది. వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న నమిండ్ల శ్రీనివాస్, పిసిసి సభ్యురాలు ఎర్రబెల్లి స్వర్ణల పేర్లు తెరపైకి రావడం గమనార్హం. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన 'నమిండ్ల' ఆ సామాజిక వర్గం కోటాలో దక్కించుకునే అవకాశాలున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఇదే నియోజకవర్గానికి చెందిన మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ మహిళా కోటాలో అవకాశాన్ని చేజిక్కించుకునే అవకాశముంది. వరంగల్ డిసిసి అధ్యక్ష పదవి భర్తీ విషయంలో కాంగ్రెస్ గ్రూపు తగాదాలు, ఆధిపత్య పోరు నేపథ్యంలోనే నేటికీ భర్తీ చేయలేకపోయారు.

మధ్యే మార్గం..

ఎన్నికలు సమీపిస్తుండడం, మరోవైపు అన్ని రాజకీయ పార్టీలు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసి ప్రజాక్షేత్రంలో దింపిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇంకా జాప్యం చేస్తే నష్టం వాటిల్లే అవకాశాలు అధికంగా వున్నాయని భావించిన పార్టీ పెద్దలు ఈ మేరకు పార్టీ అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారు. బిఆర్‌ఎస్, బిజెపి జిల్లా పార్టీలకు ఇప్పటికే వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన నేతలే అధ్యక్షులుగా వుండడం గమనార్హం. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి సైతం ఈ నియోజకవర్గం నేతలకే డిసిసి అధ్యక్ష పదవి వరిస్తే మూడు పార్టీలకు వర్ధన్నపేట నియోజకవర్గం వేదికగా మారే అవకాశం లేకపోలేదు. బీఆర్‌ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, బిజెపి జిల్లా అధ్యక్షులుగా ఇదే నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ వ్యవహరిస్తుండడం తెలిసిందే. తాజాగా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్ష పదవి కూడా ఈ నియోజకవర్గానికే దక్కితే ఇక రాబోయే ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గంలో త్రిముఖ పోటీ హెూరాహెూరీగా వుండే అవకాశముంది. బిఆర్‌ఎస్, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్ష పదవులు ఇప్పటికే వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన దళిత సామాజిక వర్గానికి చెందిన నేతలకే దక్కాయి. కాంగ్రెస్ పార్టీ సైతం 'నమిండ్ల'కే పదవిని ఖరారు చేస్తే, ఒకే నియోజకవర్గం, ఒకే సామాజిక వర్గానికి చెందిన నేతలు మూడు ప్రధాన పార్టీలకు నాయకత్వం వహించే అవకాశం దక్కుతుంది. అంతేకాదు, వచ్చే ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గంలో జరిగే ఎమ్మెల్యే ఎన్నికలు ఈ మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారనున్నాయి.



ఏప్రిల్ 5న మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీ

నవతెలంగాణ-కాజీపేట

కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ ర్యాలీని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ కోరారు. శుక్రవారం మడికొండ రాంపూర్ ప్రాంతాలలోని హమాలీల జనరల్ బాడీ సమావేశాల్లో చలో ఢిల్లీకి సంబంధించిన కరపత్ర ప్రచారం చేశారు. అనంతరం జనరల్ బాడీ సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. తొమ్మిది సంవత్సరాల క్రితం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, కార్మిక సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చిన బిజెపి ఉద్యోగాలు ఇవ్వకుండా కార్మికులు, ప్రజల మీద భారాలు వేస్తూ దేశ సంపదను ఆదాని అంబానీలకు అప్పగించిందన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి వారి హక్కులను హరించిందన్నారు. తక్షణమే కార్మిక వ్యతిరేక నాలుగు కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర అందించాలని, ఉపాధి హామీ పనులను 200 దినాలకు పెంచుతూ రోజుకు 600 రూపాయల వేతనం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటికరణ ఆపాలని ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి 14 రకాల సరుకులను ఉచితంగా ప్రజలకు అందించాలన్నారు. కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇస్తూ పెన్షన్ రూ.10000 ఇవ్వాలని కోరారు. ఐదు లక్షల మందితో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కే శ్రీనివాస్, సతీష్, సంగాల మొగిలి, రాజు, రాజేందర్, ఎస్ శ్రీనివాస్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ-సుబేదారి

ఏప్రిల్ 3 నుండి 13 వరకు నిర్వహించు పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు, విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనకు గురికాకుండా పరీక్షలు వ్రాయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో పదవ తరగతి పరీక్షలకు చేసిన ఏర్పాట్లను వివరించారు. విద్యార్థులు ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అవసరమైన డ్యూయల్ డెస్క్ లను అందుబాటులో ఉంచామని కలెక్టర్ తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఏఎన్ఎం ఆధ్వర్యంలో వైద్య బందం అవసరమైన మందులతో



సిద్ధంగా ఉంటారని తెలిపారు.ప్రశ్న పత్రాల తరలింపులో అవసరమైన మేర పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని కలెక్టర్ అన్నారు. పదవ తరగతికి గతంలో 11 పరీక్షలు ఉన్నాయని, ప్రస్తుతం వాటిని 6 పరీక్షలకు కుదించారని, దీని పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించామని అన్నారు. విద్యార్థులకు హాల్ టికెట్లు ఆన్ లైన్ లో అందుబాటులో ఉన్నాయని, అవసరమైన వారు bse.telangana.gov.inవెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని,ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు,సైన్స్ పరీక్ష మినహాయించి ప్రతి పరీక్ష ఉదయం 9-30 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు జరుగుతాయని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు, సైన్స్ పరీక్ష ఉదయం 9-30 గంటల నుండి మధ్యాహ్నం 12-50 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. పరీక్ష హాలుకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, గాడ్జెట్స్ తీసుకువెళ్లడానికి అనుమతి లేదని, పరీక్షా కేంద్రానికి సకాలంలో చేరుకోవాలని తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే కంట్రోల్ రూమ్ 0870-2930301 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ హై, అసిస్టెంట్ కమిషనర్ చలపతి రావు, రూట్ ఆఫీసర్లు, విద్యా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అట్టహాసంగా జంగా హాత్ సే హాత్ జోడో యాత్ర

- సస్పెండ్ చేసిన తగ్గేదేలే అంటున్న జంగా

నవతెలంగాణ - హన్మకొండ

హనుమకొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి జనగామ జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతూనే ఉంది. హనుమకొండ నియో జకవర్గంలో వేలు పెడితే సహించేది లేదు అని ఏకంగా గురువారం జంగాను పార్టీ నుండి సస్పెండ్ చేసిన నేను హనుమ కొండ లోనే పోటీ చేస్తా తగ్గేదేలే సస్పెండ్ చేయడానికి నువ్వెవరు నేనే నిన్ను సస్పెండ్ చేస్తా అంటూ ఏకంగా శుక్రవారం హనుమకొండ నడిబొడ్డున జంగా తన పర్యటనను అట్టహాసంగా ప్రారంభిం చారు. వీరిద్దరి మధ్య కార్యకర్తలు అయోమయంలో పడుతున్నారు. హాత్ సే హా త్ జూడో యాత్ర కూడా ఓవైపు నాయిని రాజేందర్ రెడ్డి చేస్తుంటే శుక్రవారం జంగా రాఘవరెడ్డి హనుమకొండ నియోజకవర్గంలో అట్టహాసంగా పర్యటిం చారు. శుక్రవారం హన్మకొండ 7వ డివిజన్ బ్రాహ్మణవాడలో,కంటెస్ట్ కార్పొరేటర్ చందుపట్ల ధన్‌రాజ్, మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రేపల్లె. శ్రీరంగానాథ్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో జంగా రాఘవరెడ్డికి స్థానిక నాయకులు, మహిళలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,కాంగ్రెస్ అభిమానులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు హన్మకొండ బస్టాండ్‌కు పాదయాత్ర చేరుకోగానే స్థానిక నాయకుడు పొలుమారి విజయ్, ఎస్సీ సెల్ హన్మకొండ టౌన్ మాజీ అధ్యక్షులు ఆధ్వర్యంలో గజ మాల వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి ప్రతి ఇంటికి వెళుతు రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఆదరించి అధికారంలోకి తీసుకరావాలని కోరారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని ఓడించాలిని కోరారు. కాంగ్రెస్ పార్టీ పేద, బడుగు బలహీన వర్గ ప్రజలకు చేసే సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలపై వివరించారు. వచ్చే ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ నియోజకవర్గానికి ఏమీ చేయలేదని ఎద్దేవా చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా లబ్దిదారులకు పంచకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో చివరకు టిఎస్పిఎస్సి పేపర్ లీకేజీలతో తెలంగాణ పరువు తీశారని అన్నారు. వేలాది మంది విద్యార్థి నిరుద్యోగ జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయిని కుమార్, కోటి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేపల్లె రంగనాథ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడిపాక గణేష్,యూత్ కాంగ్రెస్ నాయకుడు బన్నీ స్వరూప,8 వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ కట్ల.భరధ్వాజ్, 58 వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ మండల సమ్మయ్య,47 వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్,పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సీపీఆర్ ద్వారా గుండెపోటు బాధితులను కాపాడొచ్చు

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ఆకస్మికంగా గుండెపోటుతో చనిపోతున్న వారిని సీపీఆర్ ద్వారా రక్షించవచ్చని, ఆ దిశగా ప్రతి ఒక్కరు సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం ఇల్లందు క్లబ్ సమావేశ మందిరంలో సిపిఆర్ ట్రైనింగ్ కార్డియో పల్మనరీ రిసోసియేషన్ శిక్షణ ప్రజా ప్రతినిధులకు, వైద్య సిబ్బందికి, అధికారులకు ఉద్యోగులకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోవిడ్ అనంతరం చాలామంది గుండె నొప్పి కారణంగా మృతిచెందుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అందరికీ సిపిఆర్ ప్రక్రియ పై అవగాహన కల్పిస్తోందన్నారు. ఒక వ్యక్తికి ఆకస్మాత్తుగా కార్డియాక్ అరెస్టు అయినప్పుడు వారికి సీపీఆర్,ఎఈడి చేసినట్లయితే వారిని ప్రమాదం నుండి కాపాడగలుగుతామని అన్నారు. ఎవరైనా ఆకస్మికంగా గుండెపోటుతో కుప్పకూలిపోతే 108కు సమాచారమిస్తూ, వాహనం వచ్చే వరకు సీపీఆర్ చేయాలన్నారు. ప్రత్యేక శిక్షణ పొందిన ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అన్వేషిని, డాక్టర్ ప్రమోద్ శిక్షణ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ శ్రీరామ్, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణిసిద్దు, చిట్యాల , రేగొండ జెడ్పిటిసిలు సాగర్, విజయ, మల్హార్రావు , ఎంపీపీ మల్లార్ రావు, జిల్లా అధికారులు, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఎంపీడీఓ, తదితరులు పాల్గొన్నారు.

అన్ని ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ-సుబేదారి

బాబుజి జగ్జీవన్ రాం , బాబా సాహెబ్ అంబేద్కర్ మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రాం జయంతి, బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ముందస్తు ఏర్పాట్ల పై డిఆర్వో వాసుచంద్ర, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి నిర్మల, మరియు ఎస్ ఎస్టీ కులాల కమిటీ అధ్యక్షులు, సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రాం జయంతి 14వ తేదీన బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. గ్రామ స్థాయి, మండల,జిల్లా స్థాయి వరకు మహనీయుల చరిత్రలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహనీయులు జయంతి వేడుకలను విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎండ దృష్ట్యా తాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ట్రాఫిక్ అంతరాయం కల్గకుండా పోలీస్ శాఖ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో వాసుచంద్ర, షెడ్యూల్డ్ కులాల అభివద్ధి శాఖ అధికారి నిర్మల, దళిత నేతలు రవి, ప్రవీన్ కుమర్, చుంచు రాజేందర్, శ్రీనివాస్ తదితర కమిటీ నాయకులు పాల్గొన్నారు.

దేశ సంపదను అదానీకి కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వం



- మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు

దేశ సంపదను అదానీకి మోడీ ప్రభుత్వం కట్టబెడుతున్నదని, రాహుల్‌గాంధీపై బిజెపి ప్రభుత్వ అనర్హత వేటు అప్రజాస్వామికం అని మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ త్యాగాల కుటుంబం గాంధీ కుటుంబం అన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ లో మోడీ ని అదానీ ఆస్తులు ప్రస్తావన వస్తె బండారం బట్టబయలు అవుతుందని దురుద్దేశంతో రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడం సిగ్గు చేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలపై ఈడీనీ ఒసిగొల్పుతోందన్నారు. 2014 కంటే ముందు అదానీ ప్రపంచ కుబేరుల జాబితాలో 609 స్థానంలో ఉంటే ఇప్పుడు రెండు, మూడు స్థానాలకు ఎగబాకి దేశాన్ని లూటీ చేసిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రవేట్ పరం చేస్తున్నారనీ అన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెంచారని, దేశాన్ని అప్పుల కుప్పగా మార్చిన మోడికి దేశ ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టిపిసిసి సభ్యులు మల్లాడి రాం రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి, ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, చెన్నొజు సూర్య నారాయణ, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి, బండి శ్రీనివాస్,సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షకీల్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడు విరేష్, ములుగు పట్టణ అధ్యక్షులు వంగ రవి యాదవ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నునేటి శ్యామ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారం లోకి రాగానే రూ.500 కే గ్యాస్ సిలిండర్

నవతెలంగాణ -తాడ్వాయి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామని, ధరణి పోర్టల్ రద్దు చేస్తామని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శుక్రవారం మండలంలోని రంగాపూర్, కొత్తపల్లి, బీరెల్లి, పంబపూర్, కామారం, నర్సాపూర్ కాటాపూర్, భూపతిపూర్ రాహుల్‌గాంధీ భారత్ జూడో యాత్ర స్ఫూర్తిగా, రేవంత్ రెడ్డి హాత్ సే హాత్ యాత్రకు మద్దతుగా గ్రామ గ్రామాన, గడపగడపకు కాంగ్రెస్ భాగంగా ఇంటింటికి సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ గడిచిన 9యేండ్ల బీజేపీ, బీఆర్ఎస్ పాలన లో పేద ప్రజలకు ఒరిగింది ఏమి లేదని అన్నారు. అంబానీ ఆదాని ల ప్రభుత్వం మోడీ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికివదిలేసిన బీఆర్ఎస తెలంగాణను దోచుకోవడమే పనిగా పెట్టుకుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఎస్సీలకు న్యాయం జరిగిందని, సబ్‌ప్లాన్ తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు తొమ్మిది రకాల సరుకులను ఇచ్చిందని, కానీ నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నింటిలో కోతలు పెడుతోందన్నారు. అలాగే కాంగ్రెస్ హయాలంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బోల్లు విజయ దేవేందర్, పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ముదర కోళ్ల తిరుపతి, మహిళా సంఘం అధ్యక్షురాలు కొర్నిబెల్లి నాగమణి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోడి సతీష్, పిరిల వెంకన్న, సహకార సంఘం డైరెక్టర్ ఆషాడపు మల్లయ్య, మాజీ సర్పంచ్ నర్సయ్య, మాజీ సర్పంచ్ రాంబాబు, బీసీ సెల్ నాయకులు సత్యం పాల్గొన్నారు.



వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా ఆనంద్ మోహన్, యాకస్వామి

నవతెలంగాణ- హన్మకొండ

శుక్రవారం హెూరాహెూరీగా సాగిన వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా ఇ ఆనందమోహన్, పి యాక స్వామి ఎందుకయ్యారు. వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ లో 780 ఓట్ల గాను 480 ఓట్లు పోలయ్యాయి. ఇందులో అధ్యక్షులుగా ఈ ఆనందం మోహన్‌కు 189 ఓట్లు ప్రధాన కార్యదర్శిగా పి యాకస్వామి 152 ఓట్లు సాధించారు. ఉపాధ్యక్షులుగా ఆర్ ఆనందరావు 277 ఓట్లు, జాయింట్ సెక్రెటరీగా ఎస్ శ్రీనివాస్కు 256 ఓట్లు కోశాధికారిగా ఆర్ అమృతరావు 249 ఓట్లు ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా వేణుగోపాలరావు 306 ఓట్లతో విజయం సాధించారు.





ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మెరుగైన ఫలితాలు

- జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్

నవతెలంగాణ-గణపురం

రైతులందరూ వ్యవసాయ రంగం పంటసాగులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తే మెరుగైన ఫలితాలను రాబట్టవచ్చునని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ధర్మరావుపేట రెవెన్యూ గ్రామ పరిధిలో హైదరాబాదులోని రాజేంద్రనగర్ భారతీయ వరి పరిశోధన స్థానం ఆధ్వర్యంలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్, భూపాలపల్లి జిల్లా వ్యవసాయ శాఖ సమన్వయంతో రైతులకు డ్రోన్ ద్వారా పురుగు మందులు, తెగుళ్ళ మందు,ఎరువుల పిచికారిపై పంట పొలాల్లో క్షేత్రస్థాయిలో ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన సస్య రక్షణ చర్యలు చేపట్టడం ద్వారా మంచి దిగుబడి పొందే అవకాశం ఉందని తెలిపారు. పాత పద్ధతుల ద్వారా మందులు పిచికారి చేయాలంటే ఎకరానికి రెండు గంటల సమయం పడుతుందని, సాంకేతిక పరిజ్ఞానంతో ఎకరం పొలానికి ఐదు నుంచి 6 నిమిషాలలో పిచికారి పూర్తి చేయవచ్చునని అన్నారు. డ్రోన్లు వచ్చాక కూలీల ఇబ్బందులు తప్పాయని అన్నారు. డ్రోన్ టెక్నాలజీ సహాయంతో సమతుల్యంగా లేని నేలమీద కొండ ప్రాంతంలో పంటలపై ముఖ్యంగా వరి పొలంలో పిచికారి చేయడ సులభమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేశబోయిన ఐలయ్య ఏఈఓ ప్రణయ్ ,సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ గొల్లపల్లి రత్నాకర్, రీసెర్చ్ స్కాలర్స్ ఎంటమాలజీ మణిరత్నం, చంద్రశేఖర రాజు, రైతులు కట్కూరి తిరుపతిరెడ్డి, గోరంట్ల ప్రశాంత్, ఎన్నింద్ల శంకర్, ప్రవీణ్ గౌడ్ ,సమ్మయ్య ,శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు .

దళితబంధు వర్తింపజేయాలి : తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళిత బంధు పథకాన్ని దళిత జర్నలిస్టులకు ప్రత్యేకంగా వర్తింప చెయ్యాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయం హాలులో అసోసియేషన్ జిల్లా కమిటీ సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంతెన సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో నియోజకవర్గంలో సుమారు 50 నుండి 100 మంది వరకు దళిత జర్నలిస్టులు పనిచేస్తున్నారని అన్నారు. ఆర్థికస్తోమత లేక వారు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పత్రిక యజమాన్యాల ఒత్తిడి భరించలేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో పత్రిక యజమానులు ఇతర అగ్రవర్ణ విలేకరుల వల్ల దళిత గిరిజన జర్నలిస్టులు వివక్షతకు గురవుతున్నారని తెలిపారు. ఏళ్ల తరబడి గుర్తింపు కలిగిన జర్నలిస్టు యూనియన్లు వారి సమస్యలను పట్టించుకోవట్లేదన్నారు. రాష్ట్రంలో దళిత గిరిజన జర్నలిస్టులకు ఇల్లు గాని ఇంటి స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను గాని ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళిత గిరిజన జర్నలిస్టుల పిల్లలకు విద్యా సంస్థల్లో 50శాతం రాయితీ, దళిత గిరిజన జర్నలిస్టుల కుటుంబాలకు ప్రైవేటు ఆసుపత్రిలో 100శాతం రాయితీ కల్పించాలన్నారు. జిల్లా కమిటీ లో తమ అసోసియేషన్‌కు అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో దళిత గిరిజన జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వారి హక్కులు సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఏప్రిల్ నుండి దశలవారీగా ఆందోళనలు చేపట్టనున్నట్లుగా తెలిపారు.



రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంతెన సమ్మయ్య అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్ , వర్కింగ్ ప్రెసిడెంట్ బందుల రాజశేఖర్ హాజరై మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులు సమాజంలో నేటికీ వివక్షకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దళిత గిరిజన జర్నలిస్టులను ఏకం చేసి హక్కుల సాధన కోసం ఉద్యమం ప్రారంభిం చామన్నారు. ఇందులో భాగంగా నూతన జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కమిటీ నూతన అధ్యక్షులుగా బండ మోహన్, ప్రధాన కార్యదర్శిగా అంబాల సంపత్, కోశాధికారిగా కదపక రవి, ఉపా ధ్యక్షులుగా అజ్మీర డాకు నాయక్, కటుకూరి మొగిలి, కటుకూరి రమేష్, రైతు కిషోర్, సహాయ కార్యదర్శు లుగా గుర్రపు చందు, దాసరపు ప్రశాంత్ , అంబాల రవీందర్, అధికార ప్రతినిధిగా రడపాక రమేష్, గౌరవ అధ్యక్షులుగా దోమ్మటి రవీందర్, ముఖ్య సలహాదారులుగా ఎర్రం సతీష్ కుమార్, చెరుకు సుధాకర్, తిక్క ప్రవీణ్ లతోపాటు సభ్యులుగా శంకర్ ,సత్యనారాయణ సుమన్, రాజబాబు, తదితరులను ఎన్నుకున్నారు.

అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీని రాష్ట్ర నాయకత్వం ఏకగ్రీవంగా ఎన్నుకుంది.



తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయం

- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్రంలో 2024 ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్‌లో పార్టీ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణవ్యాప్తంగా ఐదు జిల్లాలలో నూతన కార్యాలయాలను నిర్మించుకొని పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా చేతుల మీదుగా వర్చువల్‌గా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. అందుకు అనుగుణంగా బిజెపి జాతీయ నాయకత్వం రాష్ట్రంలో ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వ ఏర్పాటు లక్ష్యంగా ముందుకు వెళుతుందని తెలిపారు. అవినీతిమయమైన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దింపడానికి బీజేపీ కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో కల్వకుంట్ల కుటుంబ మాత్రమే బాగుపడిందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కేసీఆర్ కుటుంబం దోచుకుంటున్నదని ఆరోపించారు. టీఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజీలో ప్రభుత్వ పెద్దల హస్తం ఉన్నదని ఆరోపించారు. బాధితుల తరఫున నిరసన వ్యక్తం చేస్తే యువమోర్చా నాయకులపై అక్రమ కేసులు బనాయించారని అన్నారు. 2024 ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా బిజెపిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి, మంథని ఇన్చార్జి సునీల్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు వెన్నంపల్లి పాపయ్య, రేగొండ సర్పంచ్ నిశీధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎరుకల గణపతి, బిజెపి సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, దొంగల రాజేందర్ , సామల మధుసూదన్ రెడ్డి, పూశాల రాజు తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం


నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

2 జయశంకర్-భూపాలపల్లి, ములుగు, హనుమకొండ

శనివారం 01 ఏప్రిల్ 2023







ప్రపంచదేశాలలో భారత్‌ను అగ్రగామిగా నిలపడమే లక్ష్యం

- వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రపంచదేశాలలో భారత్‌ను అగ్రగామిగా నిలపడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ 55వ డివిజన్ పరిధి భీమారంలో రూ.50 లక్షలతో నిర్మించ తలపెట్టిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఫాస్టర్ ఉడుముల బాలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వలుస శివకు మంజూరైన రూ.1.50 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన గోపరబోయిన పృథ్వీరాజ్, బేతెల్లి అంకూస్, అటికం పోసి కొమురయ్యల కుటుంబాలను పరామర్శించారు. స్థానిక కార్పొరేటర్ జక్కుల రజితవెంకటేశ్వర్లుయాదవ్, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు సంగాల విక్టరీ బాబు, ఎర్రగట్టు గుట్ట చైర్మన్ చింతల లక్ష్మణ్, 55వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అటికం రవీందర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి నాయకపు శ్రీనివాస్, డివిజన్ యూత్ అధ్యక్షులు గుంజ సాయి కుమార్, ఉపాధ్యక్షులు సంగాల చిన్న గ్రామ శాఖ అధ్యక్షులు రాయికంటి సురేష్, జిల్లా యూత్ నాయకులు రమేష్ పాల్గొన్నారు.

పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్ భీమారంలో రూ.50లక్షల తో నిర్మించనున్న ఎస్సి కమ్యూనిటీ హాల్ (మినీ ఫంక్షన్ హల్) పనులకు బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ బిషప్ ఉడుముల బాలతో కలిసి శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు, డివిజన్ ప్రెసిడెంట్ అటికం రవీందర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా

నవతెలంగాణ - ఐనవోలు

కక్కిరాలపల్లి, ఒంటిమామిడిపల్లి గ్రామాలకు చెందిన కాతా నాగయ్య, పెండ్లి జెన్నయ్య, అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా కాతా నాగయ్య,పెండ్లి జెన్నయ్యకు రూ. 1లక్ష 50వేలు, రూ.లక్ష విలువైన ఎల్ ఓసి లను హన్మకొండ ప్రశాంత్ నగర్ ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ శుక్రవారం బాధితులకి అందజేశారు. పార్టీ మండల అధ్యక్షులు పోలేపల్లి శంకర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్, ఎంపీటీసీలు దామెర అనూష అనిల్, కద్దూరి రాజు,తాటికాయల రమేష్,సర్పంచ్ కంజర్ల రమేష్, నాయకులు పాల్గొన్నారు.



ములుగు జిల్లా బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వేణుగోపాల చారి, మహేందర్

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా బార్ అసోసియేషన్ నూతన కమిటీ నీ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ హల్ లో జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం ఏకగ్రీవముగా ఎన్నుకోన్నారు. ములుగు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా చక్రవర్తుల వేణుగోపాలచారి ,ప్రధాన కార్యదర్శి గా మేకల మహేందర్ %శ్రీ%, కోశాధికారిగా బానోతు స్వామిదాస్ లను ఏకగ్రీవముగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా బార్ అసోసియేషన్ ఎలక్షన్ అధికారిగా ఎం.వెంకటేశ్వరరావు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వై నర్సిరెడ్డి, ఎం.వినయ్ కుమార్, బాలుగు చంద్రయ్య రంగోజు బిక్షపతి, బి శ్యామ్ ప్రసాద్, కే సునీల్ కుమార్, కొండి రవీందర్,మేకల మానస, ఎం సాయిబాబు ఎస్. చిరంజీవి, అర్. శ్రీనివాస్, రాజేందర్, రాంసింగ్ లు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల తాసిల్దార్ సుమన్, డిప్యూటీ తాసిల్దార్ శివతేజ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల నూతన తాసిల్దార్ గా పి. సుమన్, డిప్యూటీ తహసిల్దారుగా శివతేజలు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. చిట్యాలలో పనిచేసిన తాసిల్దార్ సమ్మయ్య, డిప్యూటీ తాసిల్దార్ వేణుగోపాల్ మొగులపల్లి మండలానికి బదిలీ అయ్యారు. మొగుళ్ళపల్లిలో విధులు నిర్వహించిన తాసిల్దార్ సుమన్, డిప్యూటీ తాసిల్దార్ శివతేజలు చిట్యాల మండలానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు చిట్యాల నూతన తాసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్ ను బాధ్యత తీసుకున్నారు ఆర్ఐ రాజు, రెవెన్యూ సిబ్బంది సన్మానించారు.

ఆలయ హుండీ లెక్కింపు

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని మల్లీకుదుర్ల గ్రామ శివారులో ఉన్న గట్టు మల్లికార్జునస్వామి హుండీలను ఆలయ ఈఓ అద్దంకి నాగేశ్వరరావు, దేవాదాయ ధర్మాదాయ వరంగల్ డివిజన్ పరిశీలకులు జి. సంజీవరెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ పేరబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం లెక్కించారు. ఈసందర్భంగా ఆలయ ఈఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ... గత 10 రోజులకు సంబంధించిన 4 హుండీలను తెరిచి లెక్కించగా రూ.1,15,507 వచ్చిందని తెలిపారు. సంవత్సర ఆదాయం మొత్తం కలిపి రూ.24,49,807 ఆదాయం వచ్చిందని ఆలయ ఈఓ అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు కార్యక్రమంలో సర్పంచ్ గోదల రాజిరెడ్డి డైరెక్టర్ కుమారస్వామి, శ్రీలత రవీందర్, చేరాలు, ఆలయ అర్చకులు వినయ్ శర్మ మహేష్‌శర్మ, శ్రీలక్ష్మీవెంకటేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

తిమ్మాపురంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని బ్రాహ్మణపల్లి ఆరోగ్య కేంద్రం పరిధి తిమ్మాపురం గిరిజన గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు వైద్యుడు కారం నిఖిల్ కుమార్ తెలిపారు. గ్రామంలోని సుమారు 52 మందికి బీపీ, షుగర్, జ్వరం పీడితులతో పాటు, జలుబు, దగ్గు, టీబీ(క్షయ), లెప్రసీ, గర్భిణి స్త్రీలు, బాలింతలకు వైద్య పరీక్షలు చేసి ఉచిత మందులు అందజేసినట్లు తెలిపారు. అనంతరం నిఖిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామస్తులు పోషకాహారాలు తీసుకోవాలని, కాచి వడపోసిన నీళ్ల మాత్రమే తాగాలని సూచించారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి రాంబాబు, హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, ఏఎన్ఎం సీతారావమ్మ, ఆశ లు రాణి, సులోచన పాల్గొన్నారు.

పోలీసుల స్వచ్ఛ భారత్

నవతెలంగాణ -తాడ్వాయి

ఇంతకు మునుపు ఏ ఆఫీసర్ చేయని విధంగా ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎస్ఐ చవళ్ళ వెంకటేశ్వరరావు , సివిల్స్ సిఆర్పిఎఫ్ పోలీసులతో కలిసి శుక్రవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. స్టేషన్ ఆవరణలో పిచ్చి, కలుపు మొక్కలను తొలగించారు. ప్రతి ఒక్కరు పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదాని, అంబానీలకే దేశ సంపద దోచిపెడుతున్న పీఎం మోడీ

- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ - శాయంపేట



ప్రధానమంత్రి మోడీ ఆదాని, అంబానీలకే దేశ సంపదను దోచిపెడుతున్నాడని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి విమర్శించారు. మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో పార్టీ ఆత్మీయ సమ్మేళన సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించగా ముఖ్య అతిథులుగా జడ్పీ చైర్ పర్సన్ జ్యోతితో కలిసి, ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పాల్గొని మాట్లాడారు. పార్టీ శ్రేణులు అందరూ ఒకే తాటిపైకి వచ్చి పార్టీ పటిష్టతకు పాటుపడాలన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు విస్తతంగా ప్రచారం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా బీఆర్ఎస్‌కు 60 లక్షల మంది సభ్యత్వం ఉన్న గులాబీ సైన్యం అన్నారు. సీఎం కేసీఆర్ 24 గంటల కరెంటు, ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు, 300 గురుకుల పాఠశాల ఏర్పాటు, రైతులకు రైతుబంధు, రైతు బీమా, ఉచిత కరెంటు, రుణమాఫీ అందివ్వడమే కాక కేసీఆర్ కిట్లు, అమ్మ ఒడి, పల్లె దావకాలను ఏర్పాటు చేశారని అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని విజయతీరాలకు చేర్చాలని అన్నారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం దక్కుతుందన్నారు. ఈ సమీక్షలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డి, పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీని ఎదుర్కోలేకే ప్రధాని మోదీ కుట్ర : గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



లోక్‌సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అనర్హత.. సభలో అదానీపై చర్చను నివారించేందుకేనని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోదీ చక్రవర్తిలా వ్యవహరిస్తున్నారని, దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని విమర్శించారు. ఇలాంటి వైఖరి దుర్మార్గమని అన్నారు. కోర్టు అప్పీలుకు 30 రోజుల సమయం కూడా ఇచ్చినప్పటికీ, అనర్హత వేటు వేయడం ఏంటని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్రలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపారని, వాటిని ప్రధాని మోదీ జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ఏప్రిల్ 16, 2019న బిజెపి ఎమ్మెల్యే పూర్ణేష్ రాహుల్ గాంధీపై కేసు పెట్టారని, అప్పుడు పూర్ణేష్ కేసును పరిశీలించిన అప్పటి సూరత్ కోర్ట్ అతనిపై మొట్టికాయలు వేయడంతో పూర్ణేశ్ సూరత్ చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ కొనసాగనివ్వకుండా గుజరాత్ హైకోర్ట్ నుండి స్టే తెచ్చుకున్నారు. ఫిబ్రవరి 7, 2023న రాహుల్ గాంధీ లోక్‌సభలో అదానీ, మోదీ మధ్య సంబంధాన్ని తీవ్రస్వరంతో ప్రశ్నించారన్నారు. ఇందులో ముఖ్యంగా సూరత్ చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి బదిలీ అయి, కొత్త జడ్జీ నియమితులైన తరువాత రాహుల్ గాంధీపై ఫిర్యాదు చేసిన వ్యక్తే హైకోర్టుకు వెళ్ళి విచారణపై స్టే వెకెట్ చేయించుకున్నారని అన్నారు. రాహుల్ గాంధీ లోక్‌సభలో అదానీ, మోదీ మధ్య సంబంధాన్ని తీవ్ర స్వరంతో ప్రశ్నించిన తర్వాత పూర్ణేశ్ మోదీ తిరిగి రంగప్రవేశం చేశారు. ఆగమేఘాల మీద గుజరాత్ హైకోర్టులోని తన స్టే అభ్యర్థనను ఫిబ్రవరి 16న ఉపసంహరించుకున్నారని అన్నారు. హైకోర్టులో స్టే ఉపసంహరించుకున్న 11 రోజులలోనే అనగా, ఫిబ్రవరి 27న కోర్టులో విచారణలు తిరిగి ప్రారంభమయ్యాయని అన్నారు. 25 రోజులలో మార్చి 23న కోర్టు రాహుల్ గాంధీని దోషిగా నిర్ధారించి, రెండేళ్ళ జైలు శిక్ష విధించిందని పేర్కొన్నారు. దేశ చరిత్రలో ఇప్పటిదాకా పరువు నష్టం కేసులో ఇప్పటివరకు ఎవరికి శిక్ష పడలేదని గుర్తు చేశారు. దేశంలో మోదీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, దోపిడీని నివారించి ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో టౌన్ ప్రెసిడెంట్ ఇస్లావత్ దేవన్, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ఉడుత మహేందర్, ముఖ్య నాయకులు పిప్పాల రాజేందర్, తోట రంజిత్, హాఫిజ్, నగునూరి రజినీ కాంత్, కేతిరి సుభాష్, కిషోర్ రెడ్డి, గురిజాల రవి, తదితరులు పాల్గొన్నారు.

విభజన హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం : సీపీఐ

నవతెలంగాణ - శాయంపేట



ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాస రావు ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ హామీల అమలుకై మార్చి 25న ప్రారంభమైన సీపీఐ ప్రజా పోరు యాత్ర శుక్రవారం మండలంలోని మాందారిపేట గుట్టల వద్దకు రాగా మండల నాయకులు బత్తిని సదానందం, అనుకారి అశోక్, అరికిల్ల దేవయ్య, మారపల్లి క్రాంతి కుమార్, గుడిసె వాసులు స్వాగతం పలికారు. అక్కడి నుండి డప్పు చప్పులతో శాయంపేట అంబేద్కర్ కూడలి వరకు యాత్ర కొనసాగింది. అంబేద్కర్ విగ్రహానికి, అనుకారి దామోదర్ స్తూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ పునర్విభజన చట్టంలో బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, కాజీపేటలో రైల్వే పరిశ్రమ, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని పార్లమెంటులో ఆమోదించగా, 2014లో అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం ఆ చట్టాన్ని తుంగలో తొక్కిందన్నారు. పరిశ్రమల, విశ్వవిద్యాలయం ఏర్పాటుకు నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. తెలంగాణ ఎంపీలు కూడా వైఫల్యం చెందారని మండిపడ్డారు. ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వ స్థలాలు ఇవ్వాలని సిపిఐ భూపోరాటాలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చి 9 ఏళ్ల గడిచినప్పటికీ ఏ ఒక్కరికి ఇల్లు కేటాయించలేదని మండిపడ్డారు. జీవో 58 ప్రకారం 125 గజాల స్థలం ఉచితంగా పంపిణీ చేస్తానని ప్రకటించి విస్మరించారన్నారు. వామపక్షాల ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములను ఆక్రమించి నిరుపేదలకు పంపిణీ చేస్తామని తెలిపారు. భూములు దక్కేవరకు విశ్రమించేది లేదని, ఉద్యమం ఆగేది లేదని స్పష్టం చేశారు. పదవులు, స్వార్థం కోసం కొందరు పాదయాత్రలు చేస్తున్నారని, వామపక్షాలు మాత్రం జనాన్ని చైతన్యవంతం చేయడానికి ప్రజా పోరు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోడు భూముల రైతులకు పట్టాలు ఇవ్వాలని, నిరుపేదలకు ఇండ్ల పట్టాలి ఇవ్వాలని, గనుల ప్రైవేటీకరణ నిలిపివేసి సింగరేణి ఆధ్వర్యంలో మైనింగ్ నిర్వహించాలని, హైదరాబాద్ నుండి జనగామ వరకు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హనుమకొండ లో ఏప్రిల్ నెల 5న బహిరంగ సభతో పౌరుయాత్ర ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శులు విజయ సారథి రెడ్డి, కర్రే బిక్షపతి, తోట బిక్షపతి, కొరిమి రాజ్ కుమార్, నేదునూరి జ్యోతి, ఎన్ఎస్ స్టాలిన్, మంద సదాలక్ష్మి, జన సేవాదళ్ రాష్ట్ర కన్వీనర్ ముంజాల రమేష్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి : ఎంఎస్పి

నవతెలంగాణ - ములుగు



ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ ఎంఎస్పి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమం మహాజన సోషలిస్ట్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ జన్ను రవి మాదిగ,ఎంఎస్పీ పార్టీ ములుగు టౌన్ అధ్యక్షుడు మరాఠీ రవీందర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా జిల్లా ఇన్చార్జి ఇరుగు పైడి మాదిగ హాజరై మాట్లాడారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వస్తే 100 రోజులలో వర్గీకరణచేస్తామని మోడి చెప్పి నేడు ఎనిమిది సంవత్సరాలైనా పట్టించుకోవట్లేదన్నారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నెమలి నరసయ్య, వావిలాల స్వామి,ఎమ్మెస్పీ పార్టీ ములుగు జిల్లా నాయకులు మడిపల్లి శ్యాంబాబు, ఎంఎస్పి జిల్లా సీనియర్ నేత, ఎంఎస్పి ములుగు జిల్లా నాయకులు నద్దునూరి రమేష్, వావిలాల సాంబశివరావు, డప్పు కళాకారుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపులను విజయవంతం చేయండి

నవతెలంగాణ-సుబేదారి



జిల్లా క్రీడలు యువజన శాఖ ఆధ్వర్యంలో వచ్చే వేసవిలో నిర్వహించనున్న క్రీడా శిక్షణ కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ హాఫీజ్ ఖాన్,జిల్లా కలెక్టర్ కలెక్టర్ స్కిక్తా పట్నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండ సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వేసవి క్రీడా శిక్షణ కార్యక్రమం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాల్గవ తరగతి నుండి ఇంటర్ స్థాయి విద్యార్థులకు 15 క్రీడాంశాలలో నిష్ణాతులైన ఆధ్వర్యంలో హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వేసవిలో విద్యార్థులు అకాడమిక్ అంశాలకు దూరంగా ఉంటూ సామాజిక మాధ్యమాల్లో సమయాన్ని వృధా చేసుకుంటారని చెప్పారు. నెల రోజులు విద్యార్థులను క్రీడల పట్ల ఆకర్షితుల్ని చేసేందుకు సరైన సమయం అన్నారు. నగరంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకొని క్రీడాశిక్షణకు సంబంధించిన సమాచారాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. నగరంతోపాటు జిల్లాలోని అన్ని మండలాల్లో సైతం ఈ శిక్షణ కొనసాగుతుందన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ సుదీర్ఘ క్రీడా చరిత్ర కలిగిన హనుమకొండలో క్రీడా సంబంధిత బాధ్యులందరితో కలెక్టర్ సమావేశం నిర్వహించడం సంతోషదాయకమన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు విజయవంతం చేయడంలో అన్ని క్రీడా సంఘాలు ముందుంటాయన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరం- 2023 కోసం 9441086556, 9849276234, 9949271564, 9010002889, 7386469301, 9182854789, 9392015280, 8008469219లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడలు యువజన అధికారి జి.అశోక్ కుమార్, డిఇఓ అబ్దుల్ హై, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ బాధ్యులు బి.కైలాసం యాదవ్, కె.సారంగపాణి, పి రమేష్ రెడ్డి, ఎండీ కరీం, లిల్లి ఫ్లోరెన్స్, అన్ని శాఖల జిల్లా అధికారులు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాల బాధ్యులు, కోచ్‌లు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్ పట్ల విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్ పట్ల శుక్రవారం అవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఎస్సై రాజకుమార్ మాట్లాడుతుతూ.. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు ఫిర్యాదు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సతీష్, హెడ్ కానిస్టేబుల్ శ్రీను ఉపేందర్, కానిస్టేబుల్ కిషన్ పాల్గొన్నారు.

'ఇష్టంతో చదువితేనే విజయం'

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



విద్యార్థులు ఇష్టంతో చదివితేనే విజయం సిద్ధిస్తుందని ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర క్రీడా పాఠశాలలో పదో తరగతి విద్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 3 నుంచి పదో తరగతి పరీక్షలు జరగనున్నాయని, 10/10జీపీఏ సాధించాలన్నారు. అనంతరం చెడు వ్యసనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తునికి వెంకటేశ్వరాజు, వైస్ ప్రిన్సిపాల్ సునిత, డిప్యూటి వార్డెన్ సునిత, సర్దార్‌సింగ్, రమేష్, రాజు, సంపత్, మమత, శ్రీనివాస్, పాల్గొన్నారు.

'డిగ్రీ సెమిస్టర్' ఫలితాలు విడుదల

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో నిర్వహిస్తున్న బీఏ, బీకాం ,బీఎస్సీ, బిఏ ఆనర్స్, బిఎస్సి ఒకేషనల్ కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 9 నుండి 27 వరకు నిర్వహించబడ్డాయి .ఈ పరీక్షల ఫలితాలను శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయంలో ప్రిన్సిపల్ ఆచార్యబన్న ఐలయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పీ మల్లారెడ్డి, ప్రిన్సిపల్ ఐలయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పరీక్షలకు మొత్తం 1160 మంది దరఖాస్తు చేసుకోగా1099 మంది పరీక్ష రాయగా 453 మంది 41.21 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. కేయూ పరీక్షలు విభాగం అధికారి ఆచార్య మల్లారెడ్డి, కళాశాల పరీక్షల విభాగం అధికారి డాక్టర్ రాజు, ఆచార్య శ్రీనివాస్, డాక్టర్. స్వర్ణలత, కళాశాల సహాయక రిజిస్టర్ డాక్టర్ నరసింహారావు, పరీక్షలు విభాగం నిర్వాహకులు డాక్టర్ గిరి ప్రసాద్, పి ఆర్ ఓ డాక్టర్ ఆదిరెడ్డి వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఆనంద్ బాయ్ జోషి జయంతి

నవతెలంగాణ-మహదేవపూర్

ఆనంద్ బాయ్ జోషి జయంతిని పురస్కరించుకొని మహాదేవపూర్ మండల కేంద్రంలో సిఐటియూ జిల్లా కార్యదర్శి రమేష్ ఆదేశాల మేరకు శుక్రవారం ప్రభుత్వాసుపత్రిలో జోషి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వాసుపత్రి జిల్లా అధ్యక్షులు మానేడు శ్రీనివాస్ ప్రభుత్వఆసుపత్రి డాక్టర్ గంట చంద్రశేఖర్, ప్రభుత్వాసుపత్రి జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివాస్, కార్యదర్శ మక్బూల్, సిబ్బంది పాల్గొన్నారు

సానుకూల స్పందనకు ధన్యవాదాలు

- స్టేట్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్

నవతెలంగాణ - హన్మకొండ

రాష్ట్రం లోని సొసైటీ ఫర్ ఎలిమినేషన్ రూరల్ పోవర్టీ డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో పనిచేస్తున్న 74 పునరావాస కేంద్రాల (నైబర్ హుడ్ సెంటర్స్) సిబ్బంది ప్రొఫెషనల్స్ (ఫీజీతెరపిస్ట్, స్పీచ్ థెరపిస్ట్, స్పెషల్ ఎడ్యుకేటర్స్) రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఆక్టివిస్టులు,సిబిఆర్ వర్కర్, తదితరులసమస్యలపై సాను కూలంగా స్పందించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు స్టేట్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఆకారపు సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో ఎర్రబెల్లి దయాకర్ రావును వారు కలిసారు. మంత్రి స్పందిస్తూ అధికారులతో పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ డాక్టర్ వి స్వాతి,కమిటీ సెక్రెటరీ ఎం కిరణ్మి, బీఆర్ వర్కర్ కొడకండ్ల బల్నే,బరిగెల శిరీష ,వేముల శైలజ , తిప్పమ్మ, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.





నిరుపేదలకు సంక్షేమ పథకాలు

- వరంగల జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

నవతెలంగాణ - శాయంపేట

బీఆరఎస్ పాలనలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని నేరేడుపల్లి, అప్పయ్య పల్లి, నూర్జాన్పల్లి, కాట్రపల్లి, రాజు పల్లి, సాధోనిపల్లి, ప్రగతి సింగారం గ్రామాలలో శుక్రవారం పార్టీ జెండాలను ఆమె ఎగరవేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతులను చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పెద్దకోడపాక గ్రామానికి చెందిన కొయ్యాడ నాగరాజు ఆత్మహత్య చేసుకోగా బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంటఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి, పార్టీ నాయకులు ఉన్నారు.

దాతలు ముందుకు రావాలి

గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు, ఎన్నారైలు ముందుకు వచ్చి సహకరించాలని వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని పెద్దకోడపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాల కోసం రూ.1,10,000 విలువ కలిగిన మెటీరియల్ ఇండియా అమెరికా దేశాలలో సామాజిక సేవ చేస్తున్న బెస్ట్ రన్నర్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు అందజేశారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో హెచ్ఎం అనురాధ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆమె హాజరయ్యారు. బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజింగ్ సభ్యులు ముక్క శ్రీనివాస్, రమేష్, వీరేశలింగం, జ్ఞానేశ్వర్, ప్రగతి సింగారం కు చెందిన రాజిరెడ్డి పాల్గొని కంప్యూటర్లు, ఎల్సిడి టీవీ, ల్యాబ్ మెటీరియల్, స్కానర్ కం ప్రింటర్, గ్రంథాలయ పుస్తకాలను జడ్పీ చైర్ పర్సన్ సమక్షంలో హెచ్ఎం అనురాధకు ఆర్గనైజింగ్ సభ్యులు అందజేశారు. అనంతరం జ్యోతినిని సత్కరించారు. ఆర్గనైజింగ్ సభ్యులను అభినందించారు. సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పంట పొలాలను కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ - ఐనవోలు



మండలం లో ఈదురు గాలులకు,అకాల వర్షానికి పాడైపోయిన వరి, మొక్క జొన్న పంటలను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం పరిశీలించి రైతులను పరామర్శించారు. వారితో పాటు ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్ రావు, ఎంపీటీసీ కల్పన మధుకర్, సర్పంచ్ జన్ను కుమారస్వామి, అగ్రికల్చర్ ఆఫీసర్ కవిత, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

నవతెలంగాణ-వేలేరు



"కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం" వేలేరు లో చైల్డ్ లైన్ -1098 ఆధ్వర్యంలో "బాల్య వివాహాల నిర్మూలన" అనే అంశంపైన స్పెషల్ ఆఫీసర్ కె.స్రవంతి అధ్యక్షతన బాలికలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. రిసోర్స్‌పర్సన్‌గా పాల్గొన్న చైల్డ్‌లైన్ జిల్లా టీం మెంబెర్ బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనరే ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహలను వ్యతిరేకించాలని తెలిపారు. 18 సంవత్సరాలలోపు ఆడపిల్లలకు, 21 సంవత్సరాలలోపు మగ పిల్లలకు బాల్య వివాహ ప్రయత్నాలు చేయడం నేరం అన్నారు. అలా చేస్తే చట్ట పరమైన శిక్షలు, జరిమానాలు ఉంటాయని హెచ్చరించారు. బ బాల్య వివాహ ప్రయత్నాలు ఎవ్వరు చేసినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ -1098కు సమాచారం అందించాలన్నారు. బాల్య వివాహాల వలన శారీరకంగా, మానసికంగా, సమాజ పరంగా, విద్యా పరంగా బాలికలు నష్టపోతారని తెలిపారు. అనంతరం బాలల సేవలు, బాలల సమస్య లకు సంబంధించిన "కరపత్రాలు" బాలికలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కె.సందీప్, సి ఆర్ టి లు సునీత, ఊర్మిళ, స్వరూప, కిరణ్మయి, యశోద తదితరులు పాల్గొన్నారు.

ముకునూరు గ్రామ సమాఖ్య భవనాలు మంజూరు

నవతెలంగాణ-టేకుమట్ల



మండలం లోని రాఘవరెడ్డి పేట, రాఘవపూర్, రామకష్టాపూర్(వి) గ్రామాలకు గ్రామ సమాఖ్య భవనాలు మంజూరైనట్లు స్థానిక ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయా గ్రామాల సర్పంచులకు ప్రొస్డింగ్ కాపీలను అందజేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్నటువంటి స్వయం సహాయక సంఘాల మహిళలకు గ్రామ సమైక్య భవనాలు నిర్మించుకొనుటకు ఒక్కో భవనానికి 20 లక్షల చొప్పున, మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం కొరకు నూతన గ్రంథాలయ పక్కా భవన నిర్మాణం కొరకు 17 లక్షల రూపాయల నిధులు స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, జిల్లా కలెక్టర్ బవేష్ మిశ్రా ప్రత్యేక చొరవ చూపి ఈ నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. నూతన గ్రంథాలయ భవన నిర్మాణ ప్రొసీడింగ్ కాపీని స్థానిక ఎంపీటీసీ ఆది సునీత రఘుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చదువు మధురా మహేందర్ రెడ్డి, నందికొండ శోభారాణి మహిపాల్ రెడ్డి, అడగాని లతా రామారావు, ధనలక్ష్మి మండల సమైక్య పాలకవర్గం, ఆయా గ్రామాల గ్రామైక్య సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



పదవీ విరమణ వీడ్కోలు

నవతెలంగాణ - కాటారం

ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసిన ప్రతి ఒక్కరు పదవి విరమణ చేయక తప్పదని మండల పరిషత్ అధ్యక్షులు పంతకాని సమ్మయ్య అన్నారు. శుక్రవారం కాటారం మండల పరిషత్ కార్యాలయం లో ఆఫీస్ సబార్డినేట్ లాల్ మహమ్మద్ ఉద్యోగ విరమణ వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ నాయక్, మహా ముత్తారం ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, జడ్పిటిసి లింగమల్ల శారద దుర్గయ్య, పిఏసిఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి, ఎంపిటిసిలు జాడి మహేశ్వరి, రూప ఓమ్ సింగ్, మండల పంచాయతీ అధికారి ఆర్ ఉపేంద్రయ్య ఉపాధిహామీ ఏపీవో వెంకన్న, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు, ఎంపీడీవో, ఈజీఎస్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సన్మాన గ్రహీత బంధుమిత్రులు పాల్గొన్నారు.


ఎండీ లతీఫ్‌కు ఈఓ సన్మానం

నవతెలంగాణ - ఐనవోలు



శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం 2023సం.జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా మూడు నెలలు పారిశుధ్యం పనులు సమర్థవంతంగా నిర్వహించి, పలువురి మన్ననలు పొందిన ఎండీ.లతీఫ్‌ను అభినందిస్తూ స్వామి వారి ఫోటోతో సన్మానించారు. దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు వారితో పాటు దేవాలయ ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్,అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ,నందనం మధు శర్మ, పాతర్లపాటి నరేష్ శర్మ, జూనియర్ అసిస్టెంట్స్ కిరణ్ కుమార్, మధుకర్,నారాయణ రావు, తిరుమలేశ్, సిబ్బంది ఉన్నారు.





ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలి : తహసీల్దార్

నవతెలంగాణ-పర్వతగిరి



గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలి అని తహసీల్దార్ కోమి అజ్మీరా సూచించారు. మండలంలోని వడ్లకొండ గ్రామంలో ఎస్సీ కాలనీలో శుక్రవారం సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో ఉన్న ప్రజల ద్వారా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే అధికారుల దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారం కోసం తగిన కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చక్రాల సంతోష్ కుమార్, ఆర్ఐ.మంద భారతి, ఏపిఎం తోటకూరి కృష్ణ మూర్తి, ఎస్సీ వసతి గృహం వార్డెన్ రవికుమార్, ఏఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి

నవతెలంగాణ-తొర్రూరు



విద్యార్థినీ, విద్యార్థులు ప్రతీ ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తొర్రూరు మండల న్యాయ సేవా సంస్థ ఇన్చార్జి చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుండే ప్రతీ ఒక్కరూ చట్టాలపై పరిజ్ఞానం కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బానోత్ రెడ్డి, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ కె.ప్రవీణ్ రాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఐలోని, సిఐ సత్యనారాయణ, మానిటరింగ్ కమిటీ సభ్యులు బి.వెంకన్న, న్యాయవాదులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కుటుంబాన్ని త్యాగం చేసిన వ్యక్తి రాహుల్ గాంధీ

జిల్లా ఇంచార్జి, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



భారత దేశం కోసం తన కుటుంబాన్ని, కుటుంబ సభ్యులను త్యాగం చేసిన రాజకీయ నాయకులు ఎఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ అని, అటువంటి వ్యక్తి పై చర్యలు తీసుకునే ధైర్యం ఉన్న వారు ఈ దేశంలో లేరని పిసిసి ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి, తాత్కాలిక జిల్లా ఇంచార్జి, ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు సంభాని చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం జనగామలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీతో పాటు ఆయన కుటుంబ సభ్యులెవరు క్రిమినల్ చరిత్ర ఉన్న వారు కాదని, మహా రాష్ట్రలోని మైసూర్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో రాహుల్ గాంధీ చేసిన చిన్న కామెంట్‌ను పట్టుకొని బిజెపి ప్రభుత్వం చేస్తున్న రాద్ధాంతం దేశ ప్రజలందరికి తెలుసునని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ముత్తాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, నాన్నమ్మ ఇందిరా గాంధీ, తండ్రి రాజీవ్ గాంధీ భారత దేశం కోసం ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన నేతలని, అటువంటి రాజకీయ నాయకులకు వారసునిగా ఉన్న రాహుల్‌పై చిన్న ఆరోపణలతో ఇటువంటి చర్యలకు దిగడం ఏమిటని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీకి దేశ ప్రజలందరు అండగా ఉంటారని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మెన్‌లు ఎర్ర మల్ల సుధాకర్, వేమళ్ళ సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ రాజమౌళి, డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్, నాయకులు చెంచారపు బుచ్చిరెడ్డి, జగదీశ్చందర్‌రెడ్డి, దీలీప్, బనుక శివరాజ్, మాజీ ఎంపిటిసి మహేందర్, సిద్దెంకి మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింగరావు, పాముకుంట్ల మధుసూదన్, జయరాం, కోటా నాయక్, రాపాక సత్యనారాయణ, మేడె శ్రీనివాస్, దూడల సిద్దయ్య పాల్గొన్నారు.

మంత్రిని కలసిన నాయిబ్రాహ్మణులు




నవతెలంగాణ-దేవరుప్పుల

బంజారాహిల్స్‌లోని మంత్రి నివాసంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని శుక్రవారం కామారెడ్డిగూడెం, దేవరుప్పుల ఉమ్మడి గ్రామాలకు చెందిన నాయిబ్రహ్మణ సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అ సంఘం సభ్యులు కమ్యూనిటీ హల్ భవనం నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని కోరగా మంత్రి సుముఖంగా స్పందించారు.ఇట్టి భవనం నిర్మాణం కొరకు 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిళ్ళ అంజమ్మయాదవ రెడ్డి,ఉపసర్పంచ్ మరాఠీ. క్రిష్ణ,మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల గౌరవ అధ్యక్షులు మర్రిపెల్లి సతీష్, మండల అధ్యక్షుడు మర్రిపెల్లి లక్ష్మీనారాయణ, కామారెడ్డిగూడెం, దేవరుప్పుల ఉమ్మడి గ్రామాల అధ్యక్షుడు మర్రిపెల్లి వెంకటేష్, కార్యదర్శి సైదులు, ఉపాధ్యక్షుడు మర్రిపెల్లి వెంకటేశ్వర్లు, సభ్యులు సత్యనారాయణ,శ్రీనివాస్, యాదగిరి, శ్రీను, నరేష్, రత్నాకర్, నాగరాజు, ఉదయ్, యాకయ్య, అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు డొనుక ఉప్పలయ్య

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని కరెన్సీ పై ఏర్పాటు చేయాలని ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు డోనుక ఉప్పలయ్య డిమాండ్ చేశారు. మండలంలోని అమ్మాపురం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారం ఇచ్చి గౌరవించిన రోజున అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అన్ని రాష్ట్రాల్లోని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు పదవులను వారి హక్కులను సంపాదించుకొని స్వేచ్ఛగా పొందగలుగుతున్నారంటే మహనీయుడు రచించిన అంబేద్కర్ పుణ్యమేనని అన్నారు. కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రపటాలను ముద్రించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 14 నాటికి అంబేద్కర్ కరెన్సీ పై స్పష్టమైన హామీ ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మేధావులు, కవులు, కళాకారులు కరెన్సీ ముద్రణకు తమ కలం గళంతో ప్రజలను చైతన్య పరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డొనుక సైదులు, కొమురయ్య, చింతకుంట్ల యాకయ్య, గంధం వెంకటేష్, బొల్లం రాములు, డొంక రాములు, సోమయ్య సంపత్, కోటగిరి ఎల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభివద్ధికి కృషి చేయాలి : రంగు కుమార్

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్ కోరారు. మండలంలోని రోళ్లకల్‌లో శుక్రవారం 100 ఓట్లకు ఒక ఇన్చార్జిల సమావేశాన్ని ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలో ఉన్న సమస్యలను సంబంధిత వంద ఓట్ల ఇంచార్జీ తెలిపిన ప్రకారం వాటిని నోట్ చేసుకొని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని మండల సమన్వయ సమితి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా పాల్గొన్న 14 మంది సమన్వయ కమిటీ నాయకులు మాట్లాడారు. పార్టీ అభివద్ధికి నిరంతరం పాటుపడాలని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వాటి ప్రాముఖ్యతను వివరించాలని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీటిసి బానోతు సింగులాల్, మాజీ జడ్పీటిసిలు మేడిశెట్టి రాములు, పంతులు నాయక్,వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, జెడ్పి కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్,పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్, మేడిశెట్టి రాములు ఏ ఎం సి డైరెక్టర్లు ఏకాంతం, రతన్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వర్ రావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చిన పాక శ్రీనివాస్, స్థానిక ఉప సర్పంచ్, చింత నెక్కొండ ఉప సర్పంచ్ ధర్నోజు దేవేందర్ చారి, నాయకులు కరిమిళ్ళ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలన దేశానికే శ్రీరామరక్ష : ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-సంగెం

తెలంగాణలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా అమలు కావాలంటే సీఎం కేసీఆర్ ఒక్కరితోనే సాధ్యమని ఆయనే దేశానికి శ్రీరామ రక్ష అని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.గీసుగొండ మండలం బొడ్డు చింతలపల్లి, గీసుగొండ, రాంపూర్, మనుగొండ, చంద్రయ్యపల్లి, కొనాయిమాకుల, అనంతారం గ్రామాల కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనంలో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. మోదీని నిలువరించి,దేశాన్ని రక్షించగల నాయకుడు కేసీఆర్ మాత్రమే అని అన్నారు. పొరుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేసీఆర్ పాలనను, సంక్షేమ పథకాలను ఆదర్శంగా తీసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరగోని రాజుకుమార్,జడ్పీటిసి పోలీస్ ధర్మారావు, వైస్ ఎంపిపి రడం శ్రావ్యభరత్, మండల ప్రధాన కార్యదర్శి చల్లా వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ అంకతి నాగేశ్వర రావు, సర్పంచ్ బొడకుంట్ల ప్రకాష్, మాజీ ఎంపిపి ముంత కళావతి రాజయ్య యాదవ్, మండల రైతుబంధు కన్వీనర్ బొమ్మినేని మాధవ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ గుర్రం రఘు, మార్కెట్ డైరెక్టర్ గోలి రాజయ్య, సర్పంచ్ డోలే రాధాబాయి చిన్ని, సర్పంచ్ గోనె మల్లారెడ్డి,మహిళ నాయకురాలు కొండ రాధ,ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



అన్ని కాలనీలకు త్రాగునీరు అందించాలి

ముస్సిపాలిటీ ముందు సీపీఎం ధర్నా - మేనేజర్‌కు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని త్రాగునీరు సమస్య ఉన్న అన్ని కాలనీలకు త్రాగునీరు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో త్రాగునీరు సమస్య ఉన్న అన్ని కాలనీలకు త్రాగునీరు అందించాలని మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి మేనేజర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సుర్ణపు సోమయ్య మాట్లాడారు. నాలుగో వార్డ్ ఇల్లందు రోడ్డులోని నున్న నారాయణనగర్ కాలనీ, జ్యోతిబసునగర్ కాలనీలలో పేదలు ఇల్లు కట్టుకొని పది పదిహేను సంవత్సరాల నుండి నివసిస్తున్నారని, పాలకుల అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రతి సంవత్సరం వేసవి కాలంలో నీటి సమస్య సంవత్సర సంవత్సరానకు పెరుగుతుందే తప్ప సమస్య పరిష్కారం కాలేదని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సందర్భంలో తెలంగాణలో మాప్రభుత్వం వచ్చిన తర్వాత మిషన్ భగీరథ పైప్ లైన్లు వేసి ప్రతి ఇంటికి నల్ల కలెక్షన్ ఇస్తానని త్రాగునీరు అందిస్తానని ప్రజలకు ఇచ్చిన హామీ ఇప్పటివరకు అమలు కాలేదని దుయ్యబట్టారు. సీపీఎం పట్టణ కమిటీ త్రాగునీరు కోసం ఎన్నోసార్లు పోరాటాలు ఆమరణ నిరాహార దీక్షలు చేసిందని,పాలకవర్గాలు కొంత ఉపశమనం చేసిన శాశ్వత పరిష్కారం చేయలేదని విమర్శించారు. ఒక సంవత్సరం క్రితం నున్న నారాయణకాలనీ, జ్యోతిబసునగర్ కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్లు వేశారని, తాగునీరు ఈ వేసవి కాలంలోనన్న అందిస్తారని ప్రజలు సంతోషపడ్డారు.కానీ పాలకులు అధికారులు కాలనీ ప్రజలకు నీరు అందించే దానిలో నిర్లక్ష్యంగా ఉన్నారని అన్నారు. తక్షణమే మిషన్ భగీరథ పైపుల ద్వారా గాని, బోర్ల ద్వారా గాని, ట్యాంకర్ల ద్వారా గాని త్రాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. లేనిఎడల పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పాల బిందెల మల్లయ్య, కుడి కంటి అనిత, జంగా కళావతి, ఎస్.కె రెహనా, బొజ్జ మంగమ్మ, తంగేళ్ల పల్లి హైమావతి, ఎస్కే అలీమా,తోటకూర సారమ్మ,తూల రమ,బూష్పాక ప్రియాంక, వీణపల్లి కవిత, సుర్ణపు మమత, గొడుగు అనూష, తోట పుష్ప, ఎస్కే మైరుణిస, కనకమ అనంతలక్ష్మి, సరోజ, మత్స వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



పంటనష్ట నివేధికలను పక్కాగా రూపొందించాలి : కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్



పంటనష్ట నివేదికలను పక్కాగా రూపొందించాలని, 3 రోజులలో తప్పనిసరిగా అందించాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో పంట నష్ట నివేదికలను రూపొందించడంలో అదనపు కలెక్టర్‌తో కలిసి వ్యవసాయ శాఖ సంబంధిత అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 9,100 మంది రైతులకు సంబంధించి 21,408 ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. పంట నష్ట నివేదికలను వాస్తవాలతో రూపొందించేందుకు వ్యవసాయ శాఖలోని 85 క్లస్టర్‌లలో 27 క్లస్టర్‌లలో పంటనష్టం జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని, క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతు వివరాలు సమగ్రంగా సేకరించి నివేదికకు జతపరచి సమర్పించాలన్నారు. ఎంపిడివోలు, తహసీల్దార్‌లు ప్రతిరోజు రూపొందించిన నివేదికలు అందించాలన్నారు. పంట నష్టం నివేదిక రూపొందించడంలో వ్యవసాయ సంబంధిత అధికారులు నిబద్ధతతో పనిచేయాలని, నష్టపోయిన రైతుకు న్యాయం చేయాలని ఎకరానికి 10వేలు నష్ట పరిహారం ప్రభుత్వ ప్రకటించినందున నివేదికలలో పారదర్శకత లోపిస్తే చర్యలు తీసుకుంటామని, ఇతర అధికారులతో తనిఖీ చెపిస్తామన్నారు. పంట నష్టం నివేదిక రూపొందించేటప్పుడు రైతుల నుండి ఫిర్యాదులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో తొర్రుర్, పెదవంగర, నెల్లికుదురు, దంతాలపల్లి, కేసముద్రం మండలాలలో పంట నష్టం ఎక్కువగా ఉందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులందరు పంట నష్టం నివేధిక నమోదు కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. పంటనష్టం నివేధికలో రైతు బ్యాంక్ ఖాతా నెంబర్‌తో పాటు, ఆధార్ నెంబర్ నమోదు చేయాలన్నారు.కలెక్టర్ కార్యాలయంలో సమాచారంకొరకు సిపిఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 96036 07910 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ట్రైనీ కలెక్టర్ పింకేశ్ కుమార్, ఆర్డీఓ కొమరయ్య, సిపిఓ సుబ్బారావు,వ్యవసాయ శాఖ అధికారి చత్రు నాయక్, ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణ,పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్, మత్స్య శాఖ అధికారి నాగమణి, సహకార శాఖ అధికారి ఖుర్షీద్ వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

ప్రగతిని సమీక్షించిన మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ ఇంచార్జ్ కమిషనర్ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ పరిధిలో స్మార్ట్ సిటీ పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ ఇన్చార్జి జీడబ్ల్యుఎంసీ కమిషనర్ ప్రావిణ్యలు ఆదేశించారు. శుక్రవారం జీడబ్ల్యుఎంసీ ప్రధాన కార్యాలయంలో బల్దియా ఇరిగేషన్, విద్యుత్, కుడా అధికారులు గుత్తేదారులతో వారునగరంలో స్మార్ట్ సిటీ పథకం కింద కొనసాగుతున్న పనులపై సమీక్షించి నాణ్యతతో సకాలంలో పూర్తి చేయుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మార్ట్ సిటీ పథకం కింద 948.55 కోట్ల రూపాయలతో 66 అభివృద్ధి పనులను చేపట్టగా అందులో ఇప్పటికే 27 పనులు పూర్తైనాయని, మిగిలిన వివిధ పురోగ దశలలో కొనసాగుతున్న 39 పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, వడ్డేపల్లి బండ్ అభివృద్ధి పనులు, భద్రకాళి బండ్ జోన్ డీ జోన్ ఈ పనుల పురోగతి, 5 గ్రాండ్ ఎంట్రెన్సు, ఉర్స్ గుట్ట బండ్ అభివృద్ధి, ఎఫ్ఎస్‌టీపీ, ఎస్‌టీపీలు, ట్రాన్స్ఫర్ స్టేషన్లు, ల్యాండ్రో మార్టులు, ఆర్1, నుండి ఆర్10 స్మార్ట్ సిటీ రోడ్లు, ఆర్ఈసీ నుండి కేయుసీ రోడ్డు వరకు, ఊర చెరువు గోపాల్పూర్ నుండి ప్రెసిడెంట్ పాఠశాల వరకు అండర్ గ్రౌండ్ డక్ట్ పనులు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, తదితర కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని కూలంకషంగా సమీక్షించి, వేగవంతంగా పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులు నిత్యం పర్యవేక్షించాలన్నారు. నాలలపై కల్వర్టుల ఏర్పాటు, రోడ్ల విస్తరణ పనులలో ఏమైనా అవరోధాలు ఏర్పడినచో పట్టణ ప్రణాళిక అధికారులు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. కాంట్రాక్టర్లకు పెండింగ్లో లేకుండా బిల్లులు చెల్లిస్తున్నామని, మెన్ అండ్ మెటీరియల్‌ను పెంచి నిర్దిత గడువులోగా పనులు పూర్తి చేయాలని, లేనిచో కాంట్రాక్టర్ల బిల్లులలో కోత విధించడం జరుగుతుందన్నారు. లైబ్రరీల నవీకరణలో భాగంగా ప్రస్తుతం పోటీ పరీక్షలకు విద్యార్థులు సిద్ధమవుతున్న నేపథ్యంలో వారి సౌకర్యార్థం ప్రాంతీయ, సెంట్రల్ లైబ్రరీలలో ఇ-బుక్స్, ఆర్ఎఫ్ఐడి ట్యాగ్‌లతో అందుబాటులోకి వెంటనే తీసుకువచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ సమీక్షలో బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, స్మార్ట్ సిటీ పీఎంసి ఆనంద్ ఓలేటి, సిటీ ప్లానర్ వెంకన్న, సిహెచ్ ఓ శ్రీనివాసరావు, ఈఈలు రాజయ్య సంజయ్ కుమార్, కుడా ఈఈ భీం రావు తదితరులు పాల్గొన్నారు.



సందేహాలను నివృత్తి చేయుటకు ఫోన్ ఇన్ ప్రోగ్రాం : డీఈవో వాసంతి

నవతెలంగాణ-వరంగల్



పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు,వారి తల్లదండ్రులకు వచ్చిన సందేహాలను నివృత్తి చేయుటకు ఫోన్ ఇన్ ప్రోగ్రాం చాలా ఉపయోగ పడుతుందని వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి అన్నారు. వరంగల్ జిల్లా కార్యాలయంలో విద్యాశాఖ అధికారి అధ్వర్యంలో శుక్రవారం ఫోన్ ఇన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ నెల 3 నుండి 12 వరకు నిర్వహించే పదవతరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థిని విద్యార్థులకు జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఇతర జిల్లా నుంచి కూడా విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

పి.నవ్య, జిహెచ్ఎస్ గ్రెన్ మార్కెట్, వరంగల్

పరీక్షలు అంటే భయంగా ఉంది?

డి.ఇ.ఓ : భయపడవలసిన పనిలేదు ఒక గంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకొని ధైర్యంగా పరీక్షలు రాయండి.

శ్రీకాంత్, పరకాల, హనుమకొండ జిల్లా

పాఠశాల హెడ్మాస్టర్ ద్వారా తీసుకున్న హాల్ టికెట్ తోటే పరీక్షకు అనుమతిస్తారా లేదా ఇంటర్నెట్ ద్వారా తీసుకున్న హాల్ టికెట్‌ను అనుమతి స్తారా?

డిఇఓ : హెచ్ఎం ద్వారా హాల్ టికెట్ తీసుకోకపోయినా ఇంటర్నెట్ ద్వారా తీసుకున్నటువంటి హాల్ టికెట్‌తో పరీక్షకు హాజరు కావచ్చు.

కొండా హాసిని, పెరుకవెడు, రాయపర్తి

పరీక్షా కేంద్రానికి హాజరు కావడానికి ఆర్టీసీ బస్సులో అనుమతిస్తారా?

డిఇఓ : హాల్ టికెట్ చూపించి ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించవచ్చు

చైతన్యశ్రీ జీహెచ్ఎస్ నరేంద్రనగర్, వరంగల్

గణిత పరీక్ష రోజు రఫ్‌వర్క్ చేసుకోవడానికి అదనంగా జవాబు పత్రాలు ఇస్తారా?

డిఇఓ : అన్ని పరీక్షలకు అదనపు పత్రాలు ఎన్నైనా ఇస్తారు. వాటన్నింటినీ జవాబు పత్రాలతో కలిపి జతచేసి ఇవ్వవలసి ఉంటుంది.

సీహెచ్ రాజేష్, పర్వతగిరి

భౌతిక రసాయన శాస్త్రం, జీవశాస్త్రం పరీక్షలు ఒకేరోజు నిర్వహించడం వలన మాకు ఇబ్బందికరంగా ఉంటుంది రెండు రోజులు నిర్వహించగలరా ?

డిఇఓ : ఇప్పుడు సాధ్యపడదు. ఈ పరీక్షలు ఇచ్చిన నిబంధనల ప్రకారమే ఒకే రోజు రాయవలసి ఉంటుంది పరీక్షా కేంద్రంలో మీ ఇన్విజిలేటర్ సూచనలు మేరకు ఎలాంటి ఆందోళన చెందకుండా భౌతిక శాస్త్రము, జీవశాస్త్రము పరీక్ష వేరువేరుగా ఒకే రోజు రాయవలసి ఉంటుంది

మీ సందేహాన్ని ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తాము

అంతరం ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డీఈవో వరంగల్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఇచ్చిన సమయం కంటే ఒక గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకొని ఏలాంటి ఆందోళనలు, భయం లేకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని జిల్లాలో గల పరీక్షా కేంద్రాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లుగా ప్రకటించారు.

విద్యార్థులందరూ 100 శాతం ఫలితాలు సాధించి ఎక్కువ మొత్తంలో 10/10 జీపీఏ సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, విద్యార్థులను వారి తల్లిదండ్రులు పిల్లలందరినీ ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి వరంగల్ జిల్లా సెక్రెటరీ కే.మూర్తి, ఏసీజీ డీసీపీ నరసింహారావు, శ్రీధర్ పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళ వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ఆరోగ్య మహిళ వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య సూచించారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని సామాజిక ఉన్నత శ్రేణి ఆసుపత్రిని, చాగల్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య మహిళా వైద్య శిబిరాల నిర్వహణపై సంబంధిత వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుగుతుందని, ఇప్పటివరకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి కంటి అద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. క్యాంపుల పరిధిలో ఉన్న వారందరికీ సమాచారం అందించి కంటి వెలుగు వైద్య పరీక్షలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు, ఏరియా ఆసుపత్రిలో సిబ్బంది వివరాలు, ల్యాబ్ టెస్టులు, ఇన్ పేషెంట్, ఔట్ పేషంట్, మందుల పంపిణీ, తదితర అంశాలపై అరా తీశారు. వైద్య పరీక్షలకు ఆసుపత్రికి వచ్చే ప్రజలకు వైద్యం అందించి ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఆడవారికి రక్తహీనత, చిన్న పిల్లలకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఈ వైద్య పరీక్షల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. వైద్య పరీక్షలలో అవసరం ఉన్నవారిని జిల్లా ఆసుపత్రికి పంపించి, మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలోఇన్చార్జి జిల్లావైద్యాధికారి డా.రవీందర్, డిప్యూటీ డీఎంహెచ్ఓ సుధీర్ కుమార్, సంధ్యారాణి, భాస్కర్, రాజశేఖర్, పాల్గొన్నారు.

సర్వే జరిపించి నష్టపరిహారం చెల్లించాలి : ఏఐకేఎంఎస్

నవతెలంగాణ- దంతాలపల్లి



అకాల వడగండ్ల వర్షం కారణంగా దెబ్బతిన్న పంటలకు సర్వేలు జరిపించి పంటలు నష్టపోయిన రైతాంగాన్ని నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.పుల్లయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోనీ పెద్ద ముప్పారం గ్రామంలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా కార్యవర్గ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఎస్.పుల్లన్న అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి జి.సక్రు మాట్లాడుతూ గత పది రోజుల క్రితం కురిసిన వర్షాల కారణంగా మిరప, మొక్కజొన్న, మామిడి, పంటలు నష్టం వాటిల్లయని దీనితో రైతులు అనేక రకాల ఇబ్బందులు పడి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. సీఎం కేసీఆర్ జిల్లా పర్యటనకు వచ్చేసి నష్టపోయిన రైతాంగాన్ని ఎకరానికి 10వేలు రూపాయలు ఇచ్చి ఆదుకుంటామని సమగ్రంగా సర్వే జరిపించి ఏ ఒక్క రైతు కూడా నష్టం జరగకుండా చూస్తామని చెప్పి హామీ ఇచ్చారు. కానీ ఈనాటికి ఎక్కడ కూడా సమగ్రంగా సర్వే లేదని ఏమండలాల్లో ఎంతమంది రైతులు నష్టపోయారని వాటికి సంబంధించిన వివరాలు వెల్లడించకపోవడం విచారకరమని, ఇప్పటికైనా సమగ్రంగా సర్వే జరిపించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని వారు కోరారు.ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి ఆలకుంట సాయిలు, జిల్లా నాయకులు ఊడుగుల లింగన్న ,టి లింగన్న ,పూనమ్ భిక్షం, చింత వెంకన్న, తోకల వెంకన్న, టి.సమ్మన్న, చిర్రా యాకన్న, జె చంద్రమౌళి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

నవతెలంగాణ-పర్వతగిరి



పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని జడ్పీటిసి బానోతు సింగులాల్, మాజీ జడ్పీటిసి మేడిశెట్టి రాములు అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో శుక్రవారం మండలంలోని జమాల్‌పురం గ్రామానికి చెందిన గోదారి అలివేలుకు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన 36 వేల రూపాయల చెక్కును స్థానిక సర్పంచ్ పిడుగు రేణుకతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేసి అందుకుంటున్న ఘనత కేవలం కేసీఆర్‌కు మాత్రమే దక్కుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్,సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్, ఏఎంసి డైరెక్టర్‌లు ఏకాంతం, రతన్ రావు ఐనవోలు దేవస్థానం కమిటీ డైరెక్టర్ బండి సాయిలు,నాయకులు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగాలి

ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య

నవతెలంగాణ-పెద్దవంగర



ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మడిపెద్ది వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. త్వరలోనే పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, విద్యార్థులు భయాన్ని వీడి పట్టుదలతో చదివితేనే, ఉత్తమ ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు. భవిష్యత్తుకు తొలిమెట్టు పదో తరగతని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, ఇష్టపడి చదువుకోవాలన్నారు.ముఖ్యంగా సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరుప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేసి, ఆల్ ది బెస్ట్ చెప్పారు. కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్లు ఆకుతోట జ్యోతి, పోతుగంటి శ్రీశైలం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేష్, ఉపాధ్యాయులు, రమేష్, కోటేశ్వర్, సురేందర్, శివ కుమార్, సోమయ్య, యుగంధర్, గీత, అరుణ, కరుణ, రాధా బాయ్, ఆంజనేయులు, సురేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం వ్యవసాయ మార్కెట్ నూతన చైర్ పర్సన్‌గా ఎన్నికైన నీలం సుహాసిని-దుర్గేష్‌ని, కేసముద్రం ఎస్‌హెచ్‌ఓగా పూర్తిస్థాయి బాధ్యతలు స్వీకరించిన ఎస్సై తిరుపతిని కేసముద్రం బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షులు అన్నేపాక వెంకన్న, సీనియర్ నాయకులు బీర్రు వెంకన్న, కొమ్ము రాహుల్, ఇసంపల్లి మల్లయ్య, మంద సాయిబాబా, పందుల సారయ్య, దండు శ్రీనివాస్, వేల్పుగొండ ఏలియా, వేల్పుగొండ ఆనంద్, కంటిపూడి అరుణ్ కుమార్, మిట్ట కడుపుల బిక్షపతి, కటుకూరి ప్రేమ్ కుమార్, సోమారపు మదార్, మిట్టగడుపుల యాకయ్య, మిట్టగడుపుల మహేందర్, బీర్రు సాంబయ్య, వల్లందాస్ మహేష్, జల్లంపల్లి చోటు, గుండాల య్యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో చోరీ

నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉన్న అంగన్వాడి సెంటర్ వన్‌లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి గ్యాస్ సిలిండర్, గుడ్లు, ఆయిల్ ప్యాకెట్లు, దొంగిలించారు. అంగన్ వాడి టీచర్ రమాదేవి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా పరిషత్, ప్రైమరీ స్కూల్‌ల మధ్యలో అంగన్ వాడి కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. రోజు మాదిరిగానే శుక్రవారం ఉదయాన్నే ఆయమ్మతో కలిసి అంగన్వాడీ టీచర్ రమాదేవి అంగన్వాడి కేంద్రాన్ని తెరిచేందుకు రాగా తలుపుకు తలాన్ని పగులగొట్టి ఉండడాన్ని గమనించారు. బడిలోకి వెళ్లి చూస్తే చోరీ జరిగిందని అర్థమైంది. దాంతో పోలీసులకు సమాచారం అందించారు. గుర్తు తెలియని వ్యక్తులు తలుపులు పగలగొట్టి లోపల ఉన్న గ్యాస్ సిలిండర్‌ను, గుడ్లు, ఆయిల్ ప్యాకెట్లను దొంగిలించారని తెలిపారు. కాగా ఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించారు. అంగన్వాడి టీచర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.

కలెక్టర్‌ను సన్మానించిన మేయర్

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి స్మార్ట్ సిటీ సమావేశంలో పాల్గొనడానికి (ఇంఛార్జి కమిషనర్‌గా) ప్రధాన కార్యాలయానికి విచ్చేసిన కలెక్టర్ ప్రావీణ్యను నగర మేయర్ గుండు సుధారాణి శుక్రవారం కౌన్సిల్ హాల్లో శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చంను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బల్దియా డిప్యూటీ కమిషనర్ అనిసుర్ రషీద్, జేఏసి అధ్యక్షులు గౌరీ శంకర్, ఎస్. ఈ.ప్రవీణ్ చంద్ర, సి. హెచ్. ఓ.శ్రీనివాస రావు, సిటీ ప్లానర్ వెంకన్న, ఈఈలు రాజయ్య, బి.ఎల్.శ్రీనివాస రావు, సంజయ్ కుమార్, డిఈలు రవి కుమార్, నరేందర్, సంతోష్ బాబు, సారంగం, రవి కిరణ్, స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

ఫైలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేపట్టాలి

నవతెలంగాణ-మట్టెవాడ



జాతీయ ఫైలేరియా వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మధుసూదన్ అధ్యక్షతన జిల్లాలోని వైద్యాధికారులకు, వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఫైలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షల కొరకు 14 వైద్య బృందాలను ఏర్పాటు చేసి ఏప్రిల్ మూడవ తేదిన ముందుగా గుర్తించిన గ్రామాలలో పర్యటించి రక్తనమూనాలు సేకరించాలని కోరారు. ప్రో గ్రాం ఆఫీసర్ డాక్టర్ చల్లా మధుసూదన్ మాట్లాడుతూ ఫైలేరియా వ్యాధి నిర్ధా రణ పరీక్షల కొరకు గుర్తించిన గ్రామాలలో వైద్య బందం పర్యటించి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా జిల్లాలో ఫైలేరియా వ్యాధి నిర్మూలన కొరకు తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంఓ మాడిశెట్టి శ్రీనివాస్, డెమో అనిల్ కుమార్, డిడిఎం నితిన్, హెల్త్ సూపర్వైజర్ పాలకుర్తి సదానందం, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మరియు పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే పోషక పక్షం లక్ష్యం

నవతెలంగాణ-నెక్కొండ

గర్భిణిలు బాలితలు చిన్నారుల్లో పౌష్టికాహారం లోపం అధిగమించి సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్ వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడా నిర్వహిస్తున్నారని ఏసిడిపిఓ విద్య, సూపర్వైజర్లు హేమలత, సిసి శారద అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ముదిగొండ గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమేష్ నాయక్ హాజరై మాట్లాడుతూ అన్ని రకాల వంటకాలు చిరుధాన్యాలతో చేయవచ్చని, చిరుధాన్యాలు తీసుకోవటం వలన ఆరోగ్యంగా ఉంటారని, కాబట్టి ప్రతీ ఒక్కరూ ప్రతీ రోజు తినే ఆహారంలో ఒక భాగంగా ఏదో ఒక చిరుధాన్యాన్ని తీసుకోవటం వలన అన్ని రకాల పోషక విలువలు శరీరాన్నికి అందుతాయని తెలియజేశారు. అనంతరం పిల్లల బరువుల్ని బట్టి వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొర్లపాటి శైలజ ప్రభాకర్, గ్రామ కార్యదర్శి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఏఎంసీ చైర్మన్‌ను సన్మానించిన మాజీ చైర్మన్ మర్రి నారాయణరావు


నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం వ్యవసాయ మార్కెట్ నూతన చైర్ పర్సన్ నీలం సుహాసిని - దుర్గేశ్ దంపతులను సన్మానించిన మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు, మాజీ కమిటీ సభ్యులు సంకెపల్లి జనార్ధన్ రెడ్డి, బచ్చు పరమేశ్వర్ ఘనంగా సన్మానించారు. కేసముద్రం మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ గ్రేడ్-3 కార్యదర్శి రాజా, సిబ్బంది యార ముత్తయ్య, ఎర్పుల కుమార స్వామి, పెద గోని రాము, యాక మూర్తి, పోదిల మధు తదితరులు పాల్గొన్నారు.







కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

బాలవికాస సేవా సంస్థ మేనేజర్ రమ

నవతెలంగాణ-తొర్రూరు



మహిళలు కుట్టుశిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని బాలవికాస తొర్రూరు మేనేజర్ వై.రమ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని బాలవికాస సేవా సంస్థ కార్యాలయంలో కుట్టు శిక్షణ ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం రమ మాట్లాడుతూ కుట్టు శిక్షణతో మహిళలు నైపుణ్యాలు తెలుసుకుంటారని తెలిపారు. వివిధ డిజైన్లలో దుస్తులు కుట్టేనేర్పుసాధిస్తారని, తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించడానికి కుట్టు శిక్షణ దోహదపడుతుందన్నారు. త్వరలో మహిళలకు కుట్టు మిషన్లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కో-ఆర్డినేటర్ సరళ, ట్రైనర్ షాహిన పాల్గొన్నారు.


ఘనంగా మోటూరు ఉదయం వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-గార్ల

తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళలను ఉద్యమంలో చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించిన ఆదర్శమహిళల నాయకులు మోటూరు ఉదయం అని ఐద్వా మండల కార్యదర్శి అలవాల సత్యవతి అన్నారు. ఐద్వా నాయకురాలు మోటూరు ఉదయం వర్ధంతి వేడుకలను స్థానిక మంగపతిరావు భవనంలో ఐద్వా అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోటూరు ఉదయం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో సత్యవతి మాట్లాడుతూ స్త్రీలు ఇంటికే పరిమితమైనా నాటి క్లిష్టమైన పరిస్థితులలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు భర్త మోటూరు హనుమంతరావుకు వెన్నుదన్నుగా నిలిచిన ఉదయం అనేక పోరాటాలలో ధైర్యంగా పాల్గొని ఎందరో మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. భూ స్వాములు, పెత్తందార్లులకు వ్యతిరేకంగా మహిళలను చైతన్యవంతం చేసి అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని చెప్పారు. ఉదయం పోరాట తెగువ,ధైర్యం, పోరాట తత్వాన్ని నేటి మహిళలు ఆదర్శంగా తీసుకొని నేడు మహిళలపై జరుగుతున్న అన్యాయాలు,దాడులపై పోరాటం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.సుజాత, పద్మ, ఉమ పాల్గొన్నారు.

నెల్లుట్లకు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-లింగాలగణపురం



మండలంలోని నెల్లుట్ల గ్రామ పంచాయతీకి ఉత్తమ రాష్ట్ర స్థాయి గ్రామపంచాయతీ అవార్డు శుక్రవారం హైదరాబాదులోని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా సర్పంచ్ చిట్ల స్వరూప రాణి భూపాల్ రెడ్డి అందుకున్నారు. గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దారు. మొన్న జిల్లా స్థాయి అవార్డుతో పాటు నేడు రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు అందుకోవడం పట్ల గ్రామ ప్రజలు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వార్డు సభ్యులు, అధికారుల ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని అభివృద్ధికి తమ వంతు కృషి చేశానని తెలిపారు. మా గ్రామాన్ని అవార్డుకు ఎంపిక చేసినటువంటి అధికారులకు, మంత్రులకు, ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బ్యాంకు ఉద్యోగికి సన్మానం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



చిల్పూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన కీసర వాసుదేవ రెడ్డి ఇండియన్ బ్యాంకు ఉద్యోగిగా విధులు నిర్వర్తించే వారు. ఇదే గ్రామంలో జన్మించి ఇక్కడే ఉన్న బ్యాంకులో సేవలందించి, శుక్రవారం పదవీ విరమణ పొందడం పట్ల బీఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జీ పోలేపల్లి రంజిత్ రెడ్డి, గ్రామస్థులు, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బబ్బుల వంశీ, తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి గజమాలతో సత్కారం


నవతెలంగాణ-బయ్యారం



మండలంలో ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో 12.06 కిలో మీటర్లను రూ. 15.65 కోట్ల రూపాయలతో మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో భద్రాచలం శ్రీ సీతారాముల పట్టాభిషేకంనకు వెళ్లి వస్తున్న గిరిజన అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతీ రాథోడ్‌కు మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు సెంటర్‌లో టపాసులు పేల్చి ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి సత్యవతీ రాథోడ్, జెడ్పీ చైర్ పర్సన్ కుమారి అంగోత్ బిందును గజమాలతో సత్కరించి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తమ్మిశెట్టి కుమారి, ఉపసర్పంచ్ వీరబోయిన కవిత-సంపత్, జగ్గుతండ ఉప సర్పంచ్ గుంజ వీరాస్వామి, బీఆర్ఎస్ నాయకులు అంగోత్ శ్రీకాంత్ నాయక్, మండల నాయకులు జరుపుల శ్రీనివాస్, తమ్మిశెట్టి వెంకటపతి, ధరావత్ నాగు, బొబ్బిలి కిరణ్, మెట్లతిమ్మాపురం సర్పంచ్ బిజ్జ స్వరూప, కంబాలపల్లి సర్పంచ్ లక్ష్మణ్ రావు, నర్సతండ సర్పంచ్ రాజు, జాలి లింగయ్య, బిజ్జ వెంకటెశ్వర్లు, అజ్మీర దేవోజి, భుక్యా శ్రీను, నరెష్, చిరంజీవి, కుమార్, నాగ, ప్రవీణ్ పాల్గొన్నారు.

గర్భస్థ పిండ నిర్ధారణ నేరం : వైద్యాధికారి హరీష్ రాజ్

నవతెలంగాణ-మహబూబాబాద్




గర్భస్థ పిండ నిర్ధారణ చేయడం నేరమని స్కానింగ్ చేసి మగ, ఆడ నిర్ధరించడం చేస్తే కేసు నమోదు చేస్తామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.హరీష్‌రాజ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని జిల్లావైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.హరీష్ రాజ్ అధ్యక్షతన డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ మీటింగ్, పిసిపిఎన్‌డిటి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ గర్భస్థ పిండ నిర్ధారణ పరీక్ష1994 చట్టం, ఆడైనా మగైనా చెప్పడం చట్టరీత్యా నేరమని,శిక్ష అర్హులు అవుతారని, సమాజంలో స్త్రీ పురుషులు ఇరువురు సమానమేనని స్త్రీ పురుషుల మధ్య ఏ వివక్షత ఉండకూడదని, పుట్టబోయేది ఆడశిశువు అని తెలియగానే కొన్ని సందర్భాల్లో గర్భస్రావానికి కొన్ని కుటుంబాలు సిద్ధపడుతున్నాయని ఆవేదనవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమా గౌరీ, డిప్యూటీ డీఎంహెచ్‌వో, నోడల్ ఆఫీసర్, డాక్టర్ అంబరీష్ డాక్టర్ మురళీధర్ డిప్యూటీ, డీఎంహెచ్వో, సిడబ్ల్యూసి చైర్మన్ నాగవాని, డాక్టర్ జగదీశ్వర్ పీడియాట్రీషన్, ఇన్చార్జి డిప్యూటీ డెమో కెవి రాజు, మహేందర్ రెడ్డి, ఎన్జీవో ప్రతినిధి వెంకటేష్, డిపిఎం రుక్మద్దీన్ పాల్గొన్నారు.

విభజన హామీల చట్టం అమలు చేయాలి

సీపీఐ నాయకులు చాడ వెంకట్ రెడ్డి, తూర్పు ఎమ్మెల్యే నరేందర్

నవతెలంగాణ-వరంగల్



భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం విభజన హామీల చట్టం అమలు చేయాలని సీపీఐ నాయకులు చాడ వెంకటరెడ్డి, వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో ప్రజాపోరు యాత్ర ఆరేపల్లి ఫైడిపల్లి సీకేఎం కళాశాల పోచమ్మ మైదాన్ వరకు ర్యాలీలో పాల్గొన్నారు.శుక్రవారం పోచమ్మమైదాన్ జంక్షన్లో తూర్పు ఎమ్మెల్యే నరేందర్ సంఘీభావం తెలిపి అనంతరం మాట్లాడారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, కాజీపేటలో రైల్వే కోచ్ పరిశ్రమ, ములుగులో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయడం వలన ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు, విద్యార్థులకు నాణ్యతమైన విద్య అందుతుందన్నారు. అనంతరం సిపిఐ నాయకులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని, 58 జీవో ప్రకారం ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న గుడిసే వాసులకు పట్టాలిచ్చి, ఇల్లు నిర్మిం చుకోవడానికి రూ.5లక్షలు ఇవ్వాలని అన్నారు. ఏప్రిల్ 5న హనుమకొండ హయగ్రివాచారి మైదానంలో బహిరంగ సభ ఉంటుందని ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డీ.రాజా హాజరవుతారని తెలిపారు. ఈ ర్యాలీలో తక్కలపల్లి శ్రీనివాసరావు, విజయసారథి,షేక్ భాషా మియా, కర్ర బిక్షపతి, జ్యోతి, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీరప్పస్వామి విగ్రహ ప్రతిష్టలో పూజలు చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలో బీరప్ప స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే వెంట జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, కముటాం శ్రీను, ఎం.శివ, బీరయ్య, కట్టయ్య, కుమారస్వామి, కొమురయ్య, ఐలయ్య, మల్లయ్య, గ్రామస్థులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



మండల ప్రజల మదిలో సార్‌గా నిలిచిన 'మంగపతిరావు'


నేడు సీపీఎం అధ్వర్యంలో 22వ వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-గార్ల

మండలంలో కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ నిర్మాతలలో ప్రముఖులు, ఆదర్శ కమ్యూనిస్టు నేత ఐతపు మంగపతిరావు 22వ వర్ధంతి వేడుకలను నేడు సీపీఎం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. బ్రహ్మణ సామాజీక వర్గంలో ఖమ్మం జిల్లా ఎర్రుపాలెంలో పుట్టిన మంగపతిరావు గార్ల మండలానికి వచ్చి మండలంలో సీపీఎం పార్టీ నిర్మాణానికి తుదిశ్వాస విడిచే వరకూ అంకితభావంతో కృషి చేశారు. పేదలకు ఉచిత విద్యను అందించడానికి మండల కేంద్రంలో ఒక ప్రయివేటు వసతి గృహాన్ని ఏర్పాటు చేసి వందలాది మందిని విద్యావంతులుగా తీర్చి దిద్దిన మహనీయులు మంగపతిరావు. విద్యావంతులైన మంగపతిరావు ఆంగ్ల భాషను అనర్గళంగా మాట్లాడేవాడు. బల్లార్ష నుండి విజయవాడ వరకు రైల్వే ఉద్యోగులకు, కార్మికులకు సుపరిచితుడుగా నిలిచిన మంగపతిరావు రైల్వే ఉద్యోగుల హక్కుల కోసం పోరాడే వారు. ఆనాడు మంగపతిరావు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతి గృహంలో విద్యనభ్యసించిన వారు నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు చేస్తున్నారంటే అతిశయోక్తి కాదు అని చెప్పవచ్చు. మండలంలో సీపీఎం పార్టీని స్థాపించడంలో మంగపతిరావు కీలకపాత్ర పోషించారు.ఎడ్లబండ్ల సంఘంతో పాటు మండలంలో మొట్టమొదటి సారిగా హమాలీ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి మండలకేంద్రంలో హమాలీ జిల్లా మహాసభలను విజయవంతంగా చేసి జిల్లా స్థాయిలో ప్రశంసలు పొందిన ఘనత మంగపతిరావుకు దక్కుతుంది.ప్రజానాట్య మండలిని మండలంలో ఏర్పాటు చేసి మాభూమి నాటకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రదర్శనలు ఇచ్చి ప్రశంసలు పొంది కళాకారులను తీర్చిదిద్దారు.ఉన్నత సామాజిక వర్గంలో పుట్టిన మంగపతిరావు బడుగు, బలహీన,అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారు. మండలంతో పాటు సమీప మండలాలకు చెందిన ప్రజల మదిలో గౌరవంగా 'సార్'గా చెరగని ముద్ర వేసుకున్న ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడు మంగపతిరావు.గత ఇరవై సంవత్సరాల క్రితం మండల కేంద్రంలో సీపీఎం కార్యాలయాన్ని మంగపతిరావు భవనం పేరుతో నిర్మించగానేడు ఎన్నో పోరాటాలకు, ఆందోళనలకు, ఉద్యమాల రూపకల్పనకు మంగపతిరావు భవన్ వేదికగా నిలుస్తుందని చెప్పవచ్చు. అలాంటి త్యాగ మూర్తి 22వ వర్ధంతిని స్థానిక సీపీఎం కార్యాలయంలో నేడు ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నారు. ఈ వర్ధంతి సభకు సీపీఎం జిల్లా, మండల, శాఖ నాయకులు, ప్రజా సంఘాల జిల్లా, మండల భాధ్యులు, వామపక్ష, ప్రజాతంత్ర వాదులు హజరై వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా కోరారు.

నా వ్యక్తిగత కేసు ఒకటి లేదు... అన్నీ తెలంగాణ ఉద్యమ కేసులే : ఎమ్మెల్యే

నవతెలంగాణ-చెన్నారావుపేట




వ్యక్తిగతంగా నాకు ఒక్క కేసు కూడా లేదని, అన్ని ఉద్యమంలో తెలంగాణ కొరకు కోట్లాడిన కేసులే అని, మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానానీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అమీనాబాద్‌లో క్లస్టర్ ఇంచార్జి బుర్రి తిరుపతి అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమ్మేళనం సమావేశానికిముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మండల అభివృద్ధిని అడ్డుకున్నది ఆనాటి పాలకులేనని ప్రతి చోటా అడ్డంబకులు సృష్టించి అసత్య ప్రసరాలు చేస్తున్నారాని మండి పడ్డారు. వేసవి కాలంలో కూడా చెరువులు నుండి ఈ ప్రాంతమంతా పచ్చదనంతో కళకళలాడుతుందని దానికి గల కారణం కేసీఆర్ పాలనని మనం గర్వంగా చెప్పుకోవాలన్నారు. తండాలకు, గ్రామాలకు సిసి రోడ్లు, బీటీ రోడ్లు నిర్మాణం చేపట్టి ఎక్కడ లేని అభివృద్ధి చేపట్టానన్నారు. పంట నష్టపరిహారం పార్టీలకతీతంగా ప్రతి రైతుకు ప్రతి ఎకరానికి అందిస్తున్నామనీ, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన మళ్లీ రానున్నది మన ప్రభుత్వమే మిగిలిన పనులను సకాలంలో పూర్తి చేసుకొని, మరోసారి నర్సంపేట గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని, నాయకులు, కార్యకర్తలు నాకు కుటుంబ సభ్యులతో సమానం. వారిపై నాకున్న ప్రేమ, ఆప్యాయత, వారితో నాకున్న అనుబంధం విడదియ్యరానిదనీ నిత్యం ప్రజల్లో ఉంటూ, క్రమశిక్షణ కలిగిన నాయకులకు గులాబీ జెండా అన్నివేల అండగా ఉంటుంది. ఆత్మీయ సమ్మేళనం మన భవిష్యత్తు కార్యచరణకు దిశానిర్దేశం చేస్తూ అందరిలో స్ఫూర్తి నింపుతుందని ఆశిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పత్తి నాయక్, ఎంపీపీ బాదావత్ విజేందర్, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ, ఎంపిగప్ఫార్, పిఎసిఎస్ చైర్మన్‌లు ముద్దసాని సత్యనారాయణ రెడ్డి, మురహరి రవి, క్లస్టర్ బాధ్యులు బాల్నే వెంకన్న, జున్ను తల రాంరెడ్డి, జక్క అశోక్ యాదవ్, చెన్నారెడ్డి, తోటి శ్రీనివాస్ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బేబక్క ఆశయాలను కొనసాగిద్దాం : పీవోడబ్ల్యూ

నవతెలంగాణ-కొత్తగూడ



చిన్న వయసు నుండే విప్లవోద్యమంలో అంచలంచెలుగా ఎదుగుతూ ఆదివాసి గిరిజన, బడుగు, బలహీన, పేద వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసిన బేబక్క ఆశయాలను కొనసాగిద్దామని ప్రగతిశీల మహిళా సంఘం పిఒడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆగబోయిన నర్సక్క పిలుపు నిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని న్యూడెమోక్రసీ పాలడుగుకృష్ణ స్మారక భవనంలో బేబక్క చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సక్క మాట్లాడుతూ సమాజంలో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలపై, మద్యపానం సారా పోరాటాలను, వరకట్నం పేరుతో మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి విప్లవ ప్రతిఘటన ఉద్యమంలో మహిళలకు పేద ప్రజలకు అండగా నిలిచారని కొనియాడారు. ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో అనేక నిర్బంధాలను ఎదుర్కొని దోపిడి పాలకవర్గ పార్టీలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతంచేస్తూ ఆదివాసి గూడాలను, గుంపులు, తండాలను తిరుగుతూ వారికి బాసటగా నిలిచారన్నారు.తన తమ్ముడైన పాలడుగు కృష్ణ హత్యకు గురైన అదేమీ పట్టించుకోకుండా గుండె నిబ్బరంతో విప్లవద్యమంలో నడిచి పేద ప్రజలకు పోడు భూములను పంచిన చరిత్ర బేబక్కదన్నారు. అనంతరం మండల కేంద్రంలో బేబక్క సంతాప సభల కరపత్రాలను ప్రజలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు బూర్క బుచ్చి రాములు, యాదగిరి యుగంధర్, గట్టి సురేందర్, పసునూరి రాజమల్లు, శ్రీశైలం, పూర్ణచందర్, రామచంద్రు, రాజేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



పంట నష్ట సర్వే పరిశీలించిన వ్యవసాయ అధికారి

రెండు రోజులలో సర్వే పూర్తి చేసి రైతుల వివరాలు అందజేయాలి


నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఇనుగుర్తి మండలం రైతు వేధిక యందు జిల్లా వ్యవసాయ అధికారి బి.చత్రు నాయక్ ఇనుగుర్తి మండల పంట నష్ట పరిరక్షక అధికారిగా హాజరై, కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న, వ్యవసాయ విస్తరణ అధికారి టి.మురళిలతో పంట నష్ట ఎన్యుమరేషన్ సర్వే మీద రివ్యూ మీటింగ్ తీసుకోవడం జరిగింది. రెండు రోజులలో మండలంలో జరిగినటువంటి పంట నష్ట పరిహార రైతుల జాబితాను తయారుచేసి జిల్లా అధికారులకు రిపోర్టును పంపియాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి సభ్యులు డాక్టర్ ఊకంటి యాకుబ్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న, వ్యవసాయ విస్తరణ అధికారి టి.మురళి పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

కలెక్టర్ శివలింగయ్య

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్



ప్రభుత్వ ఉద్యోగం చేసే ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పని సరి అని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న దాసరి మల్లేశం పదవి విరమణ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మల్లేశం సుదీర్ఘకాలం విధులునిర్వహించి నేడు పదవివిరమణ పొందడం సంతోషంగా ఉందన్నారు. ఆయన శేష జీవితం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి మన్సూర్ అలీ, యుగంధర్, ఏతేశం, మరియా, గంగా భవాని, యూనియన్ నాయకులు నాగరాజు, ఉస్మాన్, కోటయ్య, నర్సింహులు, సాయి కిరన్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై ఇంజనీరు అధికారుల విచారణ

తక్షణమే తొలగించాలని ఆదేశాలు... నోటీసులు జారీ...

నవతెలంగాణ-నర్సంపేట



'నవతెలంగాణ' ఎఫెక్ట్

ఎస్సారెస్పీ కాల్వపై అక్రమ నిర్మాణాలపై ఇంజనీరు అధికారులు విచారణ చేపట్టారు.'యధేశ్చగా ఎస్సారెస్పీ కాల్వ కబ్జా' అనే కథనం 'నవతెలంగాణ' దిన పత్రికలో ప్రచురితం కాగా సాగు నీటి పారుదల శాఖ ఇంజనీరు అధికారులు స్పందించారు. శుక్రవారం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సాల్మన్, డీఈ సంతోష్, ఏఈ కిరణ్మయి కాల్వను సందర్శించారు. కాల్వ ప్రదేశాన్ని కొలతలను చేసి పలు రకాల అక్రమ నిర్మాణాలను నిర్ధారించారు. వెంటనే కాల్వపై నిర్మాణాలను తొలగించాలని యాజమాని డాక్టర్ రాజారామ్‌కు చెప్పారు. కాల్వలను ఆక్రమించడం చట్ట రీత్యా నేరమని, వ్యవసాయేతర అవసరాలకు ఉపయోగించడానికి అనుమతులు తీసుకోవాలన్నారు.నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి తగు చర్యలు తీసుకుంటామని ఈఈ సాల్మన్ చెప్పారు. కాగా మండలంలోని రాములు నాయక్ తండ గ్రామ పంచాయతీ పరిధిలోని ఈ కట్టడాలకు ఇప్పటి వరకు ఎలాంటి అనుమతులు తీసుకోలేదని పంచాయతీ కార్యదర్శి చెప్పారు. ఈ మేరకు నోటీసులు జారీ చేశామన్నారు.

కవల తల్లులకు కేసీఆర్ కిట్‌ల అందజేత



నవతెలంగాణ-నర్సంపేట

కవల తల్లులకు కేసీఆర్ కిట్‌లను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అందజేశారు. శుక్రవారం జిల్లా ఆసుపత్రిలో దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన బొంత సారయ్య, సారమ్మ దంపతులకు కవల కూతురులు లలిత, రమా ఉన్నారు. ఈ ఇద్దరి కవలలకు యేడాది క్రితం ఒకే రోజు వివాహం అయింది. గర్భిణీలు అయిన వీరిద్దరు ప్రసూతి కోసం చేరారు. వైద్యులు ప్రసూతి చేశాక ఈ ఇద్దరు కవల సోదరీలకు శుక్రవారం మగ పిల్లలు జన్మించారు.ఈ అరుదైన ప్రసవం వైనం తెలుసుకొని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆసుపత్రిని సందర్శించారు. వీరి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు. కేసీఆర్ కిట్‌లను అందజేసి కవల తల్లులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రసూతి చేసిన ఆసుపత్రి వైద్యులకు, సిబ్బందిని అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి సూపరిండెంటెండ్ డాక్టర్ పీ.గోపాల్, రైతు సమన్వయ సమితి రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, తిమ్మంపేట సర్పంచ్ మోడెం సాగర్, గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

నూతన రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎంఎల్‌ఎలు

నవతెలంగాణ-మట్టెవాడ



వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఎంజిఎం సర్కిల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన స్వాగత్ స్పైసి మ్యాజిక్ మల్టీ క్యూసిన్ రెస్టారెంట్‌ను శుక్రవారం వరంగల్ తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలు నన్నపనేని నరేందర్, దాస్యం వినయ్ భాస్కర్, మేయర్ గుండు సుధారాణిలు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా యాజమానులు రాకేష్, రాజులకు శుభాకాంక్షలు తెలియజేసి వారి వ్యాపారం దిన దినాభివృద్ధి చెందాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ లక్ష్మి సురేందర్, షఫీ, తదితరుల పాల్గొన్నారు.

ఉద్యమ నిర్దేశకుడు జయశంకర్ సార్

మండల అభివద్ధి కమిటీ చైర్మన్ శర్మ

నవతెలంగాణ-పెద్దవంగర



ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమానికి సారధి కేసీఆర్ అయితే, నిర్దేశకుడు జయశంకర్ సార్ అని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డాక్టర్ సుంకరనేని నాగవాణి అన్నారు. జయశంకర్ విగ్రహ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోగోజు భద్రయ్య చారి ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు నాయకులు భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మన మధ్య లేకపోవడం దురదష్టకరమన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో జయశంకర్ సార్ విగ్రహం ఏర్పాటుకు విగ్రహ దాత తహాశీల్దార్ రమేష్ బాబు, స్టాండ్ దాత డాక్టర్ రవీందర్ రెడ్డిలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణుల సంఘం అధ్యక్షుడు తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, బీఆర్ఎస్ మండల నాయకులు శ్రీరామ్ సుధీర్, శ్రీరామ్ సంజయ్ కుమార్, ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్, సలహాదారు విశ్వనాధుల జ్ఞానేశ్వర చారి, డాక్టర్ వెంకటరామిరెడ్డి, పోలోజు సోంబ్రహ్మచారి, తేలుకుంట్ల నరేంద్రా చారి, బోగోజు వీరాచారి, ఉపేంద్ర చారి, గుగ్గిళ్ళ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ గోడపత్రికలు ఆవిష్కరణ


నవతెలంగాణ-బయ్యారం



భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) తెలంగాణ రాష్ట్ర రెండో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం మండలంలోని గంధంపల్లి గ్రామంలో గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాధంశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏప్రిల్ 2,3 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈమహాసభల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకుంటామని తెలిపారు. ఈ మహాసభల్లో వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, మాస నాయకులు అమితాబ్, ఐఎఫ్టియు జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆరెళ్ళి క్రిష్ణ, యం.శ్రీనివాస్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయు గంధంపల్లి ఏరియా కార్యదర్శి మాధంశెట్టి వెంకటరావు, ఏరియా నాయకులు లింగయ్య, జగన్, తుపాకుల లారయ్య, చల్లా రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఖానాపురం



విద్యుత్ మోటార్ రిపేర్ చేస్తూ విద్యుత్ షాక్ తలిగి వ్యక్తి మరణించిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై పిట్టల తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన అడ్డిచర్ల మల్లయ్య, తండ్రి లేట్ వెంకటయ్య నివాసంలోని నీళ్ల మోటార్ రిపేర్ చేస్తుండగా అనుకోకుండా విద్యుత్ షాక్ రావడంతో కింద పడిపోగా గమనించిన స్థానికులు నర్సంపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు.డాక్టర్ పరిశీలించి మరణించాడని ధ్రువీకరించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని కుమారుడు ఆడిచర్ల రాము ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అన్నదమ్ములపై తేనెటీగల దాడి

తప్పించుకునేందుకు ప్రయత్నించిన అన్న మృతి

నవతెలంగాణ-కొత్తగూడ



తేనెటీగల దాడిలో రైతు మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఎదుళ్ళపల్లి గ్రామానికి చెందిన కోన్ రెడ్డి సంజీవ(45), కోన్ రెడ్డి జనార్ధన్(42) ఇద్దరు అన్నదమ్ములు.వీరు ఇరువురు పొలం పనులకు వెళ్లారు. ఈ క్రమంలో తేనెటీగలు దాడిచేశాయి. తేనెటీగల దాడి నుండి తప్పించుకునేందుకు సమీపంలోని వ్యవసాయ బావిలో అన్నదమ్ములు దూకారు. అన్న కోన్ రెడ్డి సంజీవకు ఈత రాకపోవడంతో మృతి చెందాడు. ఈత వచ్చిన తమ్ముడు జనార్దన్ ప్రాణాలతో స్వల్ప గాయలతో బయటపడ్డాడు. కోన్ రెడ్డి సంజీవ మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. సంఘటన ప్రదేశాన్ని సందర్శించిన ఎస్సై నగేష్ తగిన వివరాలు సేకరించి మృతుడి భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని గూడూరు ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు తెలిపారు.

వరంగల్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి



నవతెలంగాణ-వరంగల్

ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని ఎంఎస్‌పీ జిల్లా కోఆర్డినేటర్ బిర్రు మహేందర్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎస్పీ వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంద కుమార్ హాజరై మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును అమలు చేస్తామని చెప్పి కేంద్రంలో బీజేపీ 9 ఏళ్లు అయినా వర్గీకరణను అమలు చేయకుండా మాదిగలను మోసం చేస్తుందని మండపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ వరంగల్ జిల్లా కన్వీనర్ కట్ల రాజశేఖర్, ఎం ఎస్పీ నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ కల్లపెల్లి ప్రణయ్ దీప్, రాష్ట్ర నేత కందికట్ల విజయ్, వరంగల్ తూర్పు ఇంచార్జి ఈర్ల కుమార్, ఎంఎస్పీ నాయకులు తడుగుల విజయ్, మాసాని గోపాల్, కలకోట గిరి, కోట రాజు, అశోక్,బిర్రు గోపాల్, గంగారపు మల్లన్న తదితరులు పాల్గొన్నారు.


అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక




ఇబ్బందులకు గురిచేస్తున్న తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది

బాధితుడు షేక్ రాజ్ మహమ్మద్

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలో రోజుకో కొత్త పేపర్ సృష్టిస్తూ తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తున్నారని మహాదేవపూర్ మండలం కాలేశ్వరం గ్రామానికి చెందిన షేక్ రాజ్ మహమ్మద్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని పూసుకుపల్లి శివారులోని 51/16 సర్వే నంబరులోని భూమిని తమ నాన్నకు జీవనోపాధికి 1979 లో ప్రభుత్వం ఇచ్చిన భూమి విరాసత్‌గా ఉండగా తనకు వచ్చిందన్నారు. భూముకి సంబంధించి పాత డాక్యుమెంటు,లింకు డాక్యుమెంటులో 51/16 సర్వేనంబరు ఉందని అన్నారు. ప్రస్తుతం ధరనిలో తప్పు దొర్లి 51/22 గా ఉందని, విరాసత్‌గా తెలంగాణ ప్రభుత్వం ద్వారా 14-05-2020లో పాస్ బుక్ కూడా వచ్చిందని అన్నారు. తహసీల్దార్, ఆర్ఐ,సర్వేయర్‌లు కలిసి పరిశీలించి భూమికి సంబంధించి మోఖా పంచనామాతోపాటు ధరనిలో తప్పు దొర్లిందని లిఖితపూర్వకంగా ఇచ్చారని అన్నారు. తన భూమి పక్కన మరో వ్యక్తికి 51/15 సర్వేనంబరులో భూమి ఉందని ఇదే కాకుండా 51/16 సర్వే నంబరులో వారికి కూడా భూమి ఉందని తాసిల్దార్ తప్పుడు పత్రాలు వ్రాసి ఇచ్చారని అన్నారు. గతంలో ఉన్న తాసిల్దార్ 51/16 సర్వే నెంబర్‌కు గల అన్ని పత్రాలను ఇచ్చారని ఇదే విషయాన్ని ప్రస్తుత తహసీల్దార్ కు తెలిపామన్నారు. ఇదే కాకుండా ఒకే సర్వే నెంబర్ పై మరో వ్యక్తికి మోక పంచనామా ఇవ్వడంతో తన భూమిని ఆక్రమించుకునేందుకు కాళేశ్వరం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మరో ఇద్దరు నాయకులతో కలిసి తన భూమిలో ఉన్న రేకుల షెడ్డును పీకేసేందుకు యత్నిస్తున్నారన్నారు. సంబంధిత అధికారులు 51/16 సర్వే నెంబర్లు అక్రమంగా తన భూమిని కబ్జా చేసే వారి పేరుమీద ఉన్నట్లు తప్పుడు పత్రాలు జారీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం గ్రామానికి చెందిన అధికార పార్టీకి చెందిన ఇద్దరు నాయకులు రెవెన్యూ శాఖలో పనిచేసే ఓ కింది స్థాయి ఉద్యోగి సహకారంతో అక్రమార్కుడు తప్పుడు పత్రాలు సృష్టిస్తున్నాడని ఆరోపించారు. ఉన్నతస్థాయి అధికారులు స్పందించి న్యాయం చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు.



విద్యార్థులకు ఆత్మీయ వీడుకోలు

నవతెలంగాణ-వేలేరు

జెడ్పిహెచెస్ మల్లికుదుర్ల 10 వ తరగతి విద్యార్థులకు తమ జూనియర్ విద్యార్థులు హెచ్ ఎం దుర్గాభవాని అద్యక్షతన ఆత్మీయ వీడుకోలు తెలిపారు. అనంతరం పదిపరీక్ష వ్రాయబోతున్న విద్యార్థులకు మల్లికార్జున ఫర్టిలైజర్ యాజమని బొజ్జ రాజు, మల్లికార్జున్ యాదవ్ , తన స్వంత ఖర్చులతో ప్యాడ్స్, పెన్స్, తదితర వస్తువులను వితరణ చేసారు. ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ నేను చిన్నప్పుడు మల్లికుదుర్ల స్కూల్ లోనే చదువుకున్నానని స్కూలుకు ఏదో ఒకటి చేయాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు మంచిగా చదివి మల్లికుదుర్ల స్కూలుకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. హెచ్ ఎం దుర్గా భవాని మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చాడ సరిత , గ్రామ సర్పంచ్ గోదల రాజిరెడ్డి, ఉప సర్పంచ్ గోవింద సురేష్.ఎంపీటీసీ బాల్యే వెంకటేశ్వర్లు, ఉపాద్యాయులు, పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-గణపురం

కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి. లక్ష్మారెడ్డి పల్లి ఉపసర్పంచ్ మొలుగూరి రాజు, ఎంపీటీసీ సరస్వతి అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మారెడ్డి పల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ హరి చంద్రారెడ్డి, పంచాయతీ సెక్రెటరీ పారనంది సరిత, కంటి వెలుగు టీం డాక్టర్ గీత, ఆప్తలిమిక్ రవళి, ఏఎన్ఎం పార్వతి, డిఇఓలు నవ్య, రాజేందర్, అంగన్వాడి టీచర్ కోమల దేవి, సీఏ సునీత. ఆశా వర్కర్స్ వసంత, జమున, విమల, శ్రీలత, రాణి, వార్డు మెంబర్స్ శరత్ బాబు, కాంతాల సుజాత వీరమళ్ల అనూష తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోషణ్ పక్షం సంబరాలు

సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం : సీడీపీఓ

నవతెలంగాణ -తాడ్వాయి

ప్రతి తల్లి బిడ్డ సంపూర్ణ ఆరోగ్యమే ఐసిడిఎస్ లక్ష్యమని ఐసీడీఎస్ తాడ్వాయి ప్రాజెక్టు అధికారి సిడిపిఓ మల్లీశ్వరి అన్నారు. మండల పరిధి పంభాపూర్ సెక్టర్ పరిధిలోని నర్సాపూర్-2 అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్షం సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి కేంద్రం ఆవరణలో చిరు ధాన్యాలతో వేసిన ఐసిడిఎస్ లోగో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సిడిపిఓ మల్లీశ్వరి పాల్గొని మాట్లాడుతూ అందరూ చిరుధాన్యాలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రజలెవరూ పిల్లలు, మహిళలు పోషణాలోపం లేకుండా ఆరోగ్యవంతంగా ఉండేందుకు అందరూ సహకరించాలన్నారు. అనంతరం. చిరుధాన్యాలు గురించి పిల్లలకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. సూపర్వైజర్ శారద, పోషణ అభియాన్ శ్రావణి, అంగన్వాడి టీచర్లు కురెందుల సమ్మక్క, రమా, సమ్మక్క, సరిత, నిర్మల, శ్రీకళ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : చిరుధాన్యాలతోనే పరిపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని స్థానిక సర్పంచి బైరి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గోవిందాపూర్ గ్రామంలోని అంగన్వాడీ



కేంద్రంలో శుక్రవారం పోషణ పక్షం ను పురస్కరించుకొని ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చిరుధాన్యాల ఆవశ్యకతను వివరించారు. పాఠశాల ఉపాధ్యాయురాలు రజిత, అంగన్వాడి టీచర్ సులోచన, బాలింతలు, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహాదేవపూర్ మండలంలోని ఎలికేశ్వరం గ్రామంలో శుక్రవారం చిరుధాన్యాలపై అంగన్వాడి కేంద్రానికి వచ్చే బాలింతలకు, గర్భిణులకు అంగన్వాడి సూపర్వైజర్ రామాదేవి అవగాహన కల్పించారు. పోషకాలతో కూడినఆరపదార్థాలు అందించాలని ఆమె కోరారు. సర్పంచి ఇమ్మిడిశెట్టి మల్లక్క, ఉప సర్పంచ్ సమ్మయ్య, గ్రామ కార్యదర్శి బల్ల సజన్, అంగన్వాడి టీచర్ సునీత, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : మండల కేంద్రమైన తాడిచెర్లలో గ్రామపంచాయితిలో అంగన్‌వాడి టీచర్లు జయప్రద, అరుణ, విజయ, వెంకటమ్మా వెంకట నర్సమ్మ, వెంకట నారమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా పోషన్ పక్వాడ్ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ సరస్వతి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు నిత్యం పోషకాహారం తీసుకోవాలని సూచించారు. చిన్నారులకు హ్యాండ్ వాచ్, అక్షరబ్యాసం కార్యక్రమాలు నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ సుంకరి సత్తయ్య, వార్డు సభ్యులు బండి స్వామి,సది, తదితరులు పాల్గొన్నారు.

గణపురం : చిరుధాన్యాలతో చేసిన వంటలు తినడం వల్ల బాలింతలు, గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉంటారని గణపురం అంగన్‌వాడి సూపర్వైజర్ లక్ష్మీ అన్నారు. శుక్రవారం మండలంలోని బుర్రకాయలగూడెంలో పోషణ పఖ్వాడ్ కార్యక్రమం సర్పంచ్ కాలియా రజిత బాబు. అద్యక్షతన జరిగింది, అంగన్‌వాడీ టీచర్లు చిరుదాన్యలతో చేసిన వంట చేసి ప్రదర్శించారు. అంగన్వాడి టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు

మండలంలో పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

మండల విద్యాధికారి చిలువేరు సురేందర్

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రములోని ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్), మండలంలోని చెల్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నుండి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాధికారి చిలువేరు సురేందర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని చెల్పూర్ పరీక్షా కేంద్రంలో 166 విద్యార్థినీ విద్యార్థులు, మోడల్ స్కూలు పరీక్షా కేంద్రంలో 219 విద్యార్థులని కేటా యించామని బాలురు 142, బాలికలు 263 మొత్తం 405 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు హాజరుకాను న్నారని ఎంఈఓ సురేందర్ వివరించారు. పరీక్షా కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో పరీక్ష సమయం స్పూర్తి అ య్యేవరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, సమీపం లోని జిరాక్స్ సెంటర్లు, షాపులు మూసి వేసే విధంగా ఆదేశాలు ఇచ్చామని పేర్కొన్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు వైద్య ఆరోగ్యశాఖ, స్థానిక గ్రామపంచాయతీ, పోలీస్‌శాఖ ,పోస్టల్ శాఖ సహకారాన్ని తీసుకోనున్నట్టు వివరించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన ఫర్నిచర్, విద్యుత్, త్రాగునీరు, టాయిలెట్‌లు, తదితర మౌలిక వసతులు కల్పించామని, పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు వ్రాయాలని వారు కోరారు.

బదిలీలు,ప్రమోషన్లు చేపట్టాలి :డీటీఎఫ్

నవతెలంగాణ-సుబేదారి

డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాస్ అధ్యక్షతన హనుమకొండ డిటిఎఫ్ కార్యాలయంలో జరిగినది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి , అధ్యాపక జ్వాల ప్రధాన సంపాదకులు డాక్టర్ ఎం గంగాధర్,రాష్ట్ర కార్యదర్శి ఎ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు లేక, పాఠశాలల్లో ఖాళీ పోస్టులు నింపకుండా అలానే కొనసాగుతూ విద్యావ్యవస్థ కుంటుపడిపోయిందని, బదిలీలు, ప్రమోషన్లకు షెడ్యూల్ ప్రకటించినప్పటికీ కోర్టులో స్టే ఉండడంతో ఆగిపోయాయని, ప్రభుత్వమే బాధ్యత వహించి కోర్టు స్టేను ఎత్తి వేయించి బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. అధ్యాపక జ్వాల ప్రధాన సంపాదకులు డాక్టర్ ఎం గంగాధర్ మాట్లాడుతూ కొన్ని నెలలుగా పెండింగ్ బిల్లులు చెల్లించాలని, ప్రతినెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అన్ని పాఠశాలల్లోని ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు డీఎస్సీ నిర్వహించాలని అన్నారు. డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుదర్శనం,రాష్ట్ర కౌన్సిలర్ ఎ.సంజీవరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు బి.అంజనీదేవి,ఎన్. సుభాషిణి, డి.రమేష్, సి.హెచ్.అశోక్ లు పాల్గొన్నారు.

సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

శ్రీవల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. హన్మకొండ భీమారం పలివెల్పుల గ్రామంలో గత సంవత్సరం ప్రారంభించిన శ్రీవల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర దేవాలయ ప్రథమ వార్షికోత్సవలలో భాగంగా ఆలయ నిర్వాహకులు గాదరబోయిన రాజు యాదవ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ ఆలయాన్ని సంవత్సరం కింద ప్రారంభించామని, నేటితో సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తన సొంత ఖర్చులతో గుడి నిర్వహణ చేపట్టామని ఆయన తెలిపారు.

ఉపసర్పంచ్ చేయూత

నవతెలంగాణ - శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు బాసని సమ్మయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. గురువారం బాధిత కుటుంబాన్ని స్థానిక ఉప సర్పంచ్ ధైనంపల్లి సుమన్ సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలి యజేశారు. 50 కిలోల సన్నబియ్యాన్ని అందించి చేయూతనిచ్చారు. ఆయన వెంట నాయకులు మారపల్లి మోహన్, ధైనంపల్లి పాపయ్య, కరణ్ బాబు, రాజు, బత్తుల కార్తీక్ పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని రాపెల్లికోట గ్రామంలో బొగ్గుల భాస్కర్ అనే నిరుపేద రైతు ఇల్లు ఇటీవల కాలిపోయింది. విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఛైర్మెన్ అయిలి మారుతి జయశంకర్ డిస్ట్రిక్ట్ ఇంఛార్జి సంబరతి పోచన్న కలిసి శుక్రవారం నిత్యావసర సరుకులు, కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అలాగే అనారోగ్యంతో ఓలపు చక్రవర్తి బల్ల చంద్రయ్య, వేల్పుల సమ్మయ్య భార్య సాధనకు కరోనా వల్ల గతసంవత్సరంచనిపోగా మమ్మద్ ఖాన్ భార్య అజ్మత్ బేగంకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి బల్లా సంతోష్ ముదిరాజ్, సంఘం జిల్లా యూత్ నాయకులు సల్ల శంకర్ ముదిరాజ్, కుల సంఘం అధ్యక్షులు, నాయకులు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

చల్లా నారాయణరెడ్డి పరామర్శ

నవతెలంగాణ- కాటారం

మండలంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి పరామర్శించారు. జాదరావుపేట గ్రామపంచాయతీ లోని గూడూరు గ్రామ గ్రామానికి చెందిన తూండ్ల రాజయ్య ఇటీవల మృతి చెందగా శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆదివారంపేట గ్రామానికి చెందిన చీర్ల రామక్క అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. గూడూర్, ఆదివారంపేట గ్రామాల్లో బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు అయిత లచ్చిరెడ్డి, ఎంపీటీసీ పొట్ల ఎల్లయ్య కాటారం సింగిల్ విండో డైరెక్టర్ బండి రమేష్, కంకణాల దామోదర్ తదితరులు ఉన్నారు.



సీపీఆర్ పై అవగాహన

నవతెలంగాన - కన్నాయిగూడెం

తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అభినవ్,డాక్టర్ మౌనిక, ఆధ్వర్యంలో, సీపీఆర్,పై శిక్షణ, అవగాహన కల్పించారు. డాక్టర్ అభినవ్,మౌనిక పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు, సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భాదితుడికి హదయా స్పందనలు ఆగిపోయినపోపుడు భాదితుడి ఛాతిపై రెండు చేతులతో రెండు, మూడు నిమిషాల, నొక్కలని,దీనితో హృదయ స్పందనలు యధావిధిగా కొనసాగే అవకాశం ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నామ కరం చందుగాంధీ,ఎంపీపీ సమ్మక్క, వైస్ ఎంపీపీ బొల్లే భాస్కర్,తహసీల్దార్ బైరి విరస్వామి ,ఎంపీడీఓ పణి చంద్ర సర్పంచులు, కార్యదర్శులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, సిబ్బంది, ఏఎన్ఎం, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి : సర్పంచ్

నవతెలంగాన-కన్నాయిగూడెం

బుట్టయిగూడెం గ్రామ పంచాయితిలో కంటి వెలుగు కార్యక్రమం సర్పంచ్ పద్మ ఆధ్వర్యంలో ప్రాంభించారు. 17 సంవత్సరాలు దాటిన ప్రతి పౌరుడు ఉచిత కంటి పరీక్షలు చేయించు కోవాలని అన్నారు. బుట్టయిగూడెం గ్రామంలో కంటి పరీక్షలు వారం రోజుల పాటు చేస్తారని ఆమె అన్నారు.అలాగే కంటి పరీక్ష అనంతరం అవసరమైతే కంటి అద్దాలు కూడా ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జనాగం సమ్మక్క, డాక్టర్ సుజాత, ఆప్తలాజిస్ట్ భాగ్య పంచాయతీ కార్యదర్శి అబ్బు ప్రవీణ్, డేటా ఎంట్రీ ఆపరేటర్ శ్రీలత, ఏ ఎన్ ఎం ఊర్మిల,ఆశవర్కర్స్ రమాదేవి,(శీలత, రమాదేవి, బీఆర్ఎస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు మావూరి వెంకటయ్య, బీఆర్ఎస్ సినియర్ నాయకుడు చిన్నికష్ణ, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది,గ్రామస్తులు,పాల్గొన్నారు.



ఘనంగా వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని బీరెల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. జడ్.పి.హెచ్.ఎస్ బీరెల్లి ప్రధానోపాధ్యాయులు అబ్బర్ల సత్తయ్య హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నతమైన ఆశయాలు ఎంచుకోవాలని, వాటి సాధన కోసం కృషి చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి 10/10 జీపీఏ సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ బాసాని అశోక్, ఉపాధ్యాయులు వీలేటి వెంకన్న, నరేందర్, బి రాజు, బత్తుల సతీష్ కుమార్, బోయిని రాజయ్య, ఎండి రహీం, తదితరులు పాల్గొన్నారు.



మిత్రుడికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని చిన్నతుండ్ల గ్రామానికి చెందిన సూద మల్ల రంగయ్య ఇటీవల అనారోగ్యంతో మతి చెందాడు. చిన్నతుండ్ల గ్రామంలో శుక్రవారం దశదిన కర్మ సందర్భంగా మేమున్నా మంటూ1991-1992 బ్యాచ్‌కు చెందిన తోటి స్నేహితులు రంగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. రంగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు రూ. 11 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పులిగంటి మమత నరసయ్య మతి చెందిన స్నేహితుని కుటుంబానికి తోటి స్నేహితులు ఆర్థిక సాయం అందించడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం సభ్యులు బ్రిలియంట్ హై స్కూల్ కరస్పాండెంట్ వాలా శశిధర్ రావు, బానోతు కిషన్ నాయక్. బండారి సంపత్ కుమార్, ఆశ్రిత గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు కుక్కడపు వెంకటేశ్వర్లు, అక్కల నారాయణ, పెరమాండ్ల శ్రీనివాస్ పరిష వేన బాలయ్య, గుంటుకు తిరుపతి, పులి అంజిరెడ్డి, గోనె రాజేశ్వరరావు తోపాటు 22 మంది మిత్రులు పాల్గొన్నారు.

రాజకీయ కక్షతోనే రాహుల్‌గాంధీపై వేటు

కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా

పార్లమెంటులో అక్రమాలపై చర్చించాలని పట్టుబడితే రాహుల్‌పై రాజకీయ కక్షతో అనర్హత వేటు కేంద్ర బీజేపీ ప్రభుత్వం వేసిందని కరీంనగర్ మాజీ ఎంపీ, పీసీసీ ప్రతినిధి పొన్నం ప్రభాకర్ అన్నారు. హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ప్రభాకర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర తర్వాతా ఆ అంశం ప్రజల దగ్గరికి తీసుకెళ్లాలనిదేశ వ్యాప్తంగా హాత్ సే హాత్ జోడో



యాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజా సొమ్ము దోపిడీపై రాహుల్ ప్రశ్నకు సమాధానం చెప్పలేక అణిచివేసే ప్రయత్నం మోడీ మొదలు పెట్టారన్నారు. ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకు, నిజాలు మాట్లాడే వారి నోరు మూయించేందుకు పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసారన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డి నేటర్ నమిండ్ల శ్రీనివాస్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, ఏఐసిసి మాజీ ప్రధాన కార్యదర్శి బక్క జడ్సన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, ఎస్‌సి డిపార్టుమెంటు జిల్లా చైర్మన్ డాక్టర్ ఎ రామకృష్ణ, డివిజన్ అధ్యక్షులు, జిల్లా నగర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు పూర్తయిన ఏర్పాట్లు

ఎంఈఓ కోడెపాక రఘుపతి

నవతెలంగాణ-చిట్యాల

జయశంకర్ భూపాలపల్లి లోని చిట్యాల. టేకుమట్ల మండలాలలో ఏప్రిల్ 3 నుండి జరుగు పదో తరగతి పరీక్షలు నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు పూర్తి ఏర్పాట్లు చేసినట్టు మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి తెలిపారు. చిట్యాల మండలంలో రెండు సెంటర్లు జడ్పీహెచ్ఎస్ చిట్యాల 161, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 150 మొత్తం 341 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. టేకుమట్ల మండలంలో ఒక సెంటరు, జడ్పిహెచ్ఎస్ టేకుమట్ల 150 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. చిట్యాల మండలంలో 19, టేకుమట్ల మండలంలో 9 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. ప్రతి సెంటర్లో సీసీ కెమెరాలు అమకర్చామన్నారు. విద్యార్థులకు పూర్తి



స్థాయిలో సదుపాయాలు కల్పించామని తెలిపారు. విద్యార్థులు పరీక్షకు గంట ముందు సెంటర్ కు రావాలనీ అన్నారు. సెల్ ఫోన్స్ సెంటర్ లోనికి అనుమతించబడవని చెప్పారు. సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. రోడ్లపై, షాపుల ముందు గుంపులు గుంపులుగా ఉండరాదని అన్నారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి ఆటంకాలు కల్గకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని మండల విద్యాధికారి కోడేపాక రఘుపతి సూచించారు.



'ఉద్యోగ విరమణ తప్పనిసరి'

నవతెలంగాణ-హనుమకొండ

ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిసరి అని ఆంటిసి వరంగల్ వన్ డిపో మేనేజర్ శ్రీనివాసరావు అన్నారు. హనుమకొండలోని వరంగల్ వన్ డిపోలో శుక్రవారం పలు విభాగాలలో పనిచేసే ఐదుగురు ఉద్యోగులు పదవీ విరమణ చేశారు. వారిని డిపో మేనేజర్ శ్రీనివాసరావు ఘనంగా సత్కరించి మాట్లాడారు. ఈరోజు రిటైర్ అవుతున్న ఉద్యోగులు సంస్థలో 40 సంవత్సరాలు సేవలందించారని అన్నారు. సంస్థ నుండి వారికి వచ్చే ఆర్థిక లావాదేవీలను సకాలంలో అందించేటందుకు ప్రయత్నిస్తానని అన్నారు. ట్రాఫిక్ మేనేజర్ భవాని, రాజేశ్వరరావు, ఎం ఎఫ్.. శ్రీనివాస్, ఏ డి సి వీరన్న తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.



భూమి పూజ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

గౌడ కులస్తుల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణం కోసం శుక్రవారం కోతుల నడుమ గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్మించుటకు భూమి పూజ కార్యక్రమం సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ ,గౌడ సంఘం అధ్యక్షులు పోశాల భాస్కర్ గౌడ్, భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యక్షులు శ్రీపతి సంపత్ గౌడ్, ఉపసర్పంచ్ గోపగోని తిరుపతి గౌడ్, ఎంపిటిసి చెవుల కొమరయ్య, డైరెక్టర్ లు శ్రీపతి బిక్షపతి గౌడ్, శ్రీపతి తిరుపతి గౌడ్, గోపగాన్ రాజ గౌడ్, శ్రీపతి మొగిలి గౌడ్, గణ బోయిన రవి గౌడ్, టి రమేష్ గౌడ్, శ్రీపతి రాజయ్య గౌడ్ ,పోసాల వెంకట స్వామిగౌడ్, శ్రీపతి రాజ కొమురయ్య గౌడ్, పోశాల రామనాథం గౌడ్, పి సంపత్ గౌడ్, అన్ని కుల సంఘాల నాయకులు, వార్డు మెంబర్లు, మహిళలు, పాల్గొన్నారు.

సీఐని సన్మానించిన ప్రజాప్రతినిధులు


నవతెలంగాణ-గణపురం



చిట్యాల సిఐగా బాధ్యతలు స్వీకరించి మొట్టమొదటిసారిగా గణపురం పోలీస్ స్టేషన్కు వచ్చిన సీఐ వేణు చందర్ ను శుక్రవారం మండలంలోని ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు, గణపురం చెల్పూర్ సర్పంచులు నారగాని.దేవేందర్ గౌడ్, నడిపేల్లి మధుసూదన్ రావు, సొసైటీ చైర్మన్ పూర్ణచంద్రారెడ్డి, ఎంపీటీసీలు మోటపోతుల శివశంకర్ గౌడ్, మంద అశోక్ రెడ్డి, ఘనపూర్ ఉపసర్పంచ్ పోతర్ల అశోక్ యాదవ్ టిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గుర్రం తిరుపతి గౌడ్, మండల అధికార ప్రతినిధి మోతే కరుణాకర్ రెడ్డి బోయినీ సాంబయ్య ముదిరాజ్, మండల యూత్ నాయకులు సల్వాది సురేష్, దాసరి రవీందర్, అయిత రమేష్ పాల్గొన్నారు.

భూ ఆక్రమణపై ఫిర్యాదు

నవతెలంగాణ - శాయంపేట



మండల కేంద్రంలోని శాయంపేట, మైలారం వెళ్లే దారిలోని కనకదుర్గమ్మ ఆలయ భూమిని చుట్టుపక్కల రైతులు ఆక్రమణకు గురి చేశారని, గుడికి హద్దులు కేటాయించాలని శుక్రవారం లోకాయుక్తలో తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి వంగరి సాంబ య్య ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 45/5 లో కనకదుర్గమ్మ ఆలయం 600 సంవత్సరాల క్రితం నుండి ఉందని, ఆ భూమి ప్రభుత్వ భూమిగా రెవెన్యూ రికార్డుల్లో నమోదయినట్లు తెలిపారు. ఆ భూమి కబ్జాకు గురైందని సంబం ధిత రెవెన్యూ అధికారులకు, శాయంపేట గ్రామసభలో పలుమార్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని మండి పడ్డారు. గతంలో మహా వైభవంగా ఉత్సవాలు జరిగేవని, అలాంటి గుడికి దారి లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆక్రమణకు గురైన భూమిని సర్వే చేసి, హద్దులు ఏర్పాటు చేసి కబ్జాదారు లపై చర్యలు తీసుకోవాలని లోకాయుక్త జస్టిస్ కు ఫిర్యాదు చేసినట్లు సాంబయ్య తెలిపారు.



బొడ్రాయి ప్రతిష్టాపనకు భూమి పూజ

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాంపూర్ బొడ్రాయి ప్రతిష్టాపనకు శుక్రవారం బొడ్రాయి కమిటీ అధ్యక్షుడు ఈదునూరి వెంకట పాపి రెడ్డి చేతుల మీదిగా భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఏజెన్సీ మండలంలో గిరిజనేతర ప్రాంతంగా గుర్తింపు ఉన్న రాంపూర్ ప్రాంత ప్రజలు తాత ముత్తాతల కాలం నుంచి అందరూ ఎంతో అన్యోన్యంగా కలిసిమెలిసి జీవించారు. కొంతకాలంగా గిరిజనేతర్లు ఇక్కడ ఉండకూడదని ఇల్లు కట్టుకోకూడదని భూములు కొనకూడదని నోటీసులు పంపుతూ బెదిరింపులకు దిగుతూ వారి నుండి సొమ్ము రాబడుతున్నారు. దీంతో రాంపూర్ ఏరియా వాసులు గిరిజనేతర ప్రాంతంగా ఈ ఏరియాను ప్రత్యేక పంచాయతీగా ఏర్పడితే ఎలాంటి ఆటంకాలు ఉండవని ప్రయత్నాలు ప్రారంభించారు. రాంపూర్ కొత్తగా బొడ్రాయి ప్రతిష్టించాలని ఆలోచన చేశారు. దీంతో బొడ్రాయి శంకుస్థాపన కార్యక్రమం కోసం భూమి పూజ చేశారు. మే 5వ తేదీ నుండి 8వతేదీ వరకు బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించనున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, మెహర్ బ్రదర్స్ సతీష్ కుమార్ సుధీర్ కుమార్ , ఇరుగుపైడి, సెగ్గోజు రవీంద్ర చారి, ఉపేంద్ర చారి, బజారు శ్యాంప్రసాద్, సామ రవణమ్మ,గండికోట సమ్మయ్య, సుధాకర్ గౌడ్, మద్ది అనంతరెడ్డి, సురేందర్, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.







పదికి పదితో పాఠశాల ప్రతిష్ట పెంచాలి

నవతెలంగాణ-మంగపేట

ఏప్రిల్ 3 నుండి ప్రారంభమయ్యే పదోతరగతి పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు పదికి పది జీపీఏ సాధించి ప్రతిష్ట పెంచాలని మంగపేట జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాద్యాయురాలు పొదెం మేనక, ఎస్ఎంసీ చైర్మన్ ధీగొండ నర్సింగరావు, వక్తలు అన్నారు. శుక్రవారం పాటశాలలోని పదోతరగతి విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వక్తలు, ఉపాద్యాయులు మాట్లాడారు. పదోతరగతి విద్యార్థులు పరీక్షల్లో పదికి పది జీపీఏతో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలన్నారు. క్రాంతి, నజీమ్ అత్తార్, శివకుమార్, శ్రీనివాస్, గణేష్, మధురి, పద్మావతి, ఏ. వెంకటేశ్వర్లు, జె. వెంకటేశ్వర్లు, పి.నాగేశ్వరరావు, ఎస్.సతీష్, ఎం.నర్సింహారావు పాల్గొన్నారు.

స్టేషనరీ గిఫ్ట్ అందజేత

నవతెలంగాణ-గోవిందరావుపేట

పదవ తరగతి విద్యార్థులకు పూర్వ విద్యార్థి కాట్రగడ్డ సతీష్ కుమార్ స్టేషనరీ మెటీరియల్ గిఫ్ట్‌గా ఇచ్చి ప్రోత్సహించారు. శుక్రవారం మండలంలోని పస్రా జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్నులు స్కేల్ పెన్సిల్ తదితర స్టేషనరీ వస్తువులను పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు సూడి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా సతీష్ పంపిణీ చేశారు. 100శాతం ఫలితాలు సాధించి 10/10 జీపీ ఏ సాధించాలని అన్నారు. విద్యార్థులకు పరీక్షలకు స్టేషనరీ గిఫ్ట్ గా అందించిన కాట్రగడ్డ సతీష్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి గోంది దివాకర్ తో పాటు ఉపాధ్యాయ బందం పేరెంట్స్ కమిటీ విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

కూలి రూ.15 పెరిగింది.?

నేటి నుంచే అమలు

మండలంలో 20,627 కూలీలకు లబ్ది

నవతెలంగాణ-మల్హార్‌రావు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు ఈ వేసవి నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరం నుంచే వేతనం రూ.15 పెరగనుందని తెలిసింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు కేంద్రము జారీ చేసింది.ఈ ఉత్తర్వుల ప్రకారం ఏప్రిల్ 1వ తేదీ, నేటి నుంచి పెరిగిన వేతనాలు కూలీలకు అందజేయనున్నారు.ఇప్పటి వరకు ఒక్కొక్క కూలికి రూ.257 చెల్లిస్తుండగా ఇక నుంచి రూ.272 అవుతుంది.ఈ నిర్ణయంతో మండలంలో 20,627 కూలీలకు లబ్ధి చేకూరనుంది.అయితే ఏటా కూలీలకు అందించే వేసవిభత్యంపై మాత్రం ప్రకటించకపోవడం గమనార్హం. ఉపాధిహామీ పథకం నిర్వాహణలో కేంద్ర ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొచ్చింది.ఇప్పటికే సాఫ్ట్ వేర్ ను పూర్తిగా ఆధీనంలోకి తీసుకున్న కేంద్రం పని దినాల లక్ష్యాల కేటాయింపులను కూడా పర్యవేక్షిస్తోందీ. కూలీల సంఖ్య ఆధారంగా గ్రామం బ్లాక్ మండలం, జిల్లాకు పని దినాల లక్ష్యాలను నిర్దేశిస్తోంది.గతంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి వచ్చిన పని దినాల లక్ష్యాలను కొంత మేర పెంచుతూ జిల్లాలకు ప్రత్యేక లక్ష్యాలను ఇచ్చేది.కానీ కొత్త సాఫ్ట్ వేర్ రావడంతో కేంద్రము సూచనలే అమలవుతున్నాయి.

వేసవి భత్యం అందించాలి

కూలీలకు వేతనాలు పెంచిన ప్రభుత్వం ఈ ఏడాది కూడా వేసవి భత్యం విషయాన్ని వెల్లడించలేదు.ఏటా రాష్ట్ర ప్రభుత్వం కూలీలకు ప్రత్యేకంగా వేసవి భత్యం చెల్లించేది.గతేడాది నుంచి కూడా ఇది రద్దయింది.ఈ సరైన వస్తోందని కూలీలు ఆశగా ఎదురు చూస్తుండగా అటు కేంద్రము, ఇటు రాష్ట్రం ఇప్పటివరకు ప్రకటన చేయలేదు.ఇప్పటికైన వేసవి భత్యం చెల్లించాలి.

- అక్కల బాపు వ్యవసాయ కూలి సంఘం నాయకుడు

ఎల్ఓసి అందజేత

నవతెలంగాణ-మల్హార్‌రావు

మండల కేంద్రమైన తాడిచేర్ల గ్రామానికి చెందిన నీలం రవళి ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసు పత్రిలో చికిత్స పొందుతోంది. వైద్య ఖర్చుల సహాయం కోసం మంథని ఎమ్మెల్యే శ్రీదర్ బాబును అశ్రయించగా ప్రభుత్వం నుంచి రూ.1.50 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించగా బాధిత కుటుంబానికి ఆస్పత్రికి వెళ్లి ఎమ్మెల్యే సహాయకులు నాగరాజు బాధితుని కుటుంబ సభ్యులకు అందజేజేశారు.

బాధిత కుటుంబానికి అండగా 'చల్లా'

నవతెలంగాణ-మలహార్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్లలో ఇటీవల అనారో గ్యంతో మరణించగా ఆకుల లక్ష్మీ కుటుంబాన్ని శుక్రవారం బీఆర్ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. మండల యాదవ సంఘం అధ్యక్షులు బొంతల రాజు, కాటారం మండల మాజీ జడ్పీటీసీ దుర్గం మల్లయ్య, మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

ఆధార్ సవరణకు ఆధారం తప్పనిసరి

మారిన దరఖాస్తు విధానం

యుఐడిఏఐ మార్గదర్శికాలు జారి

జిల్లా ఈడియం దేవేందర్



నవతెలంగాణ - ములుగు

ఆధార్ కార్డు సవరణకు ఆధారం తప్పనిసరి అని, మారిన దరఖాస్తు విధానం యుఐడిఏఐ మార్గదర్శకాలు జారీ అయ్యాయని జిల్లా ఎడిఎం దేవేందర్ శుక్రవారం నవతెలంగాణకు తెలిపారు. ప్రభుత్వాలు ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఉండాలని నిబంధన పెట్టాయనీ,ఆధార్ కార్డ్ ఉంటేనే లబ్ధిదారులకు సంక్షేమ పథకాల మంజూరు భూముల రిజిస్ట్రేషన్, బ్యాంక్ పాస్ బుక్, ఉపాధి హామీ పనులు చేయాలన్నా ఆధార్ కార్డు తప్పనిసరి అన్నారు. భూములు అమ్మాలన్న, కొనాలన్నా విద్యార్థుల కుల ధ్రువీకరణ పత్రానికి స్కాలర్ షిఫ్ కు, తదితర వాటికి ఆధార్ కార్డు తప్పనిసరిగా మారిందన్నారు. బ్యాంకులో రుణాలు మంజూరుకు ఆధార్ అనుసంధానం చేస్తుంది, ఆధార్ కార్డులో సవరణలతో జరుగుతున్న మోసాలను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ధ్రువపత్రాలు, వయస్సు ను బట్టి కేటగిరీల వారీగా సమర్పించే పత్రాలో మార్పులు చేస్తూ ఇటీవల యుఐడిఏఐ నిర్ణయం తీసుకుందని అన్నారు. సవరణలో సరికొత్త మార్పులు చేస్తూ దరఖాస్తు విధానాన్ని మార్చిందన్నారు.

పేరులో మార్పులు చేయాలంటే...

పేరులో మార్పులు చేయాలంటే తప్పనిసరిగా ఫోటో ఉన్న ధ్రువపత్రం సమర్పించాలి. పదోతరగతి మెమో, పాన్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, పాస్ పోర్టు, ఉపాధి హామీ జాబ్ కార్డు, సదరం సర్టిఫికెట్ లతో ఏదో ఒకటి జతపరచాలనీ, ఉద్యోగులు వారి గుర్తింపు కార్డు, వివాహితులైతే అయితే వివాహ ధ్రువపత్రం, తహసిల్దార్ చే జారీ చేసే కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించవచ్చునని అన్నారు. ఆధార్ కార్డులో సవరణలు చేసుకునే వారిని వయ స్సును బట్టి మూడు కేటగిరీలుగా విభజించారు, గతంలో ఈ విభజన ఉండేది కాదు. రెండు రకాల దరఖా స్తు పత్రా లు ఉండేవి, తాజాగా ఐదేళ్ల లోపు చిన్నారులను మొదటి, ఐదు నుంచి 18 ఏళ్ల లోపు వారిని రెండో కేట గిరీగా 18 ఏళ్ల పైబడిన వారిని మూడో కేటగిరిగా చేశారు. వీరికి మూడు రకాల దరఖాస్తు పత్రాలను పెట్టారు.

బర్త్ డే డేటా మార్పు కోసం...

గతంలో పుట్టిన తేదీని మార్చుకునేందుకు నమూనా పత్రాన్ని భర్తీ చేసి గెజిటెడ్ అధికారులతో సంతకం చేస్తే సరిపోయేది. పాన్ కార్డులో ఉన్న పుట్టిన తేదీని అధికారికంగా ధ్రువీకరించుకునే వీలు ఉండేది. చిన్నారులకైతే తప్పనిసరిగా మున్సిపల్ లేదా గ్రామ పంచాయతీ నుంచి జారీ చేసిన బర్త్ డే సర్టిఫికెట్ సమర్పించాలన్నారు.ఇది కూడా ఒకసారి మాత్రమే సవరించుకోవచ్చు, రెండోసారి మార్పు చేసుకోవాలంటే ఢిల్లీలోని కార్యాలయానికి వెళ్లి తగిన వివరణ ఇస్తూ ధ్రువపత్రాలను సమర్పించాలన్నారు.

పదేళ్లకోసారి అడ్రస్ అప్డేట్

ఆధార్ కార్డును పదేళ్లకోసారి అప్ డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. అడ్రస్ స్థానికతను నిర్ధారించుకుంటూ నమోదు చేసుకోవాలని, చిరునామా ధ్రువీకరణను జత చేయాలి, ఇంతకు ముందు గెజిటెడ్ అధికారి సంతకంతో పేరు, తండ్రి పేరు చిరునామా పుట్టిన తేదీ మార్పు చేసుకునే అవకాశం ఉండేదన్నారు. ప్రస్తుతం మున్సి పల్ కమిషనర్, తహసిల్దార్ జారీ చేసే గుర్తింపు పత్రాన్ని చూపాలి, ఓటరు గుర్తింపు కార్డు, పాస్ పోర్టు, బ్యాంక్ పాస్ బుక్, రేషన్ కార్డులో సరైన చిరునామా ఉంటే వాటితో సరి చేసుకోవచ్చన్నారు. నీటి పన్ను, విద్యుత్, టెలిఫోన్ బిల్లు, గ్యాస్ కనెక్షన్ ధ్రువపత్రాలు వినియోగించుకోవచ్చన్నారు.

జెండర్ తప్పుగా నమోదైతే ఒకేసారి ఛాన్స్....

ఆధార్ కార్డులో జెండర్ (లింగం) తప్పుగా నమోదైతే ఒకసారి మాత్రమే మార్చుకునే వీలుంది. ఇందుకు తప్పనిసరిగా అర్హతగల గుర్తింపు పత్రాన్ని జత చేయాలి. మరోసారి తప్పును సవరించాలంటే ప్రధాన కార్యాలయానికి వెళ్లాల్సిందేనని తెలిపారు. తాజాగా యుఐ డిఏఐ జారీచేసిన అదేశాలను ఆధార్ కేంద్రాల వారు పాటించాలని అన్నారు. నిబంధనల ప్రకారం ప్రజలు సరైన ధ్రువపత్రాలు తీసుకొని అప్ డేట్ చేసుకోవాలని, ఇది ఒకసారి మాత్రమే చేసుకోవచ్చన్నారు.

బొగ్గు ఉత్పత్తిలో ఏఎమ్మార్ ఘనత

బొగ్గు ఉత్పత్తిలో నిర్దేశించిన

టార్గెట్ ను ఒక రోజు ముందే పూర్తి

మైన్ లో రక్షణ చర్యల పట్ల జాతీయ అవార్డు

భద్రతా పోటీల్లో బెస్ట్ ప్రాక్టీసెస్ ఇన్ సేఫ్టీ అవార్డ్

నవతెలంగాణ-మల్హార్‌రావు



2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ బొగ్గు తవ్వకాల సంస్థ ఏఎమ్మార్ అనేక మైలు రాళ్ళను చేరుకుందని ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, మేనేజర్ కే ఎస్ ఎన్ మూర్తిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరంలో బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్దేశించిన 25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి ని ఒక రోజు ముందుగానే చేరుకున్నామని,గత 25 సంవత్సరాలలో ఎన్నడూ లేనంత భారీ వర్షాలు కురిసినప్పడికి అన్ని అడ్డంకులను అధిగమించి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో అధికారులు, సూపర్‌వైసర్ల, కార్మికుల కృషి అభినందనీయమని తెలిపారు. సమీప మానేరు నది వరదల నుండి మైన్ లోకి వరద నీరు రాకుండా 15.6 కోట్ల నిధులతో మానేరు తీరాన రక్షణ కట్ట నిర్మించామని, కట్ట పై గ్రామస్తుల సౌకర్యార్థం రహదారి నిర్మాణం కూడా పూర్తి చేశామని అన్నారు. ఇదే సంవత్సరం కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ నిర్మాణం కూడా పూర్తి చేసి మైన్ ను పూర్తి స్థాయి సామర్థ్యానికి చేర్చామన్నారు. ఉత్పత్తిలోనే కాకుండా రక్షణలో కూడా ముందుండే తాడిచెర్ల 1 కోల్ బ్లాక్ ఓపెన్ క్యాస్ట్ మైన్ ఎన్నో రక్షణ సంబంధిత అవార్డులను జాతీయ స్థాయిలో గెలుచుకుందన్నారు.తాడిచెర్ల బొగ్గు గని టాప్ 10లో, దేశంలోనే అత్యుత్తమ ర్యాంకింగ్ సాధించిందన్నారు. మైన్ సేఫ్టీ కొరకు ఆఫీసర్స్ , సూపర్ వైజర్స్ , కార్మికులను నాగపూర్ లోని ఎన్ పిటిఐ ట్రైనింగ్ సెంటర్ లో ఇన్ హౌస్ సేఫ్టీ ట్రైనింగ్‌కు పంపించడం జరిగిందన్నారు. రానున్న కాలంలో కార్మికుల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. నిర్దేశించిన ఉత్పత్తిని సాధించినందుకు టిఎస్ జెన్కో సిఎండి డి ప్రభాకర్ రావు ,డాక్టర్ టిఆర్‌కె రావు డైరెక్టర్ (కమర్షియల్ అండ్ ఫ్యూయల్), పి బాలరాజు సిఈ (ఏజెంట్), పి మోహన్ రావు(జనరల్ మేనేజర్) ఎమ్మార్ ఎండి ఎ. మహేష్ కుమార్ రెడ్డి , డి .విశ్వనాథ్ రాజు (సీనియర్ వైస్ ప్రెసిడెంట్), టి శ్రీధర్ (సీనియర్ వైస్ ప్రెసిడెంట్) హర్షం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ ప్రమాద రహిత ఉత్పత్తిని సాధిస్తూ ముందుకు సాగాలని తాడిచెర్ల కాల్ బ్లాక్ ఓపెన్ క్యాస్ట్ మైన్ అధికారులు, సూపర్ వైసర్లను, కార్మికులను కోరారు.

నిరాశ్రయులకు అండగా సాయి సేవ ట్రస్ట్

నవతెలంగాణ- హన్మకొండ



సమాజంలో నిరాశ్రయులైన అనాథలకు, వద్దులకు మరియు నిరుపేద విద్యార్థులకు కూడా సాయి సేవ ట్రస్ట్ అండగా ఉంటుందని సాయి సేవ ట్రస్ట్ కోశాధికారి శ్రీనివాస రావు తెలిపారు. శుక్రవారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడారు. హనుమకొండ వడ్డేపల్లి లోని సప్తగిరి కాలనీ లో దాదాపు 350మందికి ఆశ్రయం కల్పించేలా సొంత భవనంలో సాయి సేవ ట్రస్ట్ ఏర్పాటు చేశామని అన్నారు. ఇందులో 350 మందికి పైగా ఆశ్రయం కల్పిస్తామని చెప్పారు. ఇందులో 40 మంది అనాథలకు 40 మంది వృద్ధు లకు పోషకమైన భోజనం, 260 మందికి పైగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తామని అన్నారు. ట్రస్ట్‌కు ఏటా ముంబైలోని ఎస్పీ జైన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనే జ్మెంట్ అండ్ రీసర్చ్ నుండి నలుగురు ఎంబీఏ విద్యార్థులు సాయి సేవా ట్రస్ట్ తో కలిసి ఒక నెల ఇంటర్న్ షిప్ కోసం పనిచేస్తారని తెలిపారు. సాయి స్పందన హై స్కూల్ సిబ్బందికి డిజిటల్ సాధనాన్ని ఉపయోగించేందుకు శిక్షణ ఇవ్వబడుతుందని అన్నారు. తద్వారా సబ్సిడీ రుసుముతో నాణ్యమైన విద్య అనే పాఠశాల మిషన్ ను కూడా ఏర్పాటు చేశమన్నారు. స్పందన జానీవాస ఫౌండేషన్ ద్వారా ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాల స్థాపించి శిక్షణ ఇచ్చామని అన్నారు. క్యాన్సర్, డిమాండియా వృద్ధుల కోసం ఎస్పి సెంటర్ ప్రారంభిస్తున్నామని, అవకాశాన్ని ఉపయో గించుకోవాలన్నారు. ఎంబీఏ విద్యార్థులు అభిషేక్ ప్రదీప్ రమేష్, శుభం కరువందే ,హస్నా బసోటియా, అనిత పాటింజ్ పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధి చెందకుండా బిజెపి కుట్ర : సీపీఐ

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రం అభివద్ధి చెందకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రకు పాల్పడుతున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, పాదయాత్ర కన్వీనర్ తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. విభజన హామీలైన బయ్యారం ఉక్కు పరిశ్రమ,కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ,ములుగులో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని సిపిఐ చేపట్టిన ప్రజాపోరు యాత్ర ఏడో రోజు శుక్రవారం శాయంపేటలో కొనసాగింది.అంతకు ముందు పరకాల పట్టణం నుండి బయలుదేరి పెద్ద కోడెపాక,మాందారి పేటల మీదుగా శాయంపేటకు చేరుకున్నది. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి మాట్లాడుతూ రాష్ట్రానికి రావలసిన నిధులు, ప్రాజెక్టులను, పరిశ్రమలను ఆపివేసిందని అన్నారు. పోడు భూముల రైతులకు పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వ స్థలాలలో ఇల్లు వేసుకుని నివసిస్తున్న పేద ప్రజలకు పట్టాలు ఇవ్వాలని, గనుల ప్రైవేటీకరణ నిలిపివేసి, సింగరేణి ఆధ్వ ర్యంలో మైనింగ్ నిర్వహించాలని, హైదరాబాద్ నుండి జన గామ వరకు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి,జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, షేక్ బాషుమియా, జనసేవాదళ్ రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎన్. అశోక్ స్టాలిన్,మండ సదా లక్ష్మీ, నాయకులు పాల్గొన్నారు.



ఉద్యోగికి పదవి విరమణ అనివార్యం

జిల్లా ఎస్పి సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని జిల్లా ఎస్పి జె సురేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో భూపాలపల్లి హెడ్ కానిస్టేబుల్ ఉచ్చిడి రాజు స్వచ్ఛంద పదవి విరమణ చేయగా ఎస్పి సురేందర్ రెడ్డి అదనపు ఎస్పి వి. శ్రీనివాసులుతో కలిసి స్వచ్ఛంద పదవి విరమణ చేసిన రాజుకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పదవి విరమణ పొందిన రాజును సత్కరించి, జ్ఞాపికలు అందించి ఘనంగా సత్కరించారు. పోలీసు శాఖలో రాజు 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని, హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది, పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వర్తించి, ఎలాంటి రిమార్క్ లేకుండా పదవి విరమణ చేయడం గొప్ప విషయం అన్నారు. పదవి విరమణ అనంతరం కూడా రిటైర్డ్ పోలీసు ఉద్యోగులకు ఏలాంటి అవసరం వచ్చినా, పోలీసు శాఖ సహాయ సహకారాలు ఉంటాయని భరోసా ఇచ్చారు. రాజు కు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను అందేలా చర్యలు చేపట్టాలని డిపిఓ అధికారులను ఆదేశించారు. అదనపు ఎస్పి వి శ్రీనివాసులు, ఏవో అయూబ్ ఖాన్, సూపరింటెండెంట్ సోఫియా సుల్తానా, ఆర్ఐ బండ సతీష్, సీసీ ఫసియోద్దీన్, రాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నేడు కేయూ బంద్ : ఏబీఎస్ఎఫ్

నవతెలంగాణ-హసన్‌పర్తి

అక్రమ అరెస్టులను నిరసిస్తూ నేడు కాకతీయ విశ్వవిద్యాలయం బంద్‌ను విజయవంతం చేయాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-1 పేపర్ లీకేజ్ చేసి నిరుద్యోగులకు అన్యాయం చేయడాన్ని నిరసిస్తున్నామన్నారు. యూనివర్సిటీ అధికారులు ప్రభుత్వంతో కుమ్మక్కై కుట్రపూరితంగా విద్యార్థి సంఘాల నాయకుల మీద అక్రమంగా కేసులు పెట్టడాన్ని ఖండించారు. వీసీ కార్యాలయాన్ని దిగ్బంధించి విద్యార్థుల ఉద్యమ ఉధృతిని చూపించాలని కోరారు.

పార్టీ కార్యకర్తకు పరామర్శ

నవతెలంగాణ-మంగపేట

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బీఆర్ఎస్ కార్యకర్త పులి రామదాసును మండల పార్టీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, పార్టీ సీనియర్ నాయకుడు చిట్టిమళ్ల సమ్మయ్యలు శుక్రవారం ఆయన పరామర్శించి మాట్లాడారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం వైద్యం కోసం నగదు అందజేసినట్లు తెలిపారు. వారి వెంట మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.

ముకునూర్ జీపీకి మూడోవ స్థానం

నవతెలంగాణ-మహదేవపూర్



జాతీయ పంచాయతీ అవార్డ్స్ 2021-22కుగాను రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక భద్రత విభాగంలో పలిమెల మండలం ముకు నూర్ గ్రామపంచాయతీ మూడోవ స్థానంలో నిలిచింది. శుక్రవారం రాష్ట్ర మంత్రులు కేటీఆర్, దయాకర్ రావు, మల్లారెడ్డి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఆలం సత్యనారాయణ మాట్లాడుతూ అవార్డు రావడానికి సహకరిం చిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా,జిల్లా అడిషనల్ కలెక్టర్ దివాకర గారికి, డీపీఓ ఆశలత, మండల ప్రత్యేక అధికారి సుధీర్ కుమార్ ,ఎంపీడీఓ ప్రకాష్ రెడ్డి, మండల స్థాయి అధికారులకు, జీపీ పాలక వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తమ పౌరులుగా ఎదగాలి :కార్పొరేటర్

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రతి విద్యార్థి సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రం లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమార్ అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. సమాజంలో వ్యవస్థను పటిష్టం చేయడానికి నేటి విద్యార్థులే కీలకమన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తమ పౌరుడుగా ఎదిగి కుట్ర పూరిత రాజకీయాలకు చరమగీతం పాడాలని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, మార్కెట్ డైరెక్టర్ చకిలం రాజేశ్వర్‌రావు, వల్లాల యాదగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మిడియం జోగయ్య అలియాస్ జోగలు లొంగుబాటు

రివార్డు అందించిన ఓఎస్డి అశోక్ కుమార్

నవతెలంగాణ - ములుగు

సీపీఐమావోయిస్టు యాక్షన్ టీం కమాండర్,ఏరియా కమిటీ సభ్యుడు మీడియం జోగయ్య అలియాస్ జంగు అలియాస్ జోగులు ములుగు అశోక్ కుమార్ ఎదుట శుక్రవారం లొంగిపోయారు. ఈ సందర్భంగా ఓఎస్డి అశోక్ కుమార్ మాట్లాడుతూ సోడి నర్సింగరావు, పూజారి కాంకేర్ ఆర్సిసి అప్పటి మిలీషియా కమాండర్ ప్రోద్భలంతో, అతని మాటలకు ఆకర్షితుడు అయి మావోయిస్ట్ పార్టీ భావజాలనికి లోనై 2016లో మిలీషియాలో చేరారన్నారు. పూజారి కాంకేర్ ఆర్సీసీ లో సోడి నర్సింగరావు దగ్గర సంవత్సరం పని చేశాడు. 2017లో పార్టీ సభ్యునిగా పదోన్నతి పొంది చెర్ల స్పెషల్ గెరిల్లా స్క్వాడ్ (ఎస్జిఎస్) కి బదిలీ చేయబడ్డాడు, ఇక్కడ లచ్చన్న ఆధ్వర్యంలో పని చేశాడు. అక్టోబర్ 2020 వరకు పార్టీ సభ్యునిగా పనిచేశాడు. ఈ సమయంలో అతను 303 రైఫిల్ని మోయడం జరిగింది 2020లో ఏరియా కమిటీ మెంబర్ (ఏఎంసి)గా పదోన్నతి పొంది దామోదర్ ప్రొటెక్షన్ టీమ్కి బదిలీ అయ్యాడు.



అతన్ని యాక్షన్ టీమ్ సభ్యునిగా తీసుకున్నారు. యాక్షన్ టీమ్ కమాండర్గా పదోన్నతి పొంది, ఆగస్టు 2022 వరకు పనిచేశాడు. ఈ కాలంలో అతను ఎస్ఎల్ఆర్ వెపన్ (తుపాకీ) వాడాడు. ఇతని మీద రూ.4లక్షల నగదు రివార్డ్ ఉంది. దామోదర్, సుధాకర్ సూచనల మేరకు మహేందర్, దీపక్, జోగులు, సుక్కులు, విజ్జులు, సోడి వీరయ్యతో కలసి వెంకటాపురం మండలం ఆలుబాకకు, చెందిన భీమేశ్వర్ రావు హత్యలో పాల్గొన్నాడు. ఛత్తీస్‌ఘడ్ పామెడు,పిఎస్ పరిధి తొగూడెం అంబుష్‌లో ఇద్దరు డిఆర్జి కానిస్టేబుల్లను కాల్చి చంపిన ఘటనలో పాల్గొన్నాడు. పుసుగుప్ప గ్రామానికి చెందిన ఇరలక్ష్మణ్ అలియాస్ భరత్, చిన్న ఉట్లపల్లి గ్రామానికి చెందిన సోడి రఘు అలియాస్ దువ్వాల్‌ను హత్య చేసిన కేసు లో నిందితుడుగా ఉన్నాడు. ఈ సంఘటన భద్రాద్రి. కొత్తగూడెం జిల్లా చెర్ల పీఎస్ పరిధిలో జరిగింది. ఛత్తీస్‌ఘడ్‌లోని కర్రెగుట్టలులో బేధిరా కుమాడుకు ఎదురుకాల్పుల్లో పాల్గొన్నాడు. ఇందులో ముగ్గురు మగ మావోయిస్టులు మరణించారు. వెంకటాపురం, వాజేడు, తాడ్వాయి, చెర్ల, ఎడుల్ల బయ్యారం పిఎస్ లోని వివిధ కేసులలో పాల్గొన్నాడు. 6 తీవ్రవాద కేసులు కర్రెగుట్టలు ప్రాంతంలో ఎన్నో బాంబులు అమర్చాడు. మావోయిస్టుల భావజాలం పట్ల విరక్తి చెంది సాధారణ జీవితం గడపడానికి లొంగిపోయాడని తెలిపారు. మావోయిస్టు పార్టీకి చెందిన నాయకులకు, మిలీషియా సభ్యులకు, సందేశాన్ని అందించాలని, అందరూ జన జీవన స్రవంతిలో చేరాలని అన్నారు. లొంగిపోయిన దళం సభ్యులకు అన్ని రాయితీలను సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. లొంగిపోయిన ఏరియా కమిటీ సభ్యునికి ప్రభుత్వం తరపున రివార్డు అందించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎస్ఐ ప్రవీణ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



సమాజం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలి : సమ్మయ్య

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రతి విద్యార్థి చదువుతో పాటు సమాజం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాదె సమ్మయ్య విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఫార్మసీ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ డాక్టర్ గాదె సమ్మయ్య సన్మాన కార్యక్రమం జరిగింది. ఫార్మసీ కళాశాల విద్యార్థులు, ప్రొఫెసర్లు ఆయనను సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం సమ్మయ్య మాట్లాడుతూ నేటి యువత సమసమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఫార్మసీ కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. అనంతరం డీన్ ఆఫ్ ది డిపార్టుమెంట్ ప్రొఫెసర్ వై.నర్సింహరెడ్డి మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రానికి చెందిన మిలటరీలో పనిచేసే ఓ సైనికుడి మృతి చెందగా అతని సోదరుడు చింతాగం రోహిత్ కేంద్ర ప్రభుత్వం ద్వారా ఫార్మసీ మొదటి సంవత్సరం బీఫార్మసీలో ప్రవేశం పొందినట్లు తెలిపారు. తండ్రి మాములు వాచ్‌మెన్‌గా పనిచేస్తుండేవాడని తెలిపారు. రోహిత్ కుటుంబ ఆర్థిక ఇబ్బందులలో ఉండడంతో మనస్తాపానికి గురై కారు బ్యాటరీలో వినియోగించే ఆసిడ్‌ను సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా ఫార్మసీ విద్యార్థులు రోహిత్‌ను ఎంజీఎం ఆసుపత్రిలో చేర్పించారని తెలిపారు. విషయం తెలిసిన సమ్మయ్య ఏకశిల ఆసుపత్రి (మాక్స్ కేర్)లో చేర్పించి విద్యార్థికి మెరుగైన వైద్యసేవలు అందేలా కృషి చేసినట్లు తెలిపారు. రోహిత్‌కు విద్యా, వైద్యానికి కావాల్సిన అవసరాల కోసం అలుమ్ని పూర్వ విద్యార్థులు, అధ్యాపక బృందం, ఫార్మసీ ప్రొఫెషనల్స్, ఐపీజీవీ ద్వారా రోహిత్‌కు అందేలా కృషి చేసినట్లు తెలిపారు. ఆయన కృషిని గుర్తించిన ప్రొఫెసర్లు, విద్యార్థులు డాక్టర్ గాదె సమ్మయ్యను శాలువతో సత్కరించి అభినందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్లు, జె.కృష్ణవేణి, ఎన్.ప్రసాద్, డా.స్వరూపరాణి, డాక్టర్ ఎస్.నాగరాజు, డాక్టర్ సయేదా, కాంట్రాక్టు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని మొగుళ్ళపల్లి, మొట్లపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఈనెల మూడో తేదీ నుండి జరగబోయే 10వ తరగతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ ప్రభాకర్ తెలిపారు. ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులు అందరూ ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. 9:30 నిమిషాల తర్వాత వచ్చిన విద్యార్థులకు పరీక్షకు అనుమతించబడదని విద్యార్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు సెల్ఫోన్లు తీసుకురావద్దన్నారు. మండలంలో రెండు పరీక్ష కేంద్రాల్లోనూ ప్రశ్నపత్రాలను భద్రపరిచి సీలు తెరిచే కార్యక్రమం సిసి కెమెరాల పర్యవేక్షణలో జరగనున్నట్లు తెలిపారు. మండలంలో మొత్తం 261 మంది పదో తరగతి విద్యార్థుల్లో 172 మంది బాలురు, 89 మంది బాలికలు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. మొగుళ్ళపల్లి పరీక్ష కేంద్రంలో 115 మంది, మొట్లపల్లి పరీక్ష కేంద్రంలో 146 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు పరీక్ష జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎంఈఓ తెలిపారు.



జ్యుడీషియల్ విచారణ చేపట్టాలి

నవతెలంగాణ - ములుగు

లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్హెచ్పిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ ప్రీతి హత్యపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ వైవి గణేష్ కు వినతి పత్రం అందించారు.అనంతరం వారికి మద్దతుగా జిల్లా జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ ప్రీతి మతి పై అనుమానాలు ఉన్నాయని వెంటనే జ్యుడిషియల్ విచారణ జరిపించాలని ముంజల బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు. ఒక గిరిజన బిడ్డ కాబట్టే అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ర్యాగింగ్ భూతాన్ని తరిమి కొట్టాలని డిమాండ్ చేశారు. కళాశాలలో జరుగుతున్న విద్యార్థినిల ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలుగా కేసు నమోదు చేయాలని అన్నారు. ఎల్హెచ్పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

నవతెలంగాణ - శాయంపేట

కూలి పని కోసం ఆటోలో వెళుతుండగా అతివేగంగా వచ్చిన కారు ఆటోను ఢీకొనడంతో అందులో గాయపడిన కొంగర లక్ష్మి (50) ఎంజీఎంలో చికిత్స పొందుతూ శుక్రవారం మరణించింది. మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన కూలీలు రేగొండ మండలం పోచంపల్లిలో మిర్చి తోట ఏరడానికి అదే గ్రామానికి చెందిన మద్దెబోయిన సందీప్ ఆటోలో వెళ్లగా పరకాల పట్టణ శివారు చలివాగు బ్రిడ్జి సమీపంలో ఎదురుగా వస్తున్న కారు ఆటోను ఢీకొనడంతో, అందులో ఉన్న కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్ లో ఎంజీఎం కు తరలించగా కొంగరి చేరాలు, దుబాసి కోమల మరణించిన విషయం విధితమే. తీవ్ర గాయాలపాలైన లక్ష్మి ఎంజీఎం లో చికిత్స పొందుతూ శుక్రవారం మరణించింది.

బిఎస్ఆర్ పరామర్శ

నవతెలంగాణ- శాయంపేట

మండలంలోని రాజుపల్లి గ్రామానికి చెందిన చింతని పుల వెంకమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించింది. బాధిత కుటుంబాన్ని శుక్రవారం టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు సందర్శించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

నవతెలంగాణ-గణపురం

శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి దేవాలయానికి వంటగది నిర్మాణానికి తమ వంతుగా కీర్తిశేషులు కొండపర్తి చంద్రమౌళి జ్ఞాపకార్థం వారి కుమారై రాజ్యం రూ.20,000 తూటుకు రవి రూ.10వేలు, మార్క బాలరాజు టీచర్ స్వామివారికి నక్షత్ర హారతి మంగళహారతులు ఆలయ కమిటీకి అందజేశారు.

విద్యార్థులతో తాగునీరు పనులు...

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సమీక్ష సమావేశంలో పార్టీ నాయకులకు, కార్యకర్తలకు భోజన సమయంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు నీళ్లను అందించారు. సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ పట్టణంలో జరిగిన పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఎస్సై అన్నం గిన్నెలను మోసిన సంఘటన మరువకముందే, ప్రగతి సింగారంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల చేత నాయకులకు, కార్యకర్తలకు నీళ్ల అందించే కార్యక్రమాన్ని సమీక్ష లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి ముందే జరగడం శోచనీయం.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



నవతెలంగాణ - రాయపర్తి

ప్రతీ రోజు యోగాతో విద్యార్థులకు మాన సిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుం దని కొత్తూరు గ్రామ ప్రముఖులు దొమ్మటి సు భాష్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొ త్తూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యోగ ప్యాడ్స్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రోజు వివిధ రకాల ఆసనాలు వేయాలని తెలిపారు. విద్యార్థి దశ నుంచే యోగాసనాలు వేసి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఎదగాలన్నారు. యోగాతో ఎముకలు, శరీరం దడంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నోముల రంగయ్య, ఉపాధ్యాయులు ఆనంద్ కుమార్, అనురాధ, అరవింద్ కుమార్, స్వర్ణలత, నాగరాజు, సీఆర్పీ రాజు పాల్గొన్నారు.



నవతెలంగాణ





9

జనగామ, మహబూబాబాద్, వరంగల్

శనివారం 01.04.2023

పదవీ విరమణ సన్మానం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని కల్వల గ్రామ జిల్లా పరి షత్ సెకండరీ పాఠశాలకు ఎన్నో సంవత్సరాల నుండి ఆఫీస్ సబార్డినేట్‌గా తన సేవలను అందచేసిన గుగు లోతు గన్య పదవీ విరమణ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ నియోజకవర్గ నాయకులు డా.మురళి నాయక్, కల్వల సర్పంచ్‌గంట సంజీవరెడ్డి, హాజరై గన్యా ని శాలువతో సన్మానించి వారు పాఠశాలకు చేసిన సేవను కొనియాడారు. రాబోయే రోజుల్లో తమ కుటుంబానికి ఎల్లవేళలా వారు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్ర ధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ అశోక్ రెడ్డి, గంట బాలకృష్ణారెడ్డి, పెరుమాండ్ల ఎల్ల గౌడ్, తోటి ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

ట్రస్మా నర్సంపేట డివిజన్ నూతన కార్యవర్గం ఎన్నిక







నవతెలంగాణ-నర్సంపేట

ట్రస్మా నర్సంపేట డివి జన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వరంగల్ లోని బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్‌లో నిర్వహించిన ఈ ఎన్నికలకు ఎన్ఐఎస్‌పి ఉపాధ్యక్షులు పరంజ్యోతి, రా ష్ట్ర ఉపాధ్యక్షులు మోతె సమ్మిరెడ్డి, రాష్ట్ర అడ్వైజరీ భూపాల్ రావు, జిల్లా అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వరావు పరిశీలకులుగా వ్యవహరించారు. అధ్యక్షులుగాపాషికంటి రమే ష్(మదర్స్ లాండ్ హైస్కూల్), ప్రధాన కార్యదర్శిగా షేక్ రంజన్ అలీ(బ్రిలియంట్ స్కూల్), కోశాధికారిగా మరియా దాస్(కారుణ్య జ్యోతి హైస్కూల్)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన కమిటీకి పలువురు కరస్పాండెంట్‌లు శుభాకాం క్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ కరస్పాండెంట్‌లు చంద్రారెడ్డి, కమాలా కర్ రావు, గోపాల్ రెడ్డి, నాగార్జున్ రెడ్డి, ఎస్‌డీ.జహంగీర్,అశోక్, నర్సింహారెడ్డి, భిక్షపతి, సతీష్, థమాస్, ఎర్ర జగన్మోన్ రెడ్డి, రవి, బుచ్చయ్య, యాకూబ్ పాషా, సంతోష్, జగదీశ్వర్‌రావు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ట్రస్మా వర్ధన్నపేట జోన్ కమిటీ అధ్యక్షురాలుగా మాధవి



నవతెలంగాణ-సంగెం

తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనే జ్మెంట్ అసోసియేషన్(టిఆర్‌ఎస్ఎంఏ) వర్ధన్నపేట జోన్ నూతన కమిటీ అధ్యక్షు రాలుగా ఉషోదయ పాఠశాల కరస్పాండెం ట్ మాధవి ఎన్నికయ్యారు. శుక్రవారం వరంగల్‌లోని బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్లో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్ధన్నపేట జోన్ కమిటీలో సంగెం, గీసుకొండ, వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి మండలా లలోని వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు. ఎన్నికల సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యక్షులు పరంజ్యోతి హాజరైనా రు. నూతన కమిటీ అధ్యక్షురాలుగా మాధవి ఉషోదయ హై స్కూల్ గంగదేవిపల్లి, కార్యదర్శిగా ఎర్రబెల్లి హరి పర్వతగిరి, కోశాధికారిగా పి.సురేష్ కుమార్ వికాస్ యుపిఎస్ కాపులకనపర్తిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఏ ర్పాటు చేసిన సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ పరంజ్యోతి మాట్లాడు తూ మారుతున్న కాలానికి అనుగుణంగా పాఠశాలలను రూపొందించుకుంటూ పిల్లలలో నైతిక విలువలు పెంచుతూ వారిలో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వె లికి తీయాలన్నారు. అనంతరం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మాధవి మాట్లాడు తూ ప్రైవేట్ పాఠశాలల సమస్యలను తీర్చడానికి అందరి సహకారంతో ముందు కు వెళతానని హామీ ఇచ్చారు. ఎన్నికలకు సహకరించినజాతీయరాష్ట్ర జిల్లా బాధ్యు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కాసం చంద్రారెడ్డి, కోశాధికారి సతీష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సమ్మిరెడ్డి, సలహాదారుడు భూపాలరావు, మీడియా కన్వీనర్ మచ్చిక వెంకటేశ్వర్లు, సుధాకర్, లక్ష్మణ్, పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.


చిరుధాన్యాల్లో పోషకాలు పుష్కలం : సర్పంచ్



నవతెలంగాణ-పెద్దవంగర

చిరుధాన్యాల్లో పోషకాలు పుష్కలం గా ఉంటాయని, ప్రతి ఒక్కరూ ఆహారం గా చిరుధాన్యాలను తీసుకోవాలని రాజ మాన్ సింగ్ తండా సర్పంచ్ గుగులోత్ పటేల్ నాయక్, ఎంపీటీసీ సభ్యురాలు బా నోత్ విజయ సోమన్న అన్నారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా, మానుకోట మహిళా శిశు మాసోత్సవాలను ఐసీడీఎస్ సూపర్వైజర్ వం చ కవిత రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డారు. మన శరీరానికి కావాల్సిన పిండి పదార్థాలను చిరుధాన్యాలు అందజేస్తాయ న్నారు. శరీరంలోని కొవ్వు శాతాన్ని నియంత్రిస్తాయి, బీపీని నియంత్రణలో ఉంచు తాయన్నారు. అనంతరం బాల్య వివాహాలు, భ్రూణ హత్యలు, మహిళల అక్రమ ట్రాఫికింగ్, దత్తత చట్టాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ హరిలాల్ నాయక్, పంచాయతీ కార్యదర్శి మహేష్, అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలి : ఎంబీసీ



నవతెలంగాణ-తొర్రూరు

పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని ఎంబీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి భూపతి కుమార్ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూ లే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడు లు, పెన్నులు, జామెట్రీ బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భూపతి కుమార్ మాట్లాడారు. పేద విద్యార్థుల అభ్యున్నతికై ప్రభుత్వం గురుకులాలు ఏర్పా టు చేసిందన్నారు. గురుకులాల్లో పేద బిడ్డలకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు చేయూతనందిం చేందుకు స్థానికులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. పేద బిడ్డల అవసరాలు తీర్చేందుకు దాతలు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి, ఏటీపీ శంకర్, వార్డెన్ శ్రీనివాస్, గోవర్ధన్ పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల పరంపర కొనసాగించాలి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

సేవా కార్యక్రమాల పరంపర కొనసాగించాలని లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ప్రతాపని వెంకటేశ్వర్లు, రీజి యన్ సెక్రెటరీ దామెర సరేష్‌లు తెలి పారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని నాంచారి మడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. హసన్ పర్తి లయన్స్ క్లబ్ ప్రతినిధి డాక్టర్ అజిత్ సహకారంతో సమకూర్చిన విద్యాసామాగ్రిని పాఠశాల హెచ్ఎం కె.రఘునందన్ రావుతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు, సరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రతిభలో ఎవరికీ తీసిపోరని, వారి విద్యా భివృద్ధికి చేయూత అందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాదారపు వేణు గోపాల్, ప్రధాన కార్యదర్శి నాళ్ల కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం : సర్పంచ్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని మేజర్ గ్రామ పంచా యితీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని అంగన్ వాడీ టీచర్లు గాదె సునీత అధ్యక్షతన జరిగిన పోషక పక్షం వారోత్స వాల్లో భాగంగా చిరుధాన్యంతో కలిగే ఉపయోగాలపై వివరించారు. చిరు ధాన్యా లు మానవ శరీరానికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి టిసి గన్ను నర్సింహులు, వార్డు సభ్యులు గట్టు వాణి, అంగన్ వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

పదో తరగతి పరీక్షలలో విద్యార్థులకు సమగ్రఏర్పాట్లు చేయాలని స్టూడెంట్స్ ఇస్లామిక్ సంస్థ(ఎస్ఐఓ) మహబూబాబాద్ పట్టాణ అధ్యక్షుడు ఎండీ అబ్దుల్ ఖు ద్దస్ పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు సమావేశమై మాట్లాడారు. పరీక్షా కేంద్రా లను శుభ్రంగా ఉంచాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర ఆరోగ్య సి బ్బంది అందుబాటులో ఉండాలన్నారు. పరీక్షా కేంద్రానికి చేరుకోవడానికి విద్యా ర్థులకు రవాణా సౌకర్యాలు కల్పించాలన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులకు త్రాగునీటి సదు పాయం కూడా కల్గించాలి అని డిమాండ్ చేశారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా చూడాలన్నారు.



చెరువులో అక్రమ తవ్వకాలు.. యథేచ్ఛగా మట్టి అమ్మకాలు...

దానవేయిన కుంట ధ్వంసం - రెవెన్యూ, నీటిపారుదల అధికారుల చర్యలు శూన్యం



నవతెలంగాణ-నర్సంపేట

చెరువుల్లో అక్రమ మట్టి తవ్వకాలు తిరిగి మొదలైయ్యాయి. చెరువులను ధ్వం సం చేస్తూ యథేశ్చగా మట్టిని తరలించి విక్రయిస్తున్నారు. తవ్విన గోతుల్లోనే నీరు నిలిచి తూముల నుంచి ఆయకట్టుకు నీరందక రైతులుమోటర్‌లను అమర్చి నానా తంటాలు పడుతున్న పరిస్థితి నెలకొన్నది. మండలంలోని పర్శనాయక్ తండా పరిధిలోని దానవేయిన కుంటలో కొద్ది రోజుల నుంచి జేసీబీతో మట్టి తవ్వకాలు చేస్తూ విక్రయిస్తున్నారు. పట్టణంలో ఇటీవల నిర్మాణాలు జోరందుకోవడంతో మొ రం అవసరం ఏర్పడింది. ఇదే అదనుగా మొరం దందా వ్యాపారస్తులు ఒక్కో ట్రా క్టర్ ట్రిప్పుకు రూ.1000 చొప్పున విక్రయిస్తు సొమ్ము చేసుకొంటున్నారు. చెరు వులో ఈ అక్రమ తవ్వకాల వల్ల అతి పెద్ద గోతులు ఏర్పడి వర్షం నీరు అందులోనే నిలిచిపోతుంది. ఎగువగా ఉన్న తూముల నుంచి నీరు ఆయకట్టుకు వెళ్లడం కష్ట తరంగా మారింది. గత్యంతరం లేక మోటర్‌లు అమర్చి పంట పొలాలకు నీటి తర లించుకోవడానికి నానా ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని వాపోతున్నారు. చెరువులను పరిరక్షించాల్సిన సాగు నీటి ఇంజనీర్లు, రెవిన్యూ అధికారులు పర్యవేక్ష ణ గాలికొదిలేశారనడానికి ఈ మట్టి తవ్వకాలే నిదర్శనంగా కన్పిస్తున్నాయి. ఈ కుం టలో తవ్వకాలు చేస్తుండగా పంచాయతీ కార్యదర్శి అడ్డుకొని రూ.వెయ్యి జరి మానా విధించి తవ్వకాలను నిలుపుద చేశాడు. ఆ కొద్ది సేపట్లోనే తిరిగి చెరువుల్లో మట్టి తవ్వకాలు చేస్తూ పట్టణానికి తరలించడం పట్ల మట్టి దందా చేసే వ్యాపారు లు ఎంతటి స్థాయిలో తెగించారనేది తెల్సుతుంది. ఇప్పటికైనా చెరువుల్లో తవ్వకాల ను అరికట్టడానికి అధికారులు చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఘనంగా పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు









నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారాం పురం పాఠశాలలో శుక్రవారం ఘనంగా పదవ తర గతి విద్యార్థులకు వీడ్కోలు ఇవ్వడం జరిగింది. 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు ఈ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశమునకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి ఎస్వీఎన్ మాధురి అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడు తూ విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి అత్యున్నతమైనటువంటి ఫలితాలు సాధించా లని కోరారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి వివి ధ సబ్జెక్టులకు సంబంధించినటువంటి ఉపాధ్యాయు లు విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన సలహాలు సూచనలు అందజేశారు. గౌరవ అతిథులు మున్సిప ల్ కమిషనర్ రాజు మాట్లాడుతూ పాఠశాలలో ఎక్కు వ మంది పదవ తరగతి విద్యార్థులు ఉన్నారని, వా రందరూ బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని కోరారు. అలాగే మరి పెడలోని ఎస్ఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ పతి మాట్లాడుతూ తను కూడా ఇదే పాఠశాలలో చది వానని, ఇక్కడ చదువుకున్నటువంటి చాలామంది వి ద్యార్థులు ఉన్నతమైన స్థానాలకు చేరుకున్నారని, వి ద్యార్థులంతా చక్కగా చదువుకొని అభివద్ధిలోకి రావా లని కోరారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్, మోటివేషనల్ స్పీకర్ పొడిశెట్టి యాదగిరి మాట్లాడు తూ విద్యార్థులు సమయపాలన పాటించి పరీక్షలలో విజయం సాధించాలన్నారు. మరిపెడ ప్రభుత్వ జూ నియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రావు మాట్లాడు తూ ప్రభుత్వ పాఠశాలలో చదివే అటువంటి విద్యా ర్థులు మట్టిలో మాణిక్యాలని, మంచి ఫలితాలను తీ సుకొచ్చి పాఠశాలకు మంచి పేరును తీసుకురావాల ని చెప్పారు. పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అల్పాహారం, ఎగ్జామ్ పాడ్స్ పరీక్ష సామాగ్రిని అందజేసిన విద్యా హెర్బ్స్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి 45 వేల రూపాయలు, వాసవి క్లబ్ డైరె క్టర్ రాంబాబు 5000 రూపాయలు, జొన్నలగడ్డ వెం కటేశ్వర్లు సీతారాంపురం పాఠశాల భౌతికశాస్త్ర ఉపా ధ్యాయులు 3,116 రూపాయలు, గవర్నమెంట్ జూ నియర్ కాలేజ్ ప్రిన్సిపల్ వి. శ్రీనివాసరావు 2,500 రూపాయలు, పిల్లి రాంప్రసాద్ మరిపెడ ఎమ్మార్వో వెయ్యి రూపాయలు, ఎస్ఎస్ జూనియర్ కాలేజ్ ప్రి న్సిపల్ లక్‌పతి ఐదువేల రూపాయలు, ఇంపాక్ట్ ఫౌం డేషన్ సర్టిఫైడ్ ట్రైలర్ పొడిశెట్టి యాదగిరి 91 మం ది పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ అంద జేశారు. ఈ యొక్క దాతలు అందరికీ సీతారాంపురం పాఠశాల బృందం ఘనంగా శాలువాతో సత్కారం చేశారు. తదుపరి విద్యార్థినీ విద్యార్థులకు హాల్ టి కెట్స్ అందజేయడం జరిగింది. చివరకు సాంస్కృతిక కార్యక్రమాలతో సమావేశం ముగిసింది. ఈ సమావే శంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్ బయగాని, స్టాఫ్ సెక్రటరీ విజయలక్ష్మి, తొమ్మిదవ తరగతి క్లాస్ టీచర్స్ శ్రీశైలం, భూక్య నగేష్, పదవ తరగతి క్లాస్ టీచర్స్ వెంకటేశ్వర్లు, ప్రసాద్, ఉపాధ్యాయులు ఫిరోజ్ ఖాన్, శౌరీ, నిర్మల, మెరీశీలా, ప్రేమ్ సాగర్, హరి, మధుకర్, రాజకుమారి, వెంకన్న, సురేష్, సఫియా బేగం, ఉమాదేవి, హరినాథ్ బాబు, భద్ర, వెన్నెల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షల పట్ల భయాన్ని విడనాడాలి

గార్ల : పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్ష లు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షల పట్ల భ యాన్ని విడనాడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉత్త మ ఫలితాలు సాధించాలని ఎస్సై బానోత్ వెంకన్న, హెచ్‌యం ఎస్.వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన వీడ్కోలు సభ లో వారు మాట్లాడారు. విద్యార్థులు స్మార్ట్ ఫోన్‌లు, టివిలకు దూరంగా ఉండి క్రమశిక్షణ, పట్టుదలతో చదివి రాబోయే పరీక్షలలో అధిక మార్కులు సాధించి తల్లిదండ్రులకు,పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలన్నారు. పాఠశాల స్థాయిలో చదువుకున్న జ్ఞాప కాలు చిరకాలం గుర్తుండి పోతుందని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృ తిక కార్యక్రమాలు, డాన్సులు ఆకట్టుకున్నాయి. అనం తరం ఖమ్మంకు చెందిన బాలాజీ ఎస్టేట్ ఎండి వత్స వాయి రవి సహకారంతో పంజాల ఐలయ్య చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చే శారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా పరీక్ష సా మాగ్రిని అధ్యక్షుడు తునగర్‌విజయ్,వ్యవస్థాపక అధ్య క్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్ చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ హెచ్‌ఎం జి రాంప్రసాద్,పెద్దలు ఎ.అప్పయ్య, వజ్రం నాగేశ్వర రావు, శివ, బొజ్యా, పంజాల ఐలయ్య, ఎస్‌యంసి చైర్మన్ కె. కుమార్, ఉపాధ్యాయులు రమేష్, సంపత్, రాము, పద్మావతి, కవిత, సరోజ, ఫయాజ్, ఎన్ వి రమణ, సురేందర్ రెడ్డి, భాస్కర్,శ్రీనివాస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం

ఐయ్యారం : మండలంలోని ప్రాథమికో న్నత పాఠశాల రంగాపురం నందు ఏడవ తరగతి విద్యార్థు లకు వీడ్కోలు కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహిం చారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో ఏడవ తరగతి వి ద్యార్థులు విద్యార్థినులు మాట్లాడుతూ పాఠశాలలో ఉ పాధ్యాయులు మమ్మల్ని ఎంతో ప్రేమగా చూసుకు న్నారని, చక్కని నాణ్యమైన విద్యను నేర్పించారని, ఈ ఏడు సంవత్సరాల కాలంలో ఎంతో ఓపికతో మా అల్లరిని భరించి మంచి విద్యాబుద్ధులు నేర్పించి ఈ పాఠశాల గర్వ పడేలా తాయారు చేసి మంచి అంకిత భావంతో వీడ్కోలు పార్టీ ఏర్పాటు చేసి మమ్మల్ని ఆనందంగా సాగణపుతున్న ఉపాధ్యాయులకు పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రంగా పురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. వెంకటే శ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు మంచి ప్రవర్తనతో చక్కగా విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కోరిక విద్యార్థులు ఉ న్నత స్థాయికి చేరితే ఉపాధ్యాయుడికి ఎంతో గొప్ప బహుమానాన్ని ఇచ్చిన వాళ్ళవుతారని పిల్లలందరూ కష్టపడి ఇష్టపడి చదివి తమ లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సానియా, సంజన, అనుశ్రీ, లక్ష్మీ ప్రసన్న, మునీస్వరీ, అపరంజి, భవన్ చవాన్, చందు, కార్తిక్, ప్రవీణ్, రాహుల్, రాకే ష్, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రూప్లానాయక్, రం గన్న నాయక్, రాజన్న, మంగిలాల్ లింగ్యా, రాంజీ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించాలి

మండల నోడల్ అధికారి లింగారెడ్డి

పర్వతగిరి : పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్షలకు సంసిద్ధమై ఉన్నత ఫలితాలు సాధించాలని మండల నోడల్ అధికారి, జడ్‌పిహెచ్ ఎస్ చౌటపల్లి హెచ్ఎం జి. లింగారెడ్డి అన్నారు. పాఠశాలలో శుక్రవారం 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులం దరూ 10/10 గ్రేడ్‌తో 100 శాతం ఉత్తీర్ణత సాధిం చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ సోమయ్య, ఉపాధ్యాయులు హరీష్, ఫ్లారెన్సు, శ్రీను, భిక్షపతి, మజార్, లతా, లింగమూర్తి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతులు సద్వినియోగం చేసుకోవాలి

సెక్రటరీ మీడియా అకాడమీ ఎన్.వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో జర్నలిస్ట్‌ల కోసం తెలంగాణ మీడియా అకాడమీ నిర్వహిస్తున్న రెం డు రోజుల శిక్షణ తరగతులకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని మీడియా అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వరావు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తెలం గాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో భూపాలపల్లి సింగరేణి ఇల్లందు క్లబ్ హౌస్ సమావేశ మందిరంలో ఏప్రిల్ 1,2వ తేదీలలో రెండు రోజులపాటు నిర్వహిం చనున్న జర్నలిస్టుల శిక్షణా తరగతుల గురించి వివరించారు. జర్నలిస్టుల శిక్షణ, సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ మీడియా అకాడమీ పనిచేస్తుందని, చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సాయం, పెన్షన్లు, చదువుకుంటున్న పిల్లలకు ఆర్థిక సాయం అందించే కార్యక్రమాలను చేపడుతూ అన్ని రకాలుగా మీడియా అకాడమీ ఆదుకుంటుందని వివరించారు. ఇప్పటివరకు పాత 10 జిల్లాల్లో శిక్షణ తరగతులు నిర్వహించడమే కాకుండా, హైదరాబాదులో రాష్ట్రస్థాయిలో మహిళా జర్నలిస్టులకు ఉర్దూ జర్నలిస్టులకు,దళిత జర్నలిస్టులకు ప్రత్యేకమైన శిక్షణ తరగ తులను నిర్వహించామని వివరించారు. పాత పది జిల్లాల్లో జర్నలిస్టుల శిక్షణ పూ ర్తి చేసుకున్న నేపథ్యంలో, కొత్త జిల్లాలు కొత్తగూడెం, సూర్యాపేటలలో జర్నలిస్టు లకు శిక్షణ తరగతులను నిర్వహించామని, ఇప్పుడు భూపాలపల్లిలో శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏప్రిల్ 1న ఉద యం 11-00 గంటలకు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మీడియా అకాడమీ చైర్మ న్ అల్లం నారాయణ, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, శాసన సభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి జడ్పీ చైర్మపర్సన్, శ్రీహర్షిణి, మునిసిపల్ ఛైర్పర్సన్, సెగ్గం వెంకటరాణి విశిష్ట అతిథులుగా విచ్చేస్తున్నారని, సీనియర్ జర్నలిస్టులచే శిక్షణ నిర్వహించడం జరుగుతుందని, సోషల్ మీడియా ధోరణులు, గ్రామీణ వార్తలు, మీడియాలో నైతి క విలువలు తదితర అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాబట్టి, జిల్లాలోని ప్రతి ఒక్క జర్నలిస్టు శిక్షణను సద్వినియోగం చేసుకొని తరగతు లను జయప్రదం చేయాలని కోరారు.

సద్వినియోగం చేసుకోవాలి : లచ్చయ్య యాదవ్

మహదేవపూర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా జర్నలిస్ట్‌ల కోసం తెలం గాణ మీడియా అకాడమీ నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ తరగతులకు హాజ రై సద్వినియోగం చేసుకోవాలని మహదేవపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాట్రేవుల లచ్చయ్య యాదవ్‌శుక్రవారం ప్రకటనలో కోరారు. భూపాలపల్లి సింగరేణి ఇల్లందు క్లబ్ హౌస్ సమావేశ మందిరంలో ఏప్రిల్ 1, 2వ తేదీలలో రెండు రోజులపాటు శిక్షణా తరగతులు ఉంటాయన్నారు. అన్ని రకాలుగా మీడియా అకాడమీ జర్నలి స్టులను ఆదుకుంటుందని తెలిపారు ఇప్పటివరకు పాత 10 జిల్లాల్లో శిక్షణ తరగ తులు నిర్వహించడమే కాకుండా, హైదరాబాదులో రాష్ట్రస్థాయిలో మహిళా జర్నలి స్టులకు ఉర్దూ జర్నలిస్టులకు,దళిత జర్నలిస్టులకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులను నిర్వహించినట్లు తెలిపారు. ఏప్రిల్1న ఉదయం 11-00 గంటలకు శిక్షణ ప్రారం భిస్తున్నట్లు తెలిపారు. మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, శాసన సభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి జడ్పీ చైర్మపర్సన్, శ్రీహర్షి ణి, మునిసిపల్ ఛైర్పర్సన్, సెగ్గం వెంకటరాణి విశిష్ట అతిథులుగా హాజరౌతున్నా రని, తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్క జర్నలిస్టు శిక్షణను సద్వినియోగం చేసుకొ ని తరగతులను జయప్రదం చేయాలని కోరారు.

ఔషధాలు,టోల్ డిజిటల్ లావాదేవీలపై పన్నులు పెంచడం దుర్మార్గం

సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలోని ప్రజలు అనా రోగ్యం పాలైతే ఆరోగ్యం కోసం వాడే జ్వరం, బీపీ, చర్మ వ్యా ధులు, ఎనీమియా, పెన్ కిల్లర్, ఆంటీబయాటిక్స్ తదితర 800 రకాలకు పైగా ఉపయోగించే ఔషధాల ధరలను 12 శాతం పెంచడం,అన్నిరకాల వాహనాలు టోల్ ప్లాజా ద్వారా వెళుతూ వస్తున్న సమయంలో టోల్ పన్నును ఉన్నదానిపై 5శాతం పెంచడం,డిజిటల్ చెల్లింపులపై పన్నులు పెంచడం దుర్మార్గమని, వెంటనే పన్నులను విరమింప చేసుకోవాలని సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కన్వీనర్ బోట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ రాంనగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి పేద ,మధ్య తరగతి ప్రజలపై భారాలు మోపుతూ సంపన్నులకు సేవ చేస్తుందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ,గ్యాస్ , నిత్యవసర వస్తువుల ధరలను విపరీతం గా పెంచి ప్రజల నడ్డి విరిశారన్నారు. ఈ భారాలు సరిపోవు అన్నట్లు ఏప్రిల్ 1 తేదీ నుండి ప్రజలు అనారోగ్యాల పాలైతే ఆరోగ్యంగా ఉం డడం కోసం వాడుకునే ఔషధాల (మందులు) పైన 12 శా తం పన్నులు, రోడ్లు నిర్మించినందుకు తిరిగి రావాల్సిన పెట్టు బడిని లాభంతో కాంట్రాక్టరు రాబట్టుకోవడానికి టోల్ పన్ను లను వసూలు చేస్తున్నారన్నారు. ఆటోలు చార్జీలు 5% పెం చడం యూపీఐ ద్వారా ఫోన్ పే గూగుల్ పే ఒక రోజుకు 2000 రూపాయల ట్రాన్సాక్షన్ మించితే 1.1 శాతం పన్ను లు వెయ్యడం అన్యాయమన్నారు. ఈ భారాల నుండి విముక్తి జరగాలంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంను వచ్చే ఎన్నిక ల్లో ఓడించి గుణపాఠం చెప్పాలని చక్రపాణి అన్నారు.

వ్యక్తి మృతి

నవతెలంగాణ - శాయంపేట

పెద్ద కోడెపాకలోలి మండలంలో ని పెద్దకోడపాక గ్రామానికి చెందిన కొయ్యాడ నాగరాజు (40) గత ఏడాది నుంచి అతని శరీరంపై ఎర్రటి మచ్చ లు, దురద పుండ్లు ఏర్పడి మంటలు లేస్తుండడంతో ఆస్పత్రులు తిరిగిన నయం కాకపోవడంతో గురువారం సాయంత్రం మంటలు భరించలేక పు రుగుల మందుసేవించాడు. కుటుం బ సభ్యులు చికిత్సనిమిత్తం ఎంజీఎం కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మరణించాడు. నాగరాజు భార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీరభద్రరావు తెలిపారు.

కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కంటివెలుగు శిబిరాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తాటి కొండ రాజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని శివుని పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగులో భాగం గా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరూ కంటిచూపు సమస్యలతో బాధపడకూడదనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఆరోగ్య తెలంగాణలో భాగంగా కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుర్రం రాజు, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, నాయకులు తోట సత్యం, భైరి బాలరాజు, పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పదవతరగతి విద్యార్థులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-గార్ల

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు త్వరలో ప్రారంభ కానున్న నేపథ్యంలో విద్యా ర్థులు ఆరోగ్యంగా ఉండడానికి గోపాలపురం ఎంపిటిసి ధనియాకుల రాజకుమారి తన సొంత ఖర్చులతో పండ్లను శుక్రవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అన్ని పరీక్షలు రాసిన విధంగా పబ్లిక్ పరీక్షలకు భయం లేకుండా హజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. మనోధైర్యం, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు బాగా రాయాలని కోరారు. ఈ కార్యక్రమం లో హెచ్‌యం మోకాళ్ళ రామచంద్రు తదితరులు ఉన్నారు.

ఆరోగ్యంపై దృష్టి సారించాలి : సర్పంచ్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులు, గర్భిణీలు,బాలింతల ఆరోగ్యం పై దష్టి సారించాలని సర్పంచ్ బానోత్ యాకమ్మ కిషన్ నాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని సోమవరపుకుంట తండా గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్ కె.గౌస్య ఆదేశాల మేరకు గర్భిణీ మహిళలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, చిన్నారుల అభివృద్ధి కో సం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. లబ్దిదారులు అంగన్వాడి సేవలను సద్వి నియోగం చేసుకోవాలని, అంగన్వాడి సెంటర్లలో లబ్దిదారులకు పౌష్టికాహారం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. బరువు తక్కువ పిల్లలను గుర్తించి వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, అంగన్వాడి టీచర్లు చంద్రకళ, సీత, గర్భిణి మహిళలు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ పై దాడి - పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

నవతెలంగాణ - చిన్నగూడూరు

ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పై దాడి చేయగా శుక్రవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ బండపల్లి శంకర్ నారాయణను జయ్యారం గ్రామానికి చెందిన వల్లూరి చెన్నారెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో దాడి చేశారని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ - రాయపర్తి

పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ కుసుమ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జయరాం తండాలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామస్తులకు అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాం గం పౌరులందరికి సమాన హక్కులు కల్పించిందన్నారు. ప్రజలు పౌర హక్కులపై అవగా హన కలిగి ఉన్నప్పుడే సమాజంలో మార్పు వస్తుంద న్నారు. కుల వివక్ష లేకుండా గ్రామంలో అందరూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలన్నారు. గ్రామాల్లో అంటరాని తనం వంటి అమానుషమైన చర్యలకు పాల్పడే వ్యక్తులపై చట్ట పరమైన చర్యలుంటాయన్నారు. ఈ సమావేశంలో నాయబ్ తహశీల్దార్ సూ ర్య, సర్పంచ్ కిషన్, ఆర్ఐ చంద్రమోహన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కనకదుర్గ దేవాలయ నిర్మాణ భూమి

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని కోమటిపల్లి తండాలోశ్రీ కనకదుర్గ దేవాలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రా వు, ఒడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్ పాల్గొని వారి చేతుల మీదుగా ప్రా రంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర సయ్య, స్థానిక సర్పంచ్ పద్మావతి వెంకన్న, ధర్మారావుపేట సర్పంచ్ శతి పూర్ణ, స్థానిక వార్డు మెంబర్ నిర్మల శంకర్, జీవన్ సంధ్యా, కో ఆప్షన్ నెంబర్ భూక్య రమేష్, సంతోష్, రామచంద్రు, హాచ్యా, లక్ష్మణ్, భూక్య బాలు, భూక్య ధర్మసోత్ బాలు, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అచల సిద్ధాంతాలు మానవజాతికి ఉపయోగం

నవతెలంగాణ-బచ్చన్నపేట

అచలర్షి వివేకానంద ఆగోలు సంఘయాక్య రాజ యోగీశ్వరుల 125వ జయంతోత్సవములు అచల యోగ ఫౌండేషన్ బచ్చన్నపేట యందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుండి 250 మంది భక్తులు పాల్గొన్నారు. శ్రీ సంగ యాక్యుల 1898వ సంవత్సరంలో జన్మించారు. 2006 సంవత్సరంలో బ్రహ్మండైక్యము చెందినారు. అచల సిద్ధాంతమును ఈ ప్రాం తంలో వ్యాప్తి చేసినారు. విశ్వ మానవ అన్యోన్య సహకారము లౌకిక, పరమార్థము చంద్రుడకై ప్రబోదాలు గావించినారు. ఈ సందర్భంగా బ్రహ్మానంద శ్రీధర స్వామి మాట్లాడుతూ శ్రీమద్ భగవద్గీత విశేషతను కొనియాడారు. గీతావ్యాప్తికై మే నెల లో గీతా యజ్ఞమును నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో సిద్ధిపేట, సిరిసిల్లాల సోలాపురం పలు గ్రామాల నుంచి భక్తులు అనేక మంది పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్టకు సహకరించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని దౌలత్ నగర్ శివారు నూతన గ్రామపంచాయతీ చెరువు కొ మ్ము తండాలో బొడ్రాయి లేనందున ప్రతిష్టకు స్థానికులు అందరూ సహకరిం చాలని గేల్ ఇండియా లిమిటెడ్ జయరామ్ నాయక్ కోరారు. తండా భవిష్యత్ నూతన తెలంగాణ రాష్ట్రంలో నూతన గ్రామ పంచాయతీ అయినా మన చెరువు కొమ్ముతండా ధౌలత్‌నగర్ గ్రామం నుంచి విడిపోయినందున గ్రామంలో హను మంతునిగుడి,బొడ్రాయి లేనందువలన అనేకంగా నష్టపోతున్నామన్నారు. తండా ప్రజలు ఆలోచించాలని ఆయన కోరారు. చుట్టుపక్కల ఉన్నప్రతి తండా, ప్రతి గ్రా మాల్లో వున్నట్లుగా హనుమంతుని విగ్రహం, గుడి బొడ్రాయిని ప్రతిష్ట చేసుకోవా లన్నారు. అందరితో పాటు మన గ్రామ ప్రజల భవిష్యత్తు కోసం రాబో యేతరం బాగుపడాలని తండా సమక్షంలో ఆలోచించి మాట్లాడుకోవాలని కోరారు.

చిరుధాన్యాలు వాడి ఆరోగ్యంగా ఉండాలి

నవతెలంగాణ -పరకాల

చిరుధాన్యాలను వాడండి ఆరోగ్యంగా ఉండాలని మండలంలోని లక్ష్మంపురం సర్పంచ్, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆముదాలపల్లి మల్లేశం గౌడ్ అన్నా రు. శుక్రవారం ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్టు పరిధిలో నాగారం సెక్టార్ సూపర్వై జర్ పుణ్యవతి ఆధ్వర్యంలో జాతీయ పోషణ మాసం పురస్కరించుకొని మహిళల కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మల్లేశంగౌడ్ పాలొని మాట్లా డుతూ మహిళలకు, చిన్న పిల్లలకు పోషణ విలువలు గల ఆహారాన్ని అందించాల ని అన్నారు. బియ్యం కంటే రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రెలు ,ఊదలు, అరికెలు, సామలు, మూడు బియ్యం లాంటి పదార్థాలతో ఎక్కువ పోషక లవణాలు ఉంటా యని అన్నారు . పాలిష్ చేసిన బియ్యం వాడడం వల్ల షుగర్ ,బీపీ లాంటి రోగాల బారిన పడాల్సి వస్తుందని అన్నారు. ఐసిడిఎస్ అంగన్వాడీ టీచర్లు అందించే మంచి పోషక ఆహార విలువలుగల పదార్థాలనే తీసుకోవాలన్నారు. అనంతరం అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో స్థానిక మహిళలకు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ క్రాంతి కుమార్ గౌడ్,అంగన్వాడి టీచర్ సవిత, గ్రామ స్తులు, తదితరులు పాల్గొన్నారు.

నడికూడ : పోషణ పక్షంలో భాగంగా శుక్రవారం కంటాత్మకుర్ అంగన్వాడి కేంద్రంలో పరకాల ఐసిడిఎస్ సిడిపిఓ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ ప్రోగ్రాంలో భాగంగా చిరుధాన్యాల గురించి వాటి ఉపయోగాల గురించి వివరిం చారు. ఈ సదర్భంగా సిడిపిఓ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాగులు, రాగి రొట్టె, రాగి జావా, ఆకుకూరలు గురించి వివరించారు. రాగిజావ పిల్లలకు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ రేకుల సతీష్ మాట్లాడుతూ సిరి ధాన్యాల గురించి పోషకాహారం గురించి చెప్పారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.